నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
బుధవారం | జనవరి 24, 2024 | www.navatelangana.com

గుల్లెపెల్లి శివకుమార్‌కు రక్తవీర్ పురస్కార్-2024 అవార్డు ప్రధానం



నవతెలంగాణ-వరంగల్

నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి పురస్కరించుకొని మంగళవారం లూయిస్ అంధుల ఆదర్శ పాఠశాల ఆటోనగర్, వరంగల్‌లో యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సమాజ సేవ , రక్తదానం చేస్తూ , రక్తదానంపై అవగాహన కల్పిస్తు, రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నం దుకు యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అ ధ్యక్షులు కె.అరుణ్ కుమార్, ఉపాధ్యక్షులు కన్నె రాజు, వరంగల్ కాంటెస్టడ్ ఎమ్మెల్యే ఎర్రబెల్లి ప్రదీప్ రావు చేతుల మీదుగా రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ కంప్యూటర్ ఆపరేటర్, బ్లడ్ డోనార్ మోటివేటర్ గుల్లెపెల్లి శివ కుమార్‌కు రక్తవీర్ పురస్కార్ - 2024 అవార్డు, ప్రశంసపత్రం అందుకున్నారు.

ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి అభినందనీయం

- ఎస్‌బిఎం డైరెక్టర్ సురేష్ బాబు



నవతెలంగాణ-పర్వతగిరి

ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా మార్చేందుకు ఎంపీడీవో చక్రాల సంతోష్ కుమార్, ఎంపీవో పాక శ్రీనివాస్‌లు స్వచ్ఛసంకల్పంతో మండలంలోని 33 గ్రామాలలో స్టీల్ బ్యాంకు లను ఏర్పాటు చేసి ముందుకు వెళ్లడం అభినందనీయమని ఎస్‌బీఎం డైరెక్టర్ సురేష్ బాబు అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మానవ వనరుల అభివృద్ధి శిక్షణ సంస్థలో మోడల్ గ్రామాలుగా ప్రకటించి ప్రశంసించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డి ఆర్‌డిఓ మట్టపల్లి సంపత్ రావు, ఎంపీడీవో, ఎంపీఓ, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

గ్రేటర్ వరంగల్‌లో కుక్కల హల్‌చల్



- సిబ్బంది లేక నియంత్రణలో వైఫల్యం - వెటర్నరీ విభాగం ఏది ?

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కుక్కలను నియంత్రించడంలో అధికారులు విఫలమయ్యారు. తాజాగా వరంగల్ ఎల్‌బీ నగర్‌లో ఇద్దరు చిన్నారులను కుక్కలు గాయపరచడంతో మరోమారు ఈ వ్యవహారం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. బల్దియాలో కుక్కలను నియంత్రించడానికి అవసరమైన వెటర్నరీ సిబ్బంది లేకపోవడంతో నగరంలో కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. గ్రేటర్ వరంగల్ నగరంలో వెటర్నరీ విభాగంతోపాటు, ఫుడ్ ఇన్స్‌పెక్టర్ పోస్టులులేవు. దీంతో నగరంలో ఒకవైపు కుక్కల నియంత్రణలో వైఫల్యం, ఆహారపు కల్తీ విషయంలో నిర్లక్ష్యం స్పష్టమవుతుంది. వెటర్నరీ సిబ్బందిని నియమించకపోవడంతో కుక్కలను పట్టుకునే కార్యక్రమం మొక్కుబడిగా జరుగుతుంది. కుక్కల హల్చల్‌తో మహిళలు, చిన్నారులు బయటకు పోవాలంటే ఆందోళనకరమైన పరిస్థితి తలెత్తింది. నగరంలో సుమారు 35 వేల కుక్కలున్నట్లు అంచనా. వీటిని నియంత్రించడానికి అధికారులు, సిబ్బంది లేకపోవడంతో నగరవాసులు భయాందోళనతో వున్నారు.

గ్రేటర్ వరంగల్ నగరంలో కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. తాజాగా వరంగల్ ఎల్బీ నగర్‌లో ఇద్దరు చిన్నారులను కుక్కలు గాయపరచడంతో ఈ సమస్య మరోమారు తెరపైకి వచ్చింది. కుక్కలు ప్రతి యేటా రెండుసార్లు పిల్లలను కంటాయి. దీంతో కుక్కలసంఖ్య గణనీయంగా పెరుగుతుంది. వరంగల్, హన్మకొండ, కాజీపేట త్రినగరాల్లో ఎక్కడా చూసిన కుక్కలతో నగరవాసులు బెంబెలెత్తిపోతున్నారు. వరంగల్ మున్సిపాలిటీలో వెటర్నరీ విభాగం ఏర్పాటు చేయలేదు. కేవలం ఛీఫ్ మున్సిపల్ హెల్త్ ఆఫీసరే కబేలాలు, కుక్కల పట్టివేత, పారిశుద్ధ్యం, ఆహారపు కల్తీ తదితర వ్యవహారాలను చూస్తుండడంతో ఏ పనికి న్యాయం చేయని దుస్థితి నెలకొంది. నగరంలో కబేలాలపై సైతం పర్యవేక్షణ కొరవడింది. ఆహారపు కల్తీవిషయంలో ఎటువంటి ముందు జాగ్రత్తలు తీసుకుంటున్న దాఖలాలు లేవు. కబేలాల పర్యవేక్షణకు, కుక్కల పట్టివేతకు సంబంధించి గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీలో వెటర్నరీ విభాగంవుండాలి. మున్సిపాల్టీలో ఈ విభాగాన్ని ఇప్పటికీ ఏర్పాటు చేయలేదు.దీంతో కుక్కల ని యంత్రణకు సరైన చర్యలు చేపట్టడంలో బల్దియా అధికా రులు విఫలమయ్యారు. గ్రేటర్ వరంగల్ మున్సిపాల్టీలో పలు విభాగాలు ఏర్పాటు చేయకపోవడంతో తీవ్ర సమస్యలు ఎదురవుతున్నాయి. కుక్కలకు సంబంధించిన వ్యవహారమే కాకుండా, ఆహారపు కల్తీ, నాసిరకపు పదార్థాల వినియోగంపై నిఘా కరువైంది. దీంతోనగరవాసులు తీవ్ర అనారోగ్యం పాలవుతున్న పరిస్థితులున్నాయి. ఏదైనా సంఘ టన జరిగితేనే దృష్టి సారిస్తున్న బల్దియా అధికారులు అనంతరం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలున్నాయి.

వెటర్నరీ విభాగమేదీ..?

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టు, ఇద్దరు శాశ్వత డాక్టర్లు, నలుగురు పారా వెటర్నరీ సిబ్బంది వుండాలి. ఇప్పటి వరకు మున్సిపాల్టీలో ఈ ఖాళీలను భర్తీ చేయలేదు. కబేలాలను చూసుకోవడానికి ప్రత్యేక సిబ్బంది వుండాలి. దీంతో నగరంలో కుక్కలను పట్టుకునే ప్రక్రియ మొక్కుబడిగా జరుగుతుంది. గ్రేటర్ హైద్రాబాద్ నగరంలో 34 మంది వెటర్నరీ సిబ్బంది వున్నారు. నగరంలో వుండే కబేలాలలో వధించే మేకలు, గొర్రెలను పరీక్షించడంలోనూ వెటర్నరీ అధికారులు, సిబ్బంది మాత్రమే చేయాల్సి వుంది. ఇదిలావుంటే నగరంలో హోటళ్లు, బేకరీలు, రెస్టారెంట్లలో ఆహారంలో కల్తీ, నాసిరకపు ఆహారపు పదార్థాలపై సైతం ఫుడ్ ఇన్స్‌పెక్టర్, ఆ విభాగం సిబ్బంది లేక నగరంలో యధేచ్ఛగా కల్తీ ఆహారాన్ని విక్రయిస్తున్నారు. ఈ విషయంలో బల్దియా తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్న విమర్శలున్నాయి. ఇదిలావుంటే బల్దియాలో సత్వరమే వెటర్నరీ, ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌తోపాటు వారికి సంబంధించిన సిబ్బందిని నియమించాలని నగరవాసులు డిమాండ్ చేస్తున్నారు.

విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

- నాలుగవ బెటాలియన్ కమాండెంట్ శివప్రసాద్‌రెడ్డి



నవతెలంగాణ-వరంగల్

విద్యతోపాటు క్రీడల్లో విద్యార్థులు రాణించాలని ఫోర్త్ బెటాలియన్ కమాండెంట్ శివప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం వరంగల్ జిల్లా మామునూర్‌లోని ఫోర్త్ బెటాలియన్ క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్న కృష్ణవేణి టాలెంట్ స్కూల్స్ టోర్నమెంట్‌కు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక ఎదుగుదలకు తోడ్పడతాయని ప్రభుత్వ ఉద్యోగాల్లో అవకాశం ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా కృష్ణవేణి పాఠశాలల మేనేజింగ్ డైరెక్టర్ వట్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ అంతర్జాతీయ క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకొని క్రీడల్లో నైపుణ్యాన్ని సంపాదించుకోవాలన్నారు. క్రీడలకు కూడా ప్రాముఖ్యత కల్పించినప్పుడే విద్యార్థులకు మానసిక ఉల్లాసంకలుగుతుందని, దీంతో విద్యార్థులు విద్యలో రాణించగలుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి స్కూల్స్‌ఏవో వి.సురేందర్ అసిస్టెంట్ కమాండర్స్ శ్రీనివాస్, రాంబాబు, రిటైర్డ్ పోలీస్ ఉద్యోగుల సంఘం ప్రెసిడెంట్ జోగిరెడ్డి, వరంగల్, మామునూరు,కాజీపేట, గోపాలపురం బ్రాంచీల ప్రిన్సిపాల్‌లు కళ్యాణ్‌రామ్, సత్యనారాయణ, శిరీష, రాజేంద్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

బాధితురాలికి మేయర్ పరామర్శ



నవతెలంగాణ-మట్టెవాడ

మూడురోజుల క్రితం గ్రేటర్‌వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎల్బీనగర్ ప్రాంతానికి చెందిన చిన్నారిని కుక్క కరిచిన సంఘటనలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారిని గ్రేటర్ జీడబ్ల్యుఎంసీ మేయర్ గుండు సుధారాణి మంగళవారం పరామర్శించారు. చిన్నారి తల్లిదండ్రులతో మాట్లాడి జరిగిన సంఘటనపై విచారాన్ని వ్యక్తపరిచారు. ఇలాంటి సంఘటనలు పునరావత్తం కాకుండామరింత కట్టుదిట్టమైనచర్యలు తీసుకుంటామన్నారు.

ఎఎన్‌ఎంలకు అమ్మయాప్‌పై శిక్షణ



నవతెలంగాణ-మట్టెవాడ

పిహెచ్‌సిల ఏఎన్‌ఎంలకు లర్నింగ్ మేనేజ్మెంట్ స్కిల్స్ 'అమ్మకోసం' యాప్‌పై ఆర్మన్ స్వచ్ఛంద సంస్థ, హైద్రాబాద్ వారు మంగళవారం వరంగల్ డీఎంహెచ్‌వో కార్యాలయంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో డాక్టర్ కాజీపేట వెంకటరమణ మాట్లాడుతూ ముందస్తుగా గర్భిణీల్లో ప్రమాదకర లక్షణాలను గుర్తించి తగిన చికిత్స, సలహాలు అందించడం ద్వారా మాత, శిశుమరణాల రేటును తగ్గించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంతోషిని , డాక్టర్ ఉదయ్ రాజ్, డాక్టర్ జ్యోతి, డాక్టర్ ఆచార్య, డాక్టర్ విజయ్‌కుమార్, వైద్యాధికారులు, విజయ, మేరీ పి హెచ్ ఎన్, నాగరాజు , ఏఎన్‌ఎం లు తదితరులు పాల్గొన్నారు.


కచ్చా కాలువల్లో చెత్త తొలగింపు



నవతెలంగాణ-వరంగల్

కచ్చా కాలువలో పేరుకుపోయిన చెత్తను తొలగించామని శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రశాంతి అన్నారు. బల్దియా పరిధి 2వ డివిజన్ గుండ్ల సింగారం ఇందిరమ్మ కాలనీలో సీఎంహెచ్వో ఆదేశాల మేరకు పేరుకుపోయిన చెత్తను జెసిబి తో మంగళవారం తొలగించారు. ఈ సందర్భంగా శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ డివిజన్‌పరిధిలో ఎక్కడైనా చెత్త పేరుకుపోయినట్లయితే తమకు తెలియజేయాలని, వెంటనే తమ సిబ్బంది తో తొలగించి పరిసరాలను పరిరక్షించేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని అన్నారు. ప్రతి ఇంటి నుండి వెలువడే చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా తడి, పొడిచెత్త వేరు చేసి స్వచ్ఛ ఆటోకి అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, విజయ్, అన్వేష్, యాదగిరి తదితరులు ఉన్నారు.


కొండాపూర్‌కు బస్సు సౌకర్యం కల్పించాలి



నవతెలంగాణ-నర్సంపేట

మారుమూల ఏజెన్సీ ప్రాంతంలోని కొండాపూర్ గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని యుఎస్‌ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మొగిళిచర్ల సందీప్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆర్టీసీ డిపోమేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా సందీప్ మాట్లాడుతూ కొండాపూర్‌మార్గంలో బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల ఈ ప్రాంత విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దాదాపు 30 మంది విద్యార్థులు ఈ గ్రామం నుంచి నర్సంపేటలో వివిధ కళాశాలల్లో చదువు కుంటున్నారన్నారు. ప్రస్తుతం ఆసరవెల్లి వరకు కేటాయించిన బస్సును కొండాపూర్ వరకు కొనసాగించినట్లయితే విద్యార్థులతో పాటు సాధారణ ప్రయాణికులకు రవాణ సౌకర్యం మెరుగుపడుతుందన్నారు. వెంటనే స్పందించి బస్సును కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుఎస్‌ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ సమటవర్షన్,నాయకులు కే.నాగరాజు, రామకృష్ణ, ఎల్.రాజు, వెంకటేష్, శివమణి, మల్లయ్య, రామకృష్ణ, రామకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేరుశనగ పంటక్షేత్రాల సందర్శన



నవతెలంగాణ-నెక్కొండ రూరల్

క్షేత్ర సందర్శనలో బాగంగా దీక్షకుంట, టికే.తండా, సూరిపల్లి, చిన్నకొర్పోలు గ్రామాలు, నెక్కొండ మండలంలో జాతీయ ఆహార భద్రత పథకం క్రింద సరఫరా చేసిన వేరుశనగ మినికిట్ ప్రదర్శన క్షేత్రాన్ని జేడీఏ డి.ఉషా దయాళ్ మంగళవారం సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు పి.సారంగం, ఎన్ఎఫ్ఎస్ఎం ఉమ్మడి వరంగల్ జిల్లానాగరాజు, రంజిత్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వర్ణం షాపింగ్‌మాల్ అక్రమ నిర్మాణంపై బల్దియా కొరడా

- పార్కింగ్ స్థలం ఆక్రమణలను తొలగించిన అధికారులు



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ చౌరస్తాలోని వర్ణం షాపింగ్ మాల్ పై బల్దియా అధికారుల కొరడా ఝులిపించారు. గత కొన్ని రోజులుగా ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగిస్తున్న అధికారులు గ్రేటర్ వరంగల్‌లోని వరంగల్ చౌరస్తాలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపట్టి పార్కింగ్ స్థలంలో సైడ్ బిజినెస్‌లు నిర్వహిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తుండడంతో గతపది రోజుల క్రితం నోటీసులు అందజేసిన మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు మంగళవారం వర్ణం షాపింగ్ మాల్ నిర్వహిస్తున్న భవనంపై బల్దియా అధికారులు తెల్లవారుజామున కొరడా ఝులిపించారు. టౌన్ ప్లానింగ్ అధికారి వెంకన్న పర్యవేక్షణలో షాపింగ్ కాంప్లెక్స్ పార్కింగ్ స్థలాల ఆక్రమణను జెసిబిల సహాయంతో తొలగించారు. ఇప్పటి వరకూ అక్యుపెన్సీ సర్టిఫికేట్ తీసుకోకుండా కమర్షియల్ భవనం నిర్మించి వాణిజ్య కార్యకలాపాలు నిర్వహిస్తూ రోడ్డు స్థలాన్ని ఆక్రమించుకొని దర్జాగా కబ్జా చేయడమే కాకుండా గ్రేటర్ వరంగల్‌లో మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తూ ప్రజలకు ఇబ్బందులు పాలు చేస్తుండడంతో చర్యలు తీసుకున్నట్లు టౌన్‌ప్లానింగ్ అధికారులుతెలియజేశారు. జిడబ్ల్యుఎంసి పరిధిలో చేపట్టిన కమర్షియల్ కాంప్లెక్స్‌ల అక్రమ నిర్మాణాలు వెంటనే తొలగించాల ని టాస్క్‌ఫోర్స్ ఆధ్వర్యంలో కూల్చి వేసే దాకా వేచి చూడొద్దని సిటీ ప్లానర్ హెచ్చరించారు. ప్రజల ప్రా ణాలతో చెలగాటం ఆడే ఏ ఒక్కరిని ఉపేక్షించబోమని, పలు షాపింగ్ మాల్స్ లలో స్టిల్ట్ కొరకు నిర్మించిన దానిలో పార్కింగ్ కు కాకుండా నిర్మాణాలు ఉన్నట్లైతే వెంటనే తొలగించుకోవాలని, తమ బందం వచ్చి కూల్చే అవకాశం ఇవ్వొద్దని ఆయన హెచ్చరించారు.

ఈఎస్‌ఎంఎస్ యాప్‌పై ఎన్నికల నోడల్ అధికా రులకు శిక్షణ



నవతెలంగాణ-వరంగల్

ఎలక్షన్ సీజర్ మేనేజ్ మెంట్ సిస్టం యాప్ పై కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో దక్షిణాది రాష్ట్రాల చీఫ్ ఎలక్షన్ కమిషనర్ లు, ఆయా జిల్లాల ఎన్నికల అధికారులు, నోడల్ అధికారులకు మంగళ వారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం అధికారి సంతోష్ ప్రతారియా గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఈఎస్ ఎంఎస్ యాప్ డౌన్లోడ్, లాగిన్ అయ్యే విధానం పై వివరించారు.ఎన్నికల సందర్భంగా డబ్బు, మద్యం ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే సామగ్రిని పట్టుకొని ఆ వివరాలు ఈఎ స్ఎంఎస్ యాప్ లో అప్లోడ్ చేసే విధానం, వాహ నాలను తనిఖీ చేసే పద్ధతిపై జిల్లాలోని ఫ్లయింగ్ స్క్వాడ్, సర్వైలెన్స్ స్టాటిస్టికల్ టీమ్ అధికారులకు తెలిపారు.అనంతరం కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు పలు సందేహాలను నివృత్తి చేశారు. వీసీ అనంతరం వరంగల్ జిల్లా నుండి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, నోడల్ ఆఫీసర్స్ ఏ ఈఆర్ వోలు, ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్ టీ బందా లకు పలు సూచనలు చేస్తూ ఎఫ్ఎస్ టీ, ఎస్ఎస్‌టీ లిస్టు చూసుకొని గత ఎన్నికలలో పనిచేసిన వారు కొత్తగా ఎవరైనా తీసుకున్నారా తీసుకుంటే వారికి లాగిన్ పాస్వర్డు ఇవ్వాలని ఈడియం రాజ్ కుమార్ ను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బాధితునికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గీసుకొండ

మండలంలోని సూర్య తండ గ్రామానికి చెందిన అంగోత్ సుమన్ గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మతి చెందారు. ఆ విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ నాయకులు బాలకిషోర్ రెడ్డి, అల్లం మర్రెడ్డి చేతుల మీదుగా రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్, సూర్య తండా గ్రామ అధ్యక్షులు తిరుపతి, రాజు,గుండ అభినవ్,పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

నగదు బదిలీతో రెండో విడత గొర్రెల పంపిణీ : ఎమ్మెల్యే దొంతి

నవతెలంగాణ-నర్సంపేట

రెండో విడుత గొర్రెలను పక్క ప్రణాళికతతో నగదు బదిలీ ద్వారా పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ గొర్రెలు, మేకల పెంపకదారుల సంఘం(జీఎంపీఎస్) 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ గొర్రెల పంపిణీలో అవకతవకలు, సమస్యలను దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వంచే పరిష్కరించాలని కోరారు. నియోజకవర్గంలో రెండో విడుత గొర్రెలపంపిణీ కోసం గొల్లకురమలు 720 మంది లబ్దిదారులు తమ వాటా ధనంగా డీడీలు చెల్లించారని తెలిపారు. ఇప్పటి వరకు గొర్రెలను పంపిణీ చేయలేదన్నారు. జిల్లాలో 11 వేల మంది లబ్దిదారులకు గొర్రెలను పంపిణీ చేయాల్సి ఉందన్నారు. గొర్రెలకోసం లబ్దిదారులు యేండ్ల తరబడి ఎదురు చూస్తూ నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యను వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ రెండో విడుత లబ్దిదారులకు నగదు బదిలీ ద్వారా గొర్రెలను అందజేస్తామని ఇందుకోసం ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. గొల్ల కురుమల సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తాననీ హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు చల్ల మల్లయ్య, జిల్లా కార్యదర్శి కుండె లింగస్వామి, జిల్లా కోశాధికారి బొడ్డు రవి, మండల కార్యదర్శి బాషబోయిన శ్రీను, జక్కుల మల్లేషం, జిల్లా కమిటీ సభ్యులు జక్క రవి, నాంచారి కుమారస్వామి, జలిక లింగన్న, పోతరబోయిన చంద్రమౌళి, బత్తిని మల్లయ్య, తోటకూరి రాజాలు, చీర రాజయ్య, లెంకలపెల్లి మల్లేష్, కంచ ఐలయ్య, శ్రీనివాస్, వల్లె రాములు, బోళ్ల రాజ్‌కుమార్, నానబోయిన సుమన్ తదితరులు పాల్గొన్నారు.



నెక్కొండకు చేరిన జెడ్పీ చైర్‌పర్సన్ పాదయాత్ర



నవతెలంగాణ-నెక్కొండ

వరంగల్ జిల్లా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి చేపట్టిన పాదయాత్ర మంగళవారం నెక్కొండకు చేరుకుంది. కాలినడకన భూపాలపల్లి జిల్లా నుంచి తిరుమల తిరుపతికి గండ్ర జ్యోతి పాదయాత్ర చేపట్టారని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య తెలిపారు. పాదయాత్ర ద్వారా నెక్కొండ మండలానికి విచ్చేసిన జెడ్పీ చైర్మన్ బృందానికి మండల పార్టీ ఆధ్వర్యంలో ఫణికర గ్రామం వద్ద స్వాగతం పలికారు. ఎంపీపీ జాటోత్ రమేష్‌నాయక్, కస్నాతండా సర్పంచ్ బానోత్ రవినాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య, మాజీ వైస్ ఎంపీపీ దొనికెన సారంగపాణి, మాజీ ఎంపీటీసీ వీరస్వామి, మడిపల్లి మాజీ ఎంపీటీసీ సునితలింగ్యానాయక్, జైపాల్ తదితరులు జెడ్పీ చైర్మన్ పాదయాత్రలో భాగస్వాములయ్యారు.

టీఎంఎం జిల్లా ఉపాధ్యక్షుడిగా కరుణాకర్



నవతెలంగాణ-మట్టెవాడ

తెలంగాణ మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షుడుగా మన్నె కరుణాకర్‌ను నియమిస్తూ సంఘం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పసుల రాంమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు. మన్నె శ్రీనివాస్ అధ్యక్షతన మండలంలోని నక్కలపల్లిలో నిర్వహించిన సమావేశంలో నక్కలపల్లి గ్రామానికి చెందిన మన్నె కరుణాకర్ కు జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా నియమించారు. ఈ కార్యక్రమంలో బన్న నర్సింగం, మన్నె నర్సింగరావు, ఉసిల్ల మహేందర్, ఉసిల్ల శివప్రసాద్, కోటి, ఉసిల్ల రజిత, మన్నె స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

అప్పల్‌రావుపేట చెరువు కట్ట, మత్తడి మరమ్మతు పనులు ప్రారంభం

నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని అప్పల్‌రావుపేట చెరువు కట్టతోపాటు మత్తడిల మరమ్మతుల నిర్మాణ పనులను మంగళవారం పీసీసీ సభ్యులు, దోర్నకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి సర్పంచ్ వద్దె రజితసురేష్‌తో కలిసి ప్రారంభించారు. మత్తడితోపాటు కట్టకు మరమ్మతు పనులకు రూ.25 లక్షలు మంజూరైనట్లు రంజిత్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ వద్దె రజితసురేష్, రావులహరీష్‌రెడ్డి, బక్కి అశోక్, ఉపసర్పంచ్ ఊడుగుల అశోక్, బండి శివకుమార్, రాచకొండ రఘు, చెన్నకేశవులు, రావుల మహిపాల్‌రెడ్డి, మచ్చ వీరన్న, తిప్పని రమేష్, వైనాల అశోక్, ముత్తినేని రాజు,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

28 నుండి కబడ్డీ పోటీలు

నవతెలంగాణ-పర్వతగిరి

ఈనెల 26,27,28 తేదీల్లో జమాల్‌పురంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆనంద్ మోజెస్ సహకారంతో జున్ను కనుకయ్య, జమాల్‌పురం యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్నట్లు మంగళవారంనిర్వాహకులు తెలిపారు. కబడ్డీ పోటీల్లో మొదటి బహుమతి రూ.11016లు,షీల్డ్, రెండవ రూ.9016లు షీల్డ్, మూడవ రూ.7016లు షీల్డ్, నాలుగవ రూ.5016లు షీల్డ్, ఎంట్రీ ఫీజ్ లేద పూర్తి వివరాలకు 8500311875, 9959895593, 9618850314 లలో సంప్రదించాలని కోరారు.

నైపుణ్యాల మెరుగుదలతోనే ఉన్నత అవకాశాలు

- కార్పొరేట్ ట్రైనర్ ప్రొఫెసర్ వేముగంటి రమేష్



నవతెలంగాణ-హసన్‌పర్తి

నైపుణ్యాల మెరుగుదలతోనే ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉన్నత అవకాశాలు సాధ్యమని కార్పొరేట్ ట్రైనర్ వేముగంటి రమేష్ అన్నారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల సిల్వర్ జూబ్లీ సెమినార్ హాలులో ఎంబీఏ విభాగం ఆధ్వర్యంలో కన్వర్ట్ పొటెన్షియల్ ఇన్ టూ పెర్ఫార్మెన్స్ అనే అంశంపై ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అశోక్‌రెడ్డి అధ్యక్షతన ఒక్కరోజు వర్క్‌షాపు జరిగింది. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కిట్స్ వరంగల్ ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ వి.నివేదితరెడ్డి, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, పీఆర్‌ఓ డాక్టర్ డి.ప్రభాకరాచారి, వివిధ విభాగాల విభాగాధిపతులు, డాక్టర్ జీ.రత్నాకర్, డాక్టర్ పి.సురేందర్, డాక్టర్ సునీత చక్రవర్తి, డా.ఎస్.సారిక, శశాంక్, జైపాల్, 90 మంది విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

శాంతిసంఘం ఆధ్వర్యంలో బహుమతుల ప్రధానోత్సవం



నవతెలంగాణ-హన్మకొండ

శాంతిసంఘం ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస, పెయింటిగ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మంగళవారం హన్మకొండ కాకతీయ యూనివర్సిటీలో బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకతీయ యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ టి. రమేష్ హాజరయ్యారు. ఐడియల్ పాఠశాల 7వ తరగతి విద్యార్థిని సయ్యదా సఫురానూర్ వ్యాసరచన పోటీల్లో విజయం సాధించగా, 9వ తరగతి విద్యార్థిని సయ్యదాఅయేషానూర్ ఉపన్యాస పోటీల్లో విజేతలుగా నిలిచారు. కార్యక్రమానికి ప్రొపెసర్ మహ్మద్ ముస్తఫా అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఐడియల్ పాఠశాల ప్రిన్సిపల్ సయ్యద్ సర్ఫరాజుద్దీన్, ఫిలిప్ లాజరస్, శాంతి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

25న టీపీసీసీ రాష్ట్ర స్థాయి సదస్సు : నాయిని



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఈనెల 25న రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహిస్తున్న టీపీసీసీ రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 25న మధ్యాహ్నం 2 గంటలకు జరిగే సమావేశానికి టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖార్గేలు హాజరవుతున్నారని ప్రతీ నియోజకవర్గం నుండి కార్పోరేటర్లు, మండల, బ్లాక్, డివిజన్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఈనెల 27న జాబ్ మేళా



నవతెలంగాణ-సుబేదారి

ఈనెల 27న ప్రైవేటు కంపెనీల్లో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు హనుమకొండ జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.మల్లయ్య తెలిపారు. వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ప్రైవేటు రంగంలో ఉద్యోగాలను కల్పించుటకు 27 శనివారం ములుగురోడ్‌లోని ప్రభుత్వ ఐటీఐ క్యాంపస్‌లో ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో రిలయన్స్, జియో కంపెనీల్లో ఉమ్మడి వరంగల్‌లో పనిచేయుటకు దాదాపు 50 ఉద్యోగాల ఎంపికకు జాబ్‌మేళా ఉందన్నారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రి చదివిన అభ్యర్థులు అర్హులని, వయస్సు 20 - 32 ఏళ్ల మధ్య ఉండాలని అర్హత ఆసక్తి గల అభ్యర్థులు విద్యార్హతల సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపిలతో జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో ఉదయం 11గంటలకు హాజరు కావలసినదిగా కోరారు. మరిన్ని వివరములకు 9848895937 సంప్రదించాలన్నారు.

ఆర్ట్స్ కళాశాల బోధనేతర సిబ్బంది నూతన కార్యవర్గం

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్(ఎన్జీవో), నాలుగవ తరగతి ఉద్యోగ సంఘానికి మంగళవారం జరిగిన ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థులు ఈ కింది విధంగా ఉన్నారు. అధ్యక్షులుగా భుఖ్య రాజు, ఉపాధ్యక్షుడిగా ఏ కార్తిక్, ప్రధాన కార్యదర్శిగా పి సుశీల్, జాయింట్ సెక్రటరీగాఎండి.నిజాముద్దీన్,ఆర్గనైజింగ్ జాయింట్ సెక్రటరీగా ఎస్.ఐలయ్య, రిక్రియేషన్ ట్రెజరర్ గా ఈ. రవీందర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య బన్న ఐలయ్య తెలిపారు. కొత్తగా ఎన్నికైన బోధనేతర సిబ్బంది కార్యవర్గానికి కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య బన్న ఐలయ్య, వైస్ ప్రిన్సిపల్ ఆచార్య హనుమంతు, సహాయక కార్యదర్శి సరళ దేవి, కళాశాల బోధన బోధనెత్ర సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

చట్టసభల్లో స్థానం కల్పించాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ సంగంరెడ్డి పథ్విరాజ్ యాదవ్ చట్టసభల్లో స్థానం కల్పించాలని స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్ అన్నారు. మంగళవారం కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు ముందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించారు.ఈ కార్యక్రమంలో ప్రదీప్, సాయి, సురేష్ హరీష్, మధు, తదితరులు పాల్గొన్నారు.

కారు ఢీకొని ఇద్దరికి గాయాలు



నవతెలంగాణ-వేలేరు

వేగంగా వస్తున్న కారు అదుపు తప్పి ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఘటనలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలోని పీచర క్రాస్‌రోడ్డు వద్ద మంగళవారం జరిగింది. ఎస్ఐ డి.హరిత తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వేలేరు మండల కేంద్రానికి చెందిన మఠం శ్రీశైలం, ఆయన కుమార్తె శిరీషలు హనుమకొండ నుండి వేలేరుకు వస్తు్న క్రమంలో వేలేరు నుండి హనుమకొండ వైపు వేగంగా వెళుతున్న కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శ్రీశైలం, శిరీషలకు బలమైన గాయాలై తీవ్రరక్తస్రావం జరగడంతో గమనించిన స్థానికులు 108లో చికిత్సనిమిత్తం ఆసుపత్రికి తరలించారు. బాధితుడి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కుని శిబిరాలను వినియోగించుకోవాలి

నవతెలంగాణ-మట్టెవాడ

నేడు హసన్ పర్తి ఉన్నత శ్రేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు, ఈనెల 31న లష్కర్ సింగారం యూపీహెచ్‌సీలోపురుషుల కోసం ఎన్ఎస్‌వి శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు హన్మకొండ డిఎంహెచ్‌ఓ డాక్టర్ బి.సాంబశివరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిప్యూటీ డిఎంహెచ్‌ఓ, ఎన్ఎస్‌వి సర్జన్ డాక్టర్. ఎండి. యాకూబ్ పాషా అధ్వర్యంలో ప్రతిక్యాంపులో 30 మందికి మించకుండా ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆపరేషన్ చేసుకున్న వారికి రూ. 1100లు పారితోషికం ఇవ్వబడుతున్నదనివారు తమ ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీ బ్యాంక్ అక్కౌంట్ వివరములు ఉన్న పాస్ పుస్తకం పేజి జిరాక్స్ తీసుకరావాలన్నారు. కావున హసన్‌పర్తి, లష్కర్ సింగారం ఆరోగ్య కేంద్రాల పరిధిలోని అరులైన దంపతులు కుటుంబ నియంత్రణ శిబిరాలను వినియోగించుకోవాల్సిందిగా ఆయన కోరారు.

సమ్మెను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మట్టెవాడ

రేయింబవళ్లు శ్రమించే రైతు బ్రతుకు అల్లకల్లోలం అవుతున్నదని ఏఐటియుసి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ , రైతు సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వీరగోని శంకరయ్య అన్నారు. మం గళవారం శివానగర్ తమ్మెర భవన్ లో తెలంగాణ రైతు సంఘం వరంగల్ జిల్లా కార్యవర్గ సమావేశం సుక్కమొగిలి అధ్యక్షతన నిర్వహించగా వారు మాట్లాడుతూ నెల 26న వరంగల్ రైల్వే స్టేషన్ నుండి పోచమ్మ మైదాన్ సెంటర్ వరకు రాస్తా రోకో నిర్వహిస్తున్నామని ఆల్ ట్రేడ్ యూనియన్ రైతు సంఘాలు సంఘటిత అసహ్యాత రంగా కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరేల్లి ప్రభాకర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఎ.పాషా, చుక్క శోభ, జిల్లా నాయకులు సారం పెల్లి రత్నాకర్ రెడ్డి, రామా ఎండి యాకోబ్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు కాంగ్రెస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

నారాయణపురంకు చెందిన బాల్లే భాస్కర్ గౌడ్‌ను, మూడు రెడ్యానాయక్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కందికట్ల అశోక్ శ్రీహిత హాస్పిటల్‌లో చికిత్సపొందుతుండగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, వడ్లకొండ ఎంపిటిసి అత్తి రేవతి, అన్నారం పెద్ద తండా బూత్ కన్వీనర్ మోహన్ నాయక్ నాయకులు కుమార్, కందికట్ల స్కైలాబ్ బాబు, ఉపసర్పంచ్ బొమ్మెర లింగమూర్తిలు మంగళవారం వేరువేరుగా పరామర్శించారు.

ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు విధానాన్ని రద్దుచేయాలి

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్



నవతెలంగాణ-హసన్‌పర్తి

ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్ అన్నారు. కాకతీయ యూనివర్సిటీ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్‌లో ఆల్ యూనివర్సిటీస్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆల్ యూనివర్సిటీస్ ఆల్ ఇండియా ఉపాధ్యక్షులు డాక్టర్ పుల్ల శ్రీనివాస్, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా కాకతీయ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న దినసరి వేతన లంసమ్, క్యాజువల్ ఉద్యోగులను కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్‌గా మార్చే కుట్ర జరుగుతుందన్నారు. దీనివలన ఉద్యోగులలో అభద్రతాభావం ఏర్పడి మానసికంగా కంగిపోతున్నారన్నారు. గత ఆరుసంవత్సరాలుగా ఉద్యోగుల జీతాలు పెరిగాక నిత్యావసర సరుకుల ధరలు పెరిగినందున కుటుంబాలు పోషించుకునే స్తోమత లేక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కావున వెంటనే కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలన్నారు. అలాగే గతంలో జీవో నెం.578 ప్రకారము పెంచినవిధంగానే 12 సంవత్సరాలు నిండిన ఉద్యోగులను దినసరి వేతన ఉద్యోగులుగా మార్చి జీతంపెంచాలన్నారు. 12 సంవత్సరాలు పూర్తిగాని ఉద్యోగులకు 50 పర్సెంట్ జీతం పెంచాలన్నారు. దినసరి వేతన ఉద్యోగులను టైం స్కేల్ ఉద్యోగులుగా మార్చాలన్నారు.

జనవరి 29న వైస్‌ఛాన్స్‌లర్ బిల్డింగ్ ముందు ధర్నా, ఫిబ్రవరి 5వ తేదీ నుంచి రిలే నిరాహార దీక్షలకు సిద్ధమవుతున్నామన్నారు. ఒకవేళ ఉద్యోగులకు జీతాలు పెంచనియెడల ఫిబ్రవరి 16వ తేదీ నుంచి సమ్మెకు వెళ్లడం జరుగుతుందని సమావేశంలో తీర్మానించారు.

ఈ సమావేశంలో ఆల్ యూనివర్సిటీస్ రాష్ట్ర అధ్యక్షులు మెట్టు రవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కచ్చకాయల చిరంజీవి, కేయూ సీఐటీయూ అధ్యక్షులు ఆకుతోట రామచందర్, వైస్ ప్రెసిడెంట్ పల్లంరాజు, ఎం.మధు, వి.నిరంజన్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ డి.కృష్ణ, ఎండీ.నవీన్, పి.శోభ,సంగాల శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈ.సందీప్, జి.రవి, ట్రెజరర్ మొగిలి, రాజేందర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

బాలికల పట్ల వివక్షకు తావులేకుండా కృషి చేయాలి

- జిల్లా న్యాయసేవ సాధికార సంస్థ ఇంచార్జీ కార్యదర్శి ఉపేందర్‌రావు



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

అమ్మాయిల పట్ల వివక్షకు తావులేకుండా ప్రతి ఒక్కరు కృషి చేసినపుడే ఆడ, మగ మధ్య వ్యత్యాసాలు తొలగిపోతాయని జిల్లా న్యాయసేవ సాధికార సంస్థ ఇంచార్జీ కార్యదర్శి జె.ఉపేందర్‌రావు అన్నారు. మంగళవారం న్యాయ సేవాసదన్, హనుమకొండ నందు న్యాయ విజ్ఞాన సదస్సును కార్యదర్శి ఉపేందర్‌రావు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికల హక్కుల ఉల్లంఘనకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా జనవరి 24వ తేదీన జాతీయ బాలికల దినోత్సవమును జరుపుకొంటాము అనితెలిపారు. బాలికలకు తమ హక్కుల పట్ల అవగాహన కల్పించ డానికి, లింగవివక్షను రూపుమాపడానికి, మహిళా సాధికారత కోసం పోరాటం అనేవి బాలికల దినోత్స వం లక్ష్యాలుగా తెలిపారు. ఆడపిల్లలను ప్రోత్స హించడంతోపాటు బాలిక హక్కుల కోసం ప్రతి ఒక్కరూ తమవంతుగా సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిపౌరుడిపై తమ హక్కుల గురించి తెలుసుకోవాల్సిన బాధ్యత ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వై.శ్యామ్ సుందర్, ఈ.ఆనంద్ మోహన్, ఛీఫ్ లీగల్ ఏయిడ్ కౌన్సిల్ డి.శ్రీకాంత్, డిడబ్ల్యూఓ కె.మధురిమ, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

కేయూ అభివృద్ధికి వెయ్యి కోట్లు కేటాయించాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్.మూర్తి



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధికి ప్రభుత్వం రూ.1000 కోట్లు కేటాయించాలి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్.మూర్తి డిమాండ్ చేశారు. మంగళవారం కేయూ కమిటీ ఆధ్వర్యంలో జస్వంత్ అధ్యక్షతన నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో మూర్తి మాట్లాడుతూ గత పదేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం విద్యను అందులో ప్రత్యేకంగా ఉన్నత విద్యను అభివద్ధి చేయడంలో విఫలమైందని అన్నారు చరిత్రలో ఎన్నడూ లేని దీనమైన స్థితికి విద్యారంగ పరిస్థితి ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల హయాంలో దిగజారిపోతుందన్నారు. ప్రత్యేక తెలంగాణ సాధనలో ముఖ్య పాత్ర పోషించిన యూనివర్సిటీగా పేరొందిన కాకతీయ యూనివర్సిటీ నేడు నిధుల కొరత, రెగ్యులర్ ప్రొఫెసర్‌లు లేక కొత్త అసిస్టెంట్ ప్రొఫెసర్ నియామకాలు లేక సమస్యల వలయంగా విద్యార్థులను దోచుకోవడమే లక్ష్యంగా మారిందని ఆరోపించారు. భారతదేశ మూలవాసులను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను విద్యకు దూరం చేసే కుట్టలో భాగంగానే నూతన జాతీయ విద్యా విధానం తీసుకోవచ్చారని అన్నారు ఇంతటి విషపూరితమైన నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో నూతన జాతీయ విద్యా విధానం అమలు చేయవద్దని డిమాండ్ చేసారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు యూనివర్సిటి సమస్యలపై ప్రత్యక్షంగా శ్రద్ధతో సమస్యలను పరిష్కరించాలని న్యాయబద్ధంగా పారదర్శకంగా ఉద్యోగ భర్తీలు జరగాలని డిమాండ్ చేశారు. ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ విశ్వవిద్యాలయం భూమి రాష్ట్ర హైకోర్టు ఏర్పాటు చేయడానికి 100 ఎకరాలు కేటాయించడం తక్షణమే ఉపసంహరించుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ యూనివర్సిటీ సహాయ కార్యదర్శి స్టాలిన్ కమిటీ సభ్యులు జస్వంత్ ప్రదీప్ కార్తీక్ అఖిల్ కుమార్ ప్రణయ్ సాయి పాల్గొన్నారు.

సకాలంలో పన్నుచెల్లిస్తే సమస్యలు దూరం : ఎమ్మెల్యే నాయిని

- జీఎస్టీ పన్ను చెల్లింపులు నిర్లక్ష్యం చేయవద్దు
- ఐఆర్ఎస్ కమిషనర్ జీఎస్టి కమిషనర్ ఆర్కే రామన్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తన రాజకీయ జీవితంలో వ్యాపార రంగంలో ఎన్నో ఒడిదుడుకులను అనుసరించి ఇచ్చిన గడువులోగా ప్రభుత్వానికి జీఎస్టీ పన్ను చెల్లిస్తున్నట్లు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం హనంకొండ లోని ఐసిఏఐ బ్రాంచ్ కార్యాలయంలో ది రోల్ ఆఫ్ జీఎస్టి ఇన్ షేపింగ్ బిజినెస్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విశిష్ట అతిథిగా వస్తు సేవా పన్నుల కమిషనర్ ఆర్కే రామన్ ఐఆర్ఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇన్కమ్, జీఎస్టీ సకాలంలో చెల్లించి వ్యాపార వాణిజ్య రంగాలలో ఎలాంటి ఒడిదడుకులు ఉన్న గడువులోపే పన్ను చెల్లించే ప్రక్రియను ప్రతి ఒక్కరు అనుసరించాలన్నారు. గతంలో చెల్లించి వర్తమానంలో విస్మరిస్తే అది పూర్తిగా విరుద్ధమని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కమిషనర్ ఆర్కే రామన్ మాట్లాడుతూ.వర్తక వాణిజ్య రంగాలకు సంబంధించి సంయుక్తంగా నిర్వహించిన ఈ సదస్సు ఎంతో ప్రాముఖ్యత ఇస్తుందన్నారు. ప్రధానంగా లావాదేవీలు జీఎస్టి పరిధిలోకి వస్తాయని వాటిని నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. పెట్టుబడి విధానంలో ఆదాయం నిష్పత్తులను సమకాలిన పద్ధతులను అనుసరించి వాటిని దాఖలు చేయాలని సూచించారు. వర్తక వాణిజ్య రంగాలలో పన్ను చెల్లింపు విధానాలను పాటించి నిర్ణీత గడువు లోపు చెల్లించి దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించుకోవచ్చని ఆయన సూచించారు.

ఐసిఏఐ వరంగల్ బ్రాంచ్ చైర్మన్ రాయబారపు హరి కష్ణ మాట్లాడుతూ జీఎస్టీ పన్ను చెల్లింపు, ఇన్కమ్ టాక్స్ విషయంలో ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తమ వ్యాపార ఆర్థిక లావాదేవీలను కొనసాగించి క్రమంలో పన్ను చెల్లింపు ప్రక్రియను క్రమం తప్పకుండా పాటించాలని అని కోరారు.ఈ కార్యక్రమంలో స్టేట్ డిప్యూటీ కమిషనర్ మధుకర్‌రెడ్డి, హరిప్రసాద్, మహమ్మద్ ఇర్షాద్ అమిద్, భగవాన్‌దాస్ ముండాడ, పూజారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బాలికల పట్ల వివక్ష చూపవద్దు



నవతెలంగాణ-మట్టెవాడ

ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని రక్షించడానికి మొక్కలు నాటాలని ఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్టు సూపర్‌వైజర్ బత్తిని రమాదేవి కోరారు. మంగళవారం గర్ల్ చైల్డ్ డే సందర్భంగా 42 డివిజన్ ఆదర్శ కాలనీ అంగన్వాడి కేంద్రం ఉర్సు సెక్టార్ లో ఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్ట్ సూపర్వై జర్ బత్తిని రమాదేవి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ అనిత, జ్యోతి రాణి,వినీత, ఆయా లు యమున ,స్వరూప , కేంద్ర పర్యవేక్ష ణ సభ్యులు ప్రభావతి, కావ్య, అశ్విని, రేణుక, స్నేహలత, స్వాతి, ఈశ్వరమ్మ పిల్లలు మొదలగు వారు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండకు చెందిన యాట సదయ్య అనారోగ్యంతో మృతిచెం దగా బాధిత కుటుంబాన్ని పీసీసీ సభ్యులు రంజిత్‌రెడ్డి, మాజీ సొసై టీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డిలు పరామర్శించి సంతాపం తెలి పారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, బండి శివకుమార్, బొమ్మెరబోయిన రమేష్, మహిపాల్‌రెడ్డి, రామారపు రాము, ముద్రబోయిన శ్రీకాంత్, రాజశేఖర్, దుర్గాలఅశోక్, ఉపసర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య, బొడ్డుపల్లి రా జు, ఈదునూరి శ్రీనాథ్, పోరండ్ల శ్రీనివాస్, యాట ఉప్పలయ్య, వడ్డూరి సంపత్, వడ్డెబోయిన శివ, దుర్గాల కనకయ్యలు సంతాపం తెలిపారు.

రజక వృత్తిదారుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సుబేదారి

మంగళవారం జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసులో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 2024 క్యాలెండర్ ఆవిష్కరణకు ముఖ్యఅతిథులుగా బీసీ వెల్ఫేర్ డిడి గడ్డం రాంరెడ్డి ,అసిస్టెం ట్ డైరెక్టర్ శంకరయ్య ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల కుమార స్వామి మాట్లాడుతూ అనేక సమస్యలతో నలుగుతున్న మా రజక వృత్తిదారులకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకువచ్చి ప్రభుత్వం రజక వత్తిదారులకు రజక వృత్తిదారుల ఫెడరేషన్ నియమించాలి. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షు లు కల్లేపల్లి బాబు అధ్యక్షతన జిల్లా కమిటీ సభ్యులు పొట్లపల్లి రాజు, గొల్లపల్లి మొగిలి, రాచర్ల రమేష్, రాయిరాకుల సబిత, పొన్నం స్వప్న, పున్నమి నగేష్, చవలి సంపత్, గుడికందుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జీఎంపీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-దామెర

గొర్రెల, మేకలపెంపకందారుల సంఘం క్యాలెండర్-2024 ఆవిష్కరణ కార్యక్రమం మండల అధ్యక్షులు మిర్యాల రవి అధ్యక్షతన యాదవ సంఘం కమిటీ హాల్‌లో నిర్వహించగా ముఖ్య అతిథులుగా ఎంపీపీ కాగితాల శంకర్, ఎస్సై కొంకఅశోక్, జిల్లా కార్యదర్శి కే లింగయ్య హాజరై ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కార్యదర్శి కె.లింగయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రకటించిన విధంగా నగదు బదిలీ ద్వారా పెంపకం దారుల అకౌంట్ లో డబ్బులు వేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ దీపిక, వంగ రవి, బైగాని రాజు, మెరుగు శివ, బత్తిని రాజు, సత్యం, రాజయ్య, లింగయ్య, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

విధుల పట్ల బాధ్యత ఉండాలి : సీడీపీఓ

నవతెలంగాణ-ఆత్మకూరు

అంగన్వాడి ఆయాలు తమ విధులు బాధ్యతల పట్ల అవగాహన కలిగి ఉండాలని అంగన్వాడి సిడిపిఓ భాగ్యలక్ష్మి అన్నారు. మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఆరవ సెంటర్లో ఆయాలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిడిపిఓ మాట్లాడుతూ అంగన్వాడీ ఆయాలు సెంటర్ నిర్వహణ పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత విషయ పరిజ్ఞానం పైన ఆయాలకు ఆమె వివరించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పద్మావతి, అంగన్వాడి టీచర్లు శ్రీవిద్య, పద్మ, దేవమ్మ, సులోచన, కరుణ ఆయాలు పాల్గొన్నారు.

మండలస్థాయి గణిత ప్రతిభా పరీక్ష

నవతెలంగాణ-ఐనవోలు

గురువారం జిల్లా పరిషత్ హై స్కూల్ ఐనవోలు నందు తెలంగాణ గణిత ఫోరం హనుమకొండ ఆధ్వర్యంలో మండలస్థాయి గణిత శాస్త్ర ప్రతిభ పోటీ నిర్వహింపబడుతుందని, దీనికి గాను ఐనవోలు మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలు తమ పాఠశాలనుండి ఇంమీ, తెమీల నుండి (6) విద్యార్థులను పంపగలరని ఈ పరీక్షలో ఉత్తీర్ణులు ఐన మొదటి ముగ్గురిని జిల్లా స్థాయికి పంపడం జరుగుతుందని మండల తెలంగాణ గణిత ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు పాక శ్రీహర్షుడు, ఎ.మహిపాల్ రెడ్డిలు తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీ పరీక్షలకు అరవింద విద్యార్థులు

నవతెలంగాణ-మట్టెవాడ

ఇండియన్ బ్రిలియంట్స్ ఒలంపియాడ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో అరవింద పబ్లిక్‌స్కూల్‌కు చెందిన 8 మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీ పరీక్షలకు ఎంపికయ్యారు. ఆకుతోట శ్రీ చరణ్, కందగట్ల భావ్య, బింగి మయూరి , మునిబా కుద్రత్ ఉల్ ఎయిన్ సూది, రావుల శివగణేష్, కోట దీపిక, సుతారి సంకీర్తన, సుతారి రక్షితలు ఈనెల 28న ఖమ్మంలోని ఎస్‌బిఐటి కాలేజీలో జరగబోవు రాష్ట్రస్థా యి పోటీపరీక్షల్లో పాల్గొంటారని కరస్పాండెంట్ పంచకం నర్సయ్య తెలిపారు.

కుమారస్వామి సేవలు మరువలేనివి



నవతెలంగాణ-పర్వతగిరి

ఉపాధ్యాయుడు కుమారస్వామి విద్యార్థులకు చేసిన విద్యా సేవలు మరువలేనివి నోడల్ అధికారి జీ.లింగారెడ్డి అన్నారు. మండలంలోని గోపనపల్లి జెడ్‌పిహెచ్‌ఎస్‌లో ఇటీవల బదిలీపై వెళ్లిన పుచ్చ కుమారస్వామి ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని మంగళవారం హెచ్‌ఎం జంపాల లింగమూర్తి అధ్యక్షతన ఏర్పాటు చేసి ఘనంగా షీల్డ్, శాలువాతో, సన్మాన పత్రంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంజా మహేష్ ఎంపిటిసి సూరరమేష్, ఉపసర్పంచ్ సూర అశోక్, ఉపాధ్యాయులు ఎన్.శ్రీనివాస్, వి.వాసవి, జి.రమేష్, ఎండి.అబ్దుల్‌గఫార్, ఎం.డి.ఫరీద్, ఎల్.శ్రీధర్, వి.సదానందం, కె. ప్రణయ్ కుమార్, ఎం.దామోదర్, జి.కరుణాకర్, కె.శ్వేత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 10వ తరగతి విద్యార్థులు ఉత్సాహంగా ఒక రోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ రోజు పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఒక రోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థినీ ఉపాధ్యాయులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుగా బి.జగన్, మండల నోడల్ అధికారిగా జే.రవితేజ, డీఈఓగా ఎడ్ల భరత్, ఉపా ధ్యాయులుగా తెలుగు జి.శివకుమార్, స్పందన, హిందీ జి.సిరి, ఎండి హుస్సేన్, ఇంగ్లీష్ ఎం.చందు, ధనుష, గణితం బి.లోకేష్, ఈ.దివ్యశ్రీ, ఫిజిక్స్ ఎం.కావ్య, జి.తరుణ్ తేజ, బయో సైన్స్ జి.అనూష, జి.ఉదయ్, సోషల్ పి.మానస,బి.అజయ్, పీడీలుగా విష్ణు సాయి, పూజ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, న్యాయ నిర్ణేతలుగా నాగబండి నరసింహారావు, మండల నోడల్ అధికారి విష్ణుమూర్తి, సిఆర్పిలు జ్యోతి, హేమలత తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

- యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు హేమలత



నవతెలంగాణ-పాలకుర్తి

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంతో పాటు పెండింగ్లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు హేమలత ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండల కేంద్రంలో పాలకుర్తి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాయం శోభారాణి, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి చిక్కుడు శ్రీనివాస్‌లతో కలిసి 2024 క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. ఉపాధ్యాయులకు బదిలీలతో పాటు పదోన్నతులు కల్పించే విధంగా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండలాధ్యక్షులు వీరమల్ల బాబయ్య, మండల ప్రధాన కార్యదర్శి చిదురాల రమేష్, జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ తోట వెంకట్, మండల ఉపాధ్యక్షురాలు ఆర్. సరస్వతి, వై.విజయ రాణి, సునీత, రమేష్, సుఖేందర్, రాంప్రసాద్, హై స్కూల్ ఉపాధ్యాయులు అశోక్, ఉప్పలయ్య, నాగయ్య, గుగులోతు బలరాం నాయక్, తమ్మి మధు, శౌరీలు పాల్గొన్నారు.



పట్టణంలోని అన్ని వార్డుల్లో నూతన కమిటీలు ఏర్పాటు చేయాలి

- డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

నవతెలంగాణ-జనగామ

జనగామ పట్టణంలోని అన్ని వార్డులలో పార్టీ వార్డు కమిటీలను ఏర్పాటు చేయాలని డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జనగామ పట్టణ కాంగ్రెస్ సమన్వయ కమిటి సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి హాజరై మాట్లాడారు. వార్డు కమిటీల ఏర్పాటులో అన్ని వార్డుల్లో సామాజిక సమతుల్యత పాటించాలని, అన్ని వర్గాలకు వార్డు కమిటీ ఎన్నికలలో ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. పార్టీని క్షేత్ర స్థాయి నుండి అన్ని ఎన్నికలకు సిద్ధం చేయాలని సమన్వయ కమిటీ సభ్యులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, జనగామ పట్టణ మాజీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి అధ్యక్షత వహించిన జనగామ పట్టణంలో 30 వార్డులకుగాను వార్డు పార్టీ కమిటిలతో పాటు, అనుబంధ సంఘలైన యువజన కాంగ్రెస్, మహిళకాంగ్రెస్, బీసీ, ఎస్సీ, మైనార్టీ సెల్ అన్ని చోట్ల నిర్మాణం చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిరా కృష్ణస్వామి, జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధికార ప్రతినిధి మేడ శ్రీనివాస్, ఆలేటి సిద్దిరాములు, జనగామ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగర బోయిన మల్లేష్, కౌన్సిలర్‌లు గదాపాక రాంచందర్, జక్కుల అనిత వేణుమాధవ్, కాంగ్రెస్ నాయకులు చెంచరాపు కరుణాకర్ రెడ్డి, బోట్ల నర్సింగరావు, రంగు రవి, మైనార్టీ సెల్ నాయకులు యండి అజారుద్దీన్, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, జాయ మల్లేష్, మోర్తల ప్రభాకర్, బోరెల్లి సిద్దులు, చింతల సంజీవరెడ్డి, మచ్చ ప్రవీణ్, గజ్జెల సంజీవరెడ్డి, నితిన్ తదితరులు పాల్గొన్నారు.



గ్రంథాలయాలను దేవాలయాలుగా భావించాలి

- ఎడవెల్లి క్రిష్ణారెడ్డి సేవలను వినియోగించుకుంటాం
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

నవతెలంగాణ-జనగామ

గ్రంథాలయాలను జ్ఞానబండారాలు గానే కాకుండా దేవాలయాలుగా భావించాలని స్థానిక సంస్థల అదన కలెక్టర్ పింకేష్ కుమార్ సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయ సంస్థలో చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి పదవీ వీడ్కోలు సమావేశం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సుధీర్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా స్థానిక సంస్థలు కలెక్టర్ పింకేష్ కుమార్ హాజరై మాట్లాడుతూ నేను రెండేళ్ల క్రితం ఇలాంటి గ్రంథాలయంలో పాఠకుడినని గుర్తు చేసుకున్నారు. నేటి యువత గ్రంథాలయాలను వినియోగించుకుని ఉద్యోగ అవకాశాలు పొందాలని కోరారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ఎడవల్లి కృష్ణారెడ్డి సుమారు ఆరేళ్ల పాటు సేవలందించారని భవిష్యత్తులో కూడా వారి సేవలను వినియోగించుకుంటామన్నారు. కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆరేళ్ల పాటు జిల్లాలోని 12 శాఖా గ్రంథాలయాలు, కొన్ని గ్రామ గ్రంథాలయాల్లో సౌకర్యాల కోసం కృషి చేశానన్నారు. పదవీ విరమణ కేవలం పదవికేనని పుస్తక ప్రియుడిగా అనునిత్యం గ్రంథాలయాలతో అనుబంధంగా ఉండి వాటి అభివృద్ధికి సలహాలు సూచనలు అందిస్తానన్నారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన కృష్ణారెడ్డిని పలువురు శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. గ్రంథాలయ సిబ్బంది కృష్ణారెడ్డి సేవలను గుర్తు చేస్తూ వారిని కొనియాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ బండ పద్మ యాదగిరి రెడ్డి, అడ్వకేట్ కర్ర ఎల్లా రెడ్డి, జరసం కన్వీనర్ పెట్లోజు సోమేశ్వరచారి, అడ్వకేట్‌వజ్జులు,లైబ్రేరియన్ రాంచందర్ నాయక్, కృష్ణ పాల్గొన్నారు.



సమాజ సేవతో జీవితం సంతృప్తి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

సమాజ సేవతో జీవితం సంతృప్తి చెందుతుందని ఏఎంసి మాజీ డైరెక్టర్, బీఆర్ఎస్ జిల్లా యూత్ నాయకులు రంగు హరీష్ అన్నారు. మంగళవారం చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రిపబ్లిక్ డే దినోత్సవ సందర్భంగా నిర్వహించే ఆటల పోటీల కోసం యూత్ ఐకాన్, జిల్లా నాయకులు కేశిరెడ్డి రాకేష్ రెడ్డి జన్మదిన సందర్భంగా తనవంతు సాయాన్ని అందించారు. సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో పలు సమాజహిత కార్యక్రమాలు చేపడుతున్నట్లుగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ కార్యకర్త ఉపేందర్ మృతి

- కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా

నవతెలంగాణ-జనగామ

పట్టణ కేంద్రంలోని 30వార్డ్‌లో గుండెపోటుతో టీఆర్ఎస్ కార్యకర్త సోమారపు ఉపేందర్ (32) మృతి చెందారు. విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మంగళవారం మృతదేహంపై పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.



గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ సీహెచ్.శివలింగయ్య

నవతెలంగాణ-జనగామ

జిల్లా కలెక్టరేట్లో ఈనెల 26న జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శివలింగయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై సంబంధిత శాఖ అధికారులతో డీసీపీ సీతారామ్, అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్, పర్మర్ పింకేష్ కుమార్ లతో కలిసి జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య ముందస్తు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ భావం ఉట్టిపడేలా ఘనంగా నిర్వహించాలని, అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో చేయాల్సిందిగా సూచించారు. జాతీయ పతాకావిష్కరణలో జిల్లా అధికారులతో పాటు సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొనే విధంగా శాఖల అధికారులు ఆదేశాలు జారీ చేయాలని, వివిధ శాఖల తరఫున స్టాల్స్ ఏర్పాటు చేయాలని, ప్రముఖులకు, పురప్రముఖులకు, అతిథులకు ఆహ్వాన పత్రాలను అందచేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఏలాంటి ఇబ్బందులు, పొరపాట్లు జరగకుండా సంబంధిత శాఖల అధికారులు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేసుకోవాలని కార్యక్రమం విజయవంతమయ్యేలా అందరి సహకారంతో పని చేయాల్సిందిగా కలెక్టర్ స్పష్టం చేశారు.



ఓటు హక్కు ప్రాముఖ్యత పై అవగాహన కల్పించాలి

అనంతరం ఈ నెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవం ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఓటు హక్కు ప్రముఖ్యతపై యువతీ, యువతులకు అవగహన కల్పించేవిధంగా చూడాలని, ఈ కార్యక్రమానికి 18 సంవత్సరాలు నిండి ఓటు హక్కును పొందిన నూతన ఓటర్లను, దివ్యాంగులను, జిల్లాలో ఇప్పటికే ఓటు హక్కు పొందిన ట్రాన్స్‌జెండర్సను, 100 సంవత్సరాలు నిండిన సీనియర్ సిజన్‌లు పాల్గొనే విధంగా చూడాలని, ర్యాలీ, మానవహారాలు, ఓటుహక్కు పై ప్రతిజ్ఞ వంటి కార్యక్రమాలు నిర్వహణకు ప్రణాళికలు రూపొందించుకుని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్ఈ టి.వేణుమాధవ్, కలెక్టరేట్ ఏవో రవీందర్, సిపిఓ ఎస్.కె.ఇస్మాయిల్, జిల్లా విద్యాశాఖ అధికారి కే.రాము, జిల్లా పౌరసరఫరాల అధికారిణి రోజా రాణి, ఎక్సైజ్ శాఖ పర్యవేక్షకురాలు కృష్ణవేణి, డిసిహెచ్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ సుగుణాకర్ రాజు, ఆర్‌టిసి డిఎం జోత్స్న, మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ చంద్రమౌళి, బిసి వెల్ఫేర్ అధికారి రవీందర్, ఉద్యానవన, హర్టికల్చర్ అధికారి ఆర్‌కె.లత, సంక్షేమ అధికారి కె.జయంతి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ ఓటర్‌గా నమోదు చేసుకోండి

డిగ్రీ పూర్తి చేసిన వారు గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శివలింగయ్య తెలిపారు. వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లాల పట్టాభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్లో ఓటర్ నమోదుకు నోటిఫికేషన్ విడుదలైందని, 2020 నవంబరు 1 వరకు డిగ్రీ పూర్తి చేసిన పట్టాభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఫామ్ 18 ద్వారా దరఖాస్తు చేసుకొని డిగ్రీ పాసైన సర్టిఫికెట్ జిరాక్స్ కాపీ పైన సెల్ఫ్ అటా స్టేషన్‌తో పాటు ఎవరైనా గెజిటెడ్ అధికారి సంతకం చేయించి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆన్లైన్లోనే కాకుండా నేరుగా జిల్లాలోని ఆయా తహసిల్దార్ల కార్యాలయాలలో దరఖాస్తులను అందజేయవచ్చన్నారు ఫిబ్రవరి 6 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.జిల్లాలో ఇప్పటివరకు 4727 మంది పట్టాభద్రులు ఓటు కోసం దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ రోహిత్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పార్మర్ పింకేష్‌లు పాల్గొన్నారు.

గత పాలకుల తప్పిదాలే సర్పంచులకు శాపం

- సర్పంచుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకువెళ్తా
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఉండి పట్టించుకోలేదు
- మండల సభలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

గత పాలకుల తప్పిదాల వల్లే సర్పంచులకు సకాలంలో బిల్లులు అందకుండా శాపంగా మారిందని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆరోపించారు. మంగళవారం ఎంపీపీ నల్ల నాగిరెడ్డి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సర్పంచుల పై గత పాలకులు మోయలేని భారాన్ని మోపుతూ అభివృద్ధి పేరుతో అప్పుల పాలు చేశారని విమర్శించారు. చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించకుండా కాలయాపన చేయడంతో పాటు సర్పంచులు అప్పుల ఊబిలో కూరుకుపోయారని తెలిపారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖకు ఈ ప్రాంతం నుండి మంత్రిగా వ్యవహరించినప్పటికీ సర్పంచులను పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు రాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలువురు సర్పంచులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా పెండింగ్ బిల్లులతోపాటు సర్పంచుల సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తామని తెలిపారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను అందజేస్తామన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో 15 సంవత్సరాలుగా పాలకుర్తి చెన్నూర్ రిజర్వాయర్లు పూర్తి కాకపోవడంతో రైతులు మత్స్యకారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, రిజర్వాయర్ పనులను సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు చేపడతామని, పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అందజేస్తామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని, నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. ప్రజలచే ఎన్నుకోబడిన



ప్రజాప్రతినిధులు ప్రతి ప్రభుత్వ కార్యాలయాలను తనిఖీ చేయాలని సూచించారు. తాటి వనాలను, గిరక తాళ్లను సంరక్షించాల్సిన బాధ్యత ఎక్సైజ్ శాఖ అధికారులపై ఉందని తెలిపారు. అభివృద్ధి కోసం మంజూరైన నిధులను రద్దు చేయకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని, అభివృద్ధి పనులు చేపట్టాలని ఎంపీపీ నల్ల నాగిరెడ్డి ఎమ్మెల్యే యశస్విని దృష్టికి తీసుకువెళ్లారు. కోతుల బెడద ఎక్కువగా ఉండడంతో రైతులు వేసుకున్న పంటలను కాపాడుకోలేక పోతున్నారని, గ్రామాల్లో కుక్కల బెడద ఎక్కువగా ఉందని, వాటిని నివారించేందుకు ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోవాలని ఎంపీటీసీలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్ళగా స్పందించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చర్యలు చేపడతామని తెలిపారు.అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులకు అందే విధంగా అధికారులు దృష్టి పెట్టాలని సూచించారు.

అంతకు ముందు ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని తహసిల్దార్ తీరందాస్ వెంకటేశం, ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్‌లతో పాటు పలువురు పుష్ప గుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ పుష్కూరి శ్రీనివాసరావు, జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి మదర్, ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్, తహసిల్దార్ తీరందాస్ వెంకటేశం, వైద్యాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



బెల్టు షాపులను తొలగించాలని ఎమ్మెల్యేకు వినతి

గత పాలకులు రద్దు చేసిన గీతా కార్మికుల సొసైటీలను పునరుద్ధరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుర్ర ఉప్పలయ్య, బాల్నే వెంకట మల్లయ్య ప్రభుత్వాన్ని కోరారు. గీతా కార్మికుల సమస్యల పరిష్కారంతో పాటు గ్రామాల్లో బెల్ట్ షాపులను రద్దు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కమ్మగాని నాగన్న గౌడ్, కమ్మగాని రమేష్ గౌడ్, మండలాధ్యక్షుడు మూల మహేష్ గౌడ్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉప్పలయ్య, వెంకట మల్లయ్యలు మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బెల్టు షాపులను నివారించేందుకు చర్యలు చేపట్టినప్పటికీ గ్రామాల్లో బెల్టు షాపులు విచ్చలవిడిగా పనిచేస్తున్నాయని, గీతా కార్మికులు ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సేఫ్టీమోకులు అందజసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు బసవగానే మహేందర్ గౌడ్, వడ్లకొండ వెంకటేష్ గౌడ్, పరిధుల భాస్కర్ గౌడ్, బండి కొండయ్య గౌడ్, సోషల్ మీడియా మండల కన్వీనర్ గూడ రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



నేతాజీ జీవితం దేశం కోసమే అంకితం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

నేతాజీ తన జీవితాన్నంతా దేశం కోసం అంకితం చేశారని పలువురు వక్తలు కొనియాడారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి మంగళవారం మండలంలోని శివునిపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నేతాజీ జీవితం దాదాపు అజ్ఞాతవాసం లాంటిదేనని, జీవితంలో ఎక్కువ భాగం ప్రవాసంలో గడిపారని, నేతాజీ సేవలను గుర్తు చేసుకున్నారు. దేశం కోసం తన సర్వస్వం త్యాగం చేసిన మహనీయుడన్నారు. అనంతరం ఎడవెల్లి దయాకర్, చంద్ర ప్రకాష్ సహకారంతో గ్రామ పంచాయితీ సిబ్బందిని శాలువాతో సత్కరించి, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బూర్ల విష్ణు, రచయిత్రి, యూనియన్ బ్యాంక్ విశ్రాంత మేనేజర్ నెల్లుట్ల రమాదేవి, వీటీ శ్రీనివాస్, సర్పంచ్ బూర్ల విష్ణు, ఈఓ తిరునగరి శ్రీకాంత్, యంజాల ప్రభాకర్, స్పందన ఆర్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మోగుదుంపురం కిషోర్, జీవై గిరి, సురేందర్, రడపాక ప్రదీప్, శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో లేగ దూడ మృతి

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండలంలో కుక్కల బెడదతో పలు గ్రామాల్లో గొర్ల మండల పై దాడి చేస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామంలో మంగళవారం ఉదయం పిట్టల కేశవులకు చెందిన లేగ దూడ కుక్కల దాడిలో మృతి చెందింది. సుమారు దాని విలువ 10వేల రూపాయలు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని రైతు పిట్టల కేశవులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-జనగామ



ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన జనగామ మండలంలోని ఎర్రగొల్లపహడ్ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎర్రగొల్లపహడ్ గ్రామానికి చెందిన మారపక పరశరాములు అనే వ్యక్తికి గత కొద్ది రోజులుగా మతిస్థిమితం సరిగా లేదు. డిసెంబర్ 21న ఇంటి నుండి బయటికి వెళ్లి వస్తా అని చెప్పి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు కుటుంబ సభ్యులు ఉన్న ప్రాంతాలను వెతికి వెతికారు. అయినా ఫలితం లేకున్నా పోయింది. ఈ క్రమంలో వెతుకుతుండగా మంగళవారం ఉదయం వ్యవసాయ బావిలో మృత దేహాన్ని గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జనగామ పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎంవి రమణ గౌడ్
- గీత కార్మికుల సమస్యలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం
- ఎమ్మెల్యే మురళి నాయక్ సతీమణి ఉమ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో విడుదల చేసిన మేనిఫెస్టోలో గీత కార్మికుల హామీలను అమలు చేయాలని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంవి రమణ అన్నారు. మంగళవారం కేసముద్రం మండల కేంద్రంలో లక్ష్మీ సాయి గార్డెన్లో కేజీకేఎస్ ఆధ్వర్యంలో గౌడ ఆత్మీయ సమ్మేళనం, కేజీకెఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంవి రమణ గౌడ్, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ సతీమణి భూక్య ఉమ, మాజీ ఎమ్మెల్సీ గండు సావిత్రమ్మ, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్,జిల్లా అధ్యక్షులు యమగాని వెంకన్న, మండల అధ్యక్ష, కార్యదర్శులు బబ్బూరి ఉప్పలయ్య, మోడెం వెంకటేశ్వర్లులు పాల్గొన్నారు. 5000 క్యాలెండర్‌లను ముద్రించిన గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్‌ను ఎంవి రమణ అభినందించారు. ఎంవి రమణ మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో గీత కార్మికుల సంక్షేమానికి 5 వేల కోట్లు కేటాయించి టాడి కార్పొరేషన్‌ను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఎమ్మెల్యే మురళి నాయక్ సతీమణి ఉమ



మాట్లాడుతూ గీత కార్మికుల సమస్యలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందన్నారు. గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మి గౌడ్ మాట్లాడుతూ నీరా, తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నెలకొల్పాలని, గౌడ యువతీ యువకులకు ఉపాధి కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ధీకొండ వెంకన్న, గంధసిరి స్వరూప సోమన్న, కదిర స్రవంతి ప్రకాష్, సమ్మెట వెంకన్న, గోపా మండలాధ్యక్షులు కూటికంటి మధు, పిఏసిఎస్ మాజీ చైర్మన్లు బండారు వెంకన్న, గడ్డం యాకమూర్తి, గోపా జిల్లా సలహాదారులు మోడెమ్ రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు చిర్ర యాకంతం గౌడ్, చీకటి వేలాద్రి మాజీ సర్పంచులు బండారు గోపమ్మ దయాకర్, గంధసరి వెంకన్న మాచర్ల ప్రసాద్, అన్ని గ్రామాల సొసైటీ అధ్యక్షులు, గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా నేతాజి జయంతి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్‌లో భారత స్వాతంత్ర్య పోరాటయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ నేతాజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా యాకాంతం గౌడ్ మాట్లాడుతూ అహింస ద్వారా స్వాతంత్రాన్ని సంపాదించలేమని హింసా మార్గం ద్వారానే స్వాతంత్రాన్ని సంపాదించవచ్చునని నమ్మిన వ్యక్తుల్లో నేతాజీ ఒకరన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిర్ర నరేష్, గడ్డమీది నవీన్ కుమార్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడిలో షేర్ యువర్ ఫుడ్

నవతెలంగాణ
కేసముద్రం రూరల్



మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ప్రైమరీ, జిల్లా పరిషత్ పాఠశాలలో షేర్ యువర్ ఫుడ్ కార్యక్రమం గణపతి సచ్చిదానంద స్వామి దివ్య ఆశీస్సులతో ప్రధానోపాధ్యాయురాలు ఎం.విజయశీల ప్రారంభించారు. మంగళవారం జిల్లా పరిషత్ హై స్కూల్, ప్రైమరీ స్కూల్ ఉప్పరపల్లిలో విద్యార్థిని విద్యార్థులకు, దత్త హ్యూమన్ సర్వీసెస్ వాలంటీర్లు, దత్త భక్తుల ఆధ్వర్యంలో అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం ఎం. విజయశీల మాట్లాడుతూ పేద విద్యార్థులకు అల్పాహారం అందజేయడానికి వీరు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయబృందం దత్త హ్యూమన్ సర్వీసెస్ వాలంటీర్లు, దత్త భక్తులు పిల్లి శ్రీనివాస్, యు.వంశీ, బి.విజయ్ కుమార్, శ్రీను, లేగల విజయభాస్కర్ రెడ్డి, ఎం.రవీందర్ ఆర్.కోటేశ్వర్లు, ఆర్.ఏకామ్రం, సంపత్ రెడ్డి, ఎండి మహమూద్ అలీ, పిఈటి కొప్పుల శంకర్, దూరేష్, సురేష్, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులకు అభినందనలు



నవతెలంగాణ-తొర్రూరు

పట్టణ కేంద్రంలోని అభ్యాస్ గ్రూప్ ఆఫ్ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి కరాటే పోటీలో గోల్డ్ మెడల్ సాధించారు. గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ కేతిరెడ్డి నరేష్ రెడ్డి, ప్రిన్సిపల్ సుమలతలు మంగళవారం జరిగిన సమావేశంలో అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేర్చుకున్న విద్యను తప్పుదారిలో కాకుండా మంచికి ఉపయోగించాలని కోరారు. రాష్ట్రస్థాయి కాకుండా దేశ, ప్రపంచ స్థాయిలో కూడా గుర్తింపు పొందేలా ముందుకెళ్లాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ శివ, ఉపాధ్యాయులు డాక్టర్ షేక్ అలీ, రాకేష్ ఎనమాల, బొల్లం సుభాష్, కర్ర మౌనిక, ఎండీ. పాషా, రాజు, శ్రీనివాస్, అఖిల్, చంటి, మహేందర్, కుమార్, రవీందర్, శివ శంకర్ రెడ్డి, స్వప్న, సంధ్య, వెంకన్న, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి



నవతెలంగాణ-తొర్రూరు

మున్సిపాలిటీల్లో వివిధ కేటగిరీల్లో పని చేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము దేవేందర్ అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా మున్సిపాలిటీ కార్యాలయాల్లో విధులునిర్వహిస్తున్నారని, వారికి చాలీచాలని వేతనాలతో కుటుంబ పోషణ భారంగా ఉందన్నారు. చాలామంది పిజీలు, డిగ్రీలు చేసి వయోభారం మీద పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పిస్తామని కాలయాపన చేసిందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వంలో మున్సిపాలిటీలో వివిధ కేటగిరీల్లో పనిచేసే కార్మికులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వెంకట్రాం నరసయ్య, శంకర్, వెంకన్న, యాకయ్య, శ్యామ్, రామస్వామి, వెంకన్న, ఎల్లయ్య, నరేష్, యాకయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్మాతండాలో బురద రోడ్లకు మరమ్మతులు

- 'నవతెలంగాణ' వార్తకు స్పందన





నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండలం లక్ష్మా తండా గ్రామపంచాయతీలో పేరుకుపోయిన పరిశుద్ధ పనులను శుభ్రం చేస్తూ బురద రోడ్లపై మట్టి బోసి మరమ్మతులు చేశారు. లక్ష్మాతండలో లోపించిన పారిశుధ్య పనులు - పట్టించుకోని పాలకులు, అధికారులు అనే శీర్షికతో వార్త ఆదివారం నవతెలంగాణలో వచ్చిన వార్తకు అధికారులు స్పందించారు. మండల అధికారుల ఆదేశాల మేరకు మంగళవారం గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి దగ్గరుండి మరమ్మతులు చేపించారు. రోడ్లు మర్మత్తులు చేపట్టడంతో గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

ముస్లీం మైనార్టీ నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్య



నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో ముస్లిం మైనారిటీ నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్య అందిస్తున్నారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం స్థానికంగా మైనార్టీ గురుకుల పాఠశాల పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. వర్ధన్నపేట ముస్లిం మైనార్టీ గురుకుల పాఠశాల ఉపాధ్యాయ బృందం స్థానికంగా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల ప్రభుత్వం ఏర్పడిందని, ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం వికాస్, హాథిరాం నాయక్, ప్రసాద్, చంద్రశేఖర్, చక్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలకు హద్దులు చూపించాలని ఎమ్మెల్యేకు వినతి



నవతెలంగాణ-మహబూబాబాద్

లింగ్యాతండా గ్రామపంచాయతీలో గత ప్రభుత్వాలు, అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించారని వారికి మాత్రం హద్దులు చూపించలేదని, ఈ ప్రభుత్వం అయినా లింగ్యాతండ(బి)లో ఉన్న భూ లబ్ధిదారులను హద్దులు చూపించి పేద గిరిజనులకు ఇళ్ల పట్టాలతోపాటు స్థలాలకు హద్దులు చూపించాలని గిరిజన సంఘం జిల్లా నాయకులు మాలోత్ కిషన్ నాయక్ కోరారు. మంగళవారం డోర్నకల్ ఎమ్మెల్యే జటోతు రామచంద్రనాయక్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా నాయకులు మాలోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వమైనా ఇళ్ల స్థలాలకు హద్దులు చూపించాలని వారు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ డిమాండ్‌ను సంబంధింత అధికారులకు సమాచారం అందించి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ నాయకులు మలోతు రమేష్ నాయక్, వీరన్న, తండ పెద్దలు మాలోతు బాలకృష్ణ నాయక్, స్వామి నాయక్, సురేష్ నాయక్, లచ్చిరాం, తదితరులు పాల్గొన్నారు.

గొల్ల కురుమలు అన్ని రంగాల్లో ముందుండాలి

- జీఎంపీఎస్ మండలాధ్యక్షులు దూదిమెట్ల మోహన్ రావు



నవతెలంగాణ-బయ్యారం

గొల్ల కురుమల హక్కులు సాధించడం కోసంగొర్రెల మేకల పెంపకం దారుల సంఘం ఎల్లవేళలా కృషి చేస్తుందని జీఎంపీఎస్ మండలాధ్యక్షులు దూదిమెట్ల మోహన్ రావు యాదవ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జీఎంపీఎస్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ యాదవ సోదరులు అన్ని రంగాల్లో ఎదగాలని రాజకీయంగా చైతన్యం చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు నద్దునూరి లింగయ్య, ఉపాధ్యక్షుడు బయ శ్రీను, ఏనుగుల ఐలయ్య కేస సందీప్, కేస ముని, రాసుమల్ల నాగేశ్వరరావు, సోమనబోయిన రాజు, రేఖ యాకన్న తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో అక్రమాలను అరికట్టాలి



నవతెలంగాణ-మరిపెడ

మండలంలోని ఎల్లంపేట గ్రామం సర్పంచ్, బీఆర్ఎస్ నేతలు ఇల్లు లేని దళితులకు రావలసిన డబుల్ బెడ్రూంలను అక్రమంగా అనర్హులకు పంచడం జరుగుతుందని బీఎస్ఎఫ్, కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. మంగళవారం, తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఒక్కొకరి దగ్గర కనీసం రూ. 85 వేల నుండి లక్ష రూపాయల వరకు తీసుకొని వారికి ఇండ్లు ఇచ్చారని తెలిపారు. దయచేసి వీటిని సరైన పద్ధతిలో అర్హులకు చెందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే గ్రామంలో అవినీతికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని, లేని ఏడల గ్రామంలో ఉద్రిక్తత చోటు చేసుకునే అవకాశం ఉందని, మాజీ శాసన సభ్యులకు కూడా ఏలాంటి సమాచారం లేకుండా డబ్బు వసూలు చేసి పంపకాలు చేయడం జరుగుతుందన్నారు. ఈ విషయం పై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వేరో స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంఛార్జి వడ్లకొండ ప్రసాద్, ఎల్లంపేట గ్రామ పార్టీ అధ్యక్షులు గండి వీరభద్రం, దండే శివలింగయ్య పాల్గొన్నారు.

ప్రతీ విద్యార్థి ప్రణాళిక బద్ధంగా చదివాలి

- ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-నెల్లికుదురు

ప్రతీ విద్యార్థి ప్రణాళిక బద్ధంగా చదివి ప్రతీ సబ్జెక్టులో ప్రతిభ కనబరచి ఉన్నంత స్థాయికి ఎదగాలని మహబూబాబాద్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు వి.రాజేందర్, సిహెచ్.మల్లేశం, నెల్లికుదురు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అరిగాకుటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఆ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి సహకారంతో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై అవగాహన సదస్సును మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు నేటి పోటీ ప్రపంచంలో నైపుణ్యంతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదవాలన్నారు. విద్యార్థులు దేనిలో నైపుణ్యం కలిగి ఉన్నారో దాని ఆధారంగా డిగ్రీలో కోర్సులను తీసుకుని ఉన్నత విద్యను అభ్యసించి ఉత్తమ మార్కులు సాధించాలని సూచించారు. ఒత్తిడికి గురికాకుండా ప్రశాంత వాతావరణంలో ప్రిపరేషన్ చేసి రానున్న పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. ప్రణాళికాబద్ధంగా చదివి ఉత్తమ ప్రతిభ కనబరిచి కళాశాలకు తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ప్రకాష్ బాబు, కవిరాజ్, రఘురాం, శ్రీనివాస్, రామ్మూర్తి, నాగేశ్వరరావు, సుధాకర్, మహేందర్, యాకన్న, సతీష్, సుభాష్, స్పందన తదితరులు పాల్గొన్నారు.

విశ్వశాంతి విద్యాలయంలో అలరించిన సాంస్కృత కార్యక్రమాలు

నవతెలంగాణ-గార్ల

విద్యార్థులకు విద్యతో పాటు సృజనాత్మకతతో కూడిన సంస్కృతి సాంప్రదాయాలను అలవరచడం కోసమే పాఠశాలలో వివిధరకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు విశ్వశాంతి విద్యాలయం కరస్పాండెంట్ వడ్లమూడి దుర్గా ప్రసాద్ అన్నారు. స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో మంగళవారం విద్యార్థులలో సాంస్కృతిక నైపుణ్యాన్ని మెరుగుపరిచేందుకు నిర్వహించిన వివిధ రకాలైన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులు కూచిపూడి, భరతనాట్యం, కథాకళి తదితర సాంప్రదాయ నృత్యాలతో పాటు, ప్రస్తుతం నడుస్తున్న ట్రెండ్‌కు తగ్గట్లుగా డిజె పాటలు, ఫోక్ సాంగ్స్ పాటలకు బాలురు, బాలికలు చేసిన డ్యాన్సులు అలంరించాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ అధ్వర్యంలో నిర్వహించిన ఈ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, అదనపు కలెక్టర్ లెనిన్ వాస్టల్ టోప్పో



నవతెలంగాణ-తొర్రూరు

మున్సిపాలిటీ పరిధిలో ప్రజల అవసరాల మేరకు సమిష్టిగా ప్రణాళిక బద్ధంగా పనులను చేపట్టాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, అదనపు కలెక్టర్ లెనిన్ వాస్టల్ టోప్పో అన్నారు.మంగళవారం తొర్రూర్ మున్సిపాలిటీలో జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులను ముందస్తు ప్రణాళిక బద్ధంగా అవసరాల మేరకు సమిష్టిగా పనులను పూర్తిచేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలతో పాటు అవసరాలను బట్టి పనులను చేపట్టాలని సూచించారు. వచ్చే వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని తాగునీటి కొరత లేకుండా అవసరమైన చోట నూతన పైప్‌లైన్‌ల ఏర్పాటు చేయాలన్నారు. పట్టణంలో వీధి కుక్కల బెడద ఉన్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, కుక్కల బెడద లేకుండా పట్టి వాటిని ఏబీసీ సెంటర్‌కు తరలించి దూర ప్రాంతాల్లో వదిలివేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంగడి ప్రహరీ గోడ కోటి రూపాయలతో కట్టినప్పటికీ నిరుపయోగంగా ఉందని తమ దృష్టికి వచ్చిందని దానిపై సమీక్ష నిర్వహిస్తామని, పారిశుద్ధం సరిగ్గా జరగడం లేదని, వీధి దీపాలు, కరెంటు స్తంభాలు నూతల లైన్ల ఏర్పాటు కొరకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, 550 పోల్స్ అవసరముందని, రోడ్డు వైన్డింగ్ లాంటి ప్రతీ అంశంపై క్షుణ్ణంగా ముందస్తు సమీక్షలు నిర్వహించాకే పనులు ప్రారంభించాలన్నారు. లేఅవుట్లలో గ్రీన్ ల్యాండ్‌ను వినియోగించుకోవాలని రాబోవు కాలంలో తొర్రూర్ రూపురేఖలు మారే విధంగా సిడిఎఫ్ ఫండ్స్ వర్తించే విధంగా కృషి చేస్తానని, పట్టణంలో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, కరెంటు సమస్యలపై, కుక్కల నివారణ చర్యలపై, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ, పెండింగ్ పనులపై చర్చిస్తూ పట్టణ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసి మరింత అభివృద్ధి చేస్తామని, ప్రజల మీద భారం పడే ఏ ఒక్క పని కూడా చేయొద్దు అని అధికారులను ఆదేశించారు. అనంతరం మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్‌బాడీ) లెనిన్ వాస్టల్ టోప్పో మాట్లాడుతూ మున్సిపాలిటీలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని రోడ్డు వైండింగ్‌కు ముందస్తు ప్రణాళికలు చేపట్టాలని, పట్టణంలో నీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు తీసుకోవాలని, పనుల్లో అలసత్వం వహించరాదని, కరెంట్ పోల్స్ అవసరం మేరకు నిర్దేశిస్తామని, ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను అన్నింటిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని తీర్మానంలో ప్రవేశపెట్టిన పనులన్నింటినీ వెంటనే చేపట్టాలని అదనపు కలెక్టర్ తెలిపారు.30 అంశాలతో కూడిన ఎజెండాలోని అంశాలను కౌన్సిల్ సభ్యులు ఆమోదించకుండానే సమావేశం ముగిసింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, వైస్‌చైర్మన్ సురేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పుష్పాల సరస్వతి, వార్డ్ కౌన్సిలర్లు శ్రీనివాసరావు, ముసలి రాము, తూనం రోజా ప్రభుదాస్, చకిలేల అలివేణి, శంకర్, రేవతి, గుగులోతు శంకర్, గజానందం, యమున, కో ఆప్షన్ సభ్యులు జలీల్, జలకం శ్రీనివాస్, కుర్ర కవిత, మేనేజర్ కట్టస్వామి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాహుల్ యాత్రను అడ్డుకోవాలని చూడటం సిగ్గుచేటు

- కాంగ్రెస్ మండల, పట్టణాధ్యక్షులు సంతోష్, రాజశేఖర్





నవతెలంగాణ-తొర్రూరు

దేశ సంక్షేమం కోసం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన జోడోయాత్రను అడ్డుకోవాలని చూడటం సిగ్గుచేటని కాంగ్రెస్ తొర్రూరు మండల, పట్టణాధ్యక్షులు సుంచు సంతోష్, సోమ రాజశేఖర్‌లు అన్నారు. అయోధ్యలో బాల రాముడి ప్రాణప్రతిష్ఠ వేళ అసోంలో ఆలయాన్ని సందర్శించేందుకు వెళ్లిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని అడ్డుకోవడాన్ని నిరసిస్తూ సోమవారం రాత్రి కాంగ్రెస్ మండల, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగావ్‌లో ఉన్న ఆలయాన్ని రాహుల్ గాంధీ సందర్శించేందుకు వెళ్తుండగా బిజెపి నాయకుల ప్రోద్భలంతో పోలీసులు అడ్డుకోవడం దారుణమన్నారు. ఎవరు ఆలయాన్ని సందర్శించాలో ప్రధాని మోదీ, బీజేపీ నాయకులు నిర్ణయిస్తారా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ప్రజల కోసం పోరాటం చేస్తున్నారని బెదిరింపులు, తాటాకు చప్పుళ్ళకు భయపడేది లేదన్నారు. బిజెపి నాయకులు జోడోయాత్రను అడ్డుకోవాలని కాంగ్రెస్ జెండాలు, బ్యానర్లు ధ్వంసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు నర్కూటి గజానంద్,తూనం రోజా ప్రభుదాస్, భూసాని రాము, మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పింగిలి ఉష, మండల అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి, నాయకులు చిత్తలూరి శ్రీనివాస్, అచ్చిరెడ్డి, నరేందర్ రెడ్డి, జలగం శ్రీనివాస్, చెవిటి సధాకర్,సమ్మయ్య గౌడ్, తూనం శ్రావణ్, అశోక్ రెడ్డి,అలువాల సోమయ్య, నల్లపు రాజు, జాటోత్ రవి నాయక్,వనం మోహన్,ముద్దసాని సురేష్, బచ్చలి లక్ష్మణ్, కుశాల్, లింగన్న గౌడ్, రాయిపల్లి రాజు, వెంకటాచారి, రాంబాబు, రామ్మూర్తి, మహేష్ యాదవ్, హేమంత్ నాయక్, అభిరామ్, భరత్, రాములమ్మ, నరేష్, సురేందర్, అజయ్, అజిమ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య దేశంలో బీజేపీ ధోరణి మంచిది కాదు

బయ్యారం : ప్రజాస్వామ్య దేశంలో బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ధోరణి మంచిది కాదని, రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో న్యాయ యాత్రలో బత్రద్రవస్త్ర ఆలయాన్ని దర్శించుకోకుండా బిజెపి ప్రభుత్వం అధికారులచే అడ్డగింపును నిరసిస్తూ మంగళవారం మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ యందు రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. టిపిసిసి పిలుపు మేరకు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని కాంగ్రెస్ మండలాధ్యక్షులు కంబాల ముసలయ్య తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముసలయ్య, పట్టణాధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాహుల్ యాత్రకు అడుగడుగునా అడ్డంకులు సృష్టించడం ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి ధోరణి మంచిది కాదని రాహుల్ గాంధీ భద్రత విషయంలో సైతం అక్కడ రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తుందని, లక్షలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఆయనకు అండగా వున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ములుకూరి వీరారెడ్డి, సర్పంచ్‌లు బోడ రమేష్, పోలేబోయిన వెంకటేశ్వర్లు, మహిళ మండలాధ్యక్షురాలు తగిరి నిర్మలా రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు కేతామల్లు, బండారు మల్లయ్య, నద్దునూరు లింగయ్య, తగిరి సత్తిరెడ్డి, పోతుగంటి సుమన్, కిసాన్ మండలాధ్యక్షులు లింగయ్య, కోడి వీరన్న, నాయకులు సాంబశివరావు, దూదిమెట్ల మోహన్ రావు, రావుల విష్ణు, వెంకటపతి, నాగరాజు, సూరం వెంకట్ రెడ్డి, ఉప్పలపాటి బాబురావ్, కత్తి రాధకృష్ణ, రాసమల్ల నాగేశ్వర్ రావు, పగడాల శ్రీనివాస్, భద్రయ్య, పెద్దిని వెంకటేశ్వర్లు, గండు నవీన్, నల్లబోతు కృష్ణ, రచ్చ నవీన్, భూక్యా వీరన్న భూతం ముత్తయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

- ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్



నవతెలంగాణ-మరిపెడ

వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గం నుండి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జర్నలిస్ట్ తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ అన్నారు. మంగళవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక ఆడిటోరియం ఆవరణంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 2024 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణకు టిపిసిసి ప్రచార కన్వీనర్ తీన్మార్ మల్లన్నతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామచంద్రనాయక్ మాట్లాడుతూ కేసీఆర్ నియంతృత ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పారని, కెసిఆర్ పాలల్లో నిరుద్యోగుల జీవితాలు ఆగమైనట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తున్నారని పేర్కొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీల సత్తా చాటాలి

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రులు ఉత్సాహంగా పనిచేయాలని అందులో ముఖ్యంగా బీసీలు ఐక్యతతో ముందుకు రావాలని టీపీసీసీ ప్రచార కన్వీనర్ తీన్మార్ మల్లన్న పిలుపు నిచ్చారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత మొదటిసారిగా మరిపెడకు వచ్చిన తీన్మార్ మల్లన్నకు ఘన స్వాగతం పలికారు. ఎన్నికల్లో కచ్చితంగా మీరు గెలుస్తారని వచ్చినవారు వారికి భరోసా కల్పించారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గుండగాని వేణు ఆధ్వర్యంలో ముద్రించిన నూతన డైరీ క్యాలెండర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజనుల జాతీయ నాయకులు బెల్లయ్య నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, గణపురపు అంజయ్య, బీసీ సంక్షేమ సంఘం డోర్నకల్ నియోజకవర్గ అధ్యక్షులు మారగాని బాలకృష్ణ, నాయకులు, జిల్లా నాయకులు ఉపేందర్, గునుగంటి కమలాకర్, తీన్మార్ మల్లన్న న్యూస్ పార్ట్నర్ సుదర్శన్, మండల నాయకులు భూక్య కృష్ణ నాయక్, అజ్మీర శ్రీనివాస్, గుగులోతు రవి నాయక్ పాల్గొన్నారు.



ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి

- యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ

నవతెలంగాణ-తొర్రూరు

ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరిస్తూ పెండింగ్లో ఉన్న డీఏ విడుదల చేయాలని టీఎస్ యూటీఎఫ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ఏ.మురళీకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం స్థానిక యూటీఎఫ్ భవనంలో మండల మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మురళీకృష్ణ హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, రానున్న వేసవికాలంలో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఎస్‌టిఓలలో పెండింగ్‌లో ఉన్న పాత బిల్లులను చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.

నూతన మండల కమిటీ ఎన్నిక

యూటీఎఫ్ తొరూరు మండల కమిటీ మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షులుగా కే. బిక్షపతి, ప్రధాన కార్యదర్శిగా డి.యాకుబ్, ఉపాధ్యక్షులుగా నరసింహస్వామి, లలిత, కోశాధికారిగా అజయ్, కార్యదర్శులుగా లక్ష్మణ్, రఫీ, రాజు, సబిత, ఏడబ్ల్యూఎఫ్ కన్వీనర్‌గా రంజిత్ కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కే.నాగమల్లయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

డైరెక్టర్ త్రి విక్రమ్ దిష్టి బొమ్మ దగ్ధం



నవతెలంగాణ-గార్ల

గుంటూరు కారం సినిమాలో విలన్ లకు మార్క్సిస్ట్ మహోపాధ్యాయులు మార్క్స్, లెనిన్ పేర్లను వెంటనే తొలగించి డైరెక్టర్ త్రివిక్రమ్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని పిడిఎస్‌యు మండల ప్రధాన కార్యదర్శి యం.మహేష్ కుమార్ డిమాండ్ చేశారు. ఇటీవల విడుదలైన గుంటూరు కారం సినిమాలో విలన్‌లకు కమ్యూనిస్టు నేతలు మార్క్స్, లెనిన్ పేర్లు పెట్టడాన్ని నిరసిస్తూ మండలంలోని మద్దివంచ గ్రామంలో పిడిఎస్‌యు అధ్వర్యంలో మంగళవారం డైరెక్టర్ త్రివిక్రమ్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సినిమా కలెక్షన్స్ కోసం మహనీయుల పేర్లను వాడుకోవడం బుద్ధిమాలిన చర్య అని మండిపడ్డారు. ప్రపంచానికి కమ్యూనిజాన్ని పరిచయం చేసిన వ్యక్తి, శ్రామిక వర్గ సిద్ధాంతం దాస్ క్యాపిటల్ రచించి ప్రపంచవ్యాప్తంగా శ్రామిక వర్గాన్ని దోపిడీ నుండి విముక్తి చేయడానికి తమ జీవితాన్ని దార పోసిన కారల్ మార్క్స్, మార్క్సిజంతో రష్యా దేశంలో విప్లవాన్ని విజయవంతం చేసి దోపిడీ, పీడన, అణచివేత లేని సోషలిస్టు సమాజాన్ని ఏర్పరిచిన లెనిన్ లాంటి మహానేతల పేర్లను గుంటూరు కారం సినిమాలో విలన్‌లకు పెట్టి అవమానించడం ఎంతవరకుసమంజసం అని ప్రశ్నించారు. డైరెక్టర్ త్రివిక్రమ్, హీరో మహేష్ బాబులు బేషరతుగా బహిరంగ క్షమాపణలు చెప్పి వెంటనే ఈ పేర్లను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పవన్, సతీష్, రామకృష్ణ, పృథ్వీరాజ్, వినయ్, గుంశ,బోలేశ తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో త్రాగునీటి కొరత రాకూడదు

- కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



నవతెలంగాణ-మహబూబాబాద్

రానున్న వేసవిలో త్రాగునీటి కొడతా రాకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసిలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో త్రాగునీటి పథకాల వేసవి ప్రణాళికపై అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సవ్, డేవిడ్‌లతో కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మిషన్ భగీరథ అధికారులు నీటి సరఫరాపై పూర్తి సమాచారం ఎప్పటికప్పుడు అందించాలన్నారు. జిల్లా అధికారులు కూడా గ్రామీణ ప్రాంతంలో పంచాయతీ అధికారులు మున్సిపాలిటీ ప్రాంతంలో మున్సిపల్ కమిషనర్లు త్రాగునీటి కొరత రాకుండా ప్రత్యామ్నాయ వనరులను సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లా కేంద్రంలో నీటి కొరత రాకుండా ఈదులపూసపల్లి రహదారిలో ఉన్న చెరువును ముందస్తుగా నీటితో నింపాలన్నారు. త్రాగునీటి పథకాల కొరకు నిర్మిస్తున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని 1491 ఓహెచ్ఎస్ఆర్‌ల క్రింద1,73 లక్షల నీటి సరఫరా టాప్ కనెక్షన్లు ఉన్నాయన్నారు.జిల్లాలోని 1700 హ్యాబిటేషన్లకుగాను 1139 హాబిటేషన్లకు మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు అందుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జెడ్పీ సీఈఓ రమాదేవి, డిఆర్డిఏ పిడి సన్యాసయ్య మిషన్ భగీరథ అధికారులు సురేందర్, కృష్ణారెడ్డి, డిప్యూటీ సీఈవో నర్మద, పంచాయతీ అధికారి హరి ప్రసాద్, మున్సిపల్ కమిషనర్‌లు ప్రసన్న రాణి, రాజు, మున్వర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో బాలుడికి గాయాలు



నవతెలంగాణ-చిన్నగూడూరు

కుక్కల దాడిలో బాలుడికి గాయాలైన సంఘటన మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుడు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఏనుగంటి వినయ్ తమ పశువులను గొడ్ల కొట్టంలో కట్టేసి వస్తుండగా కుక్కలు దాడి చేయగా తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లి ప్రథమ చికిత్స అందించారు. గ్రామంలో కుక్కల, కోతుల బెడదతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వెంటనే అధికారులు కుక్కల, కోతుల నివారణ చర్యలు చేపట్టాలని కోరారు.

సీఎం సలహాదారును కలిసిన కాకిరాల హరిప్రసాద్



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డిని మంగళవారం హైదరాబాదులో పిఎసిఎస్ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ కాకిరాల హరి ప్రసాదరావు కలిశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో వేం నరేందర్ రెడ్డికి ఉన్నత స్థాయి సలహాదారు పదవి రావడంతో అభినందనలు తెలపడం జరిగిందన్నారు. అలాగే ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలుపొందిన రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్‌ను కలిశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ రావు పాల్గొన్నారు.

వేం నరేందర్ రెడ్డిని కలిసిన ప్రవీణ్ రావు

పెద్దవంగర : సీఎం రేవంత్ రెడ్డి సలహాదారుగా మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి నియమితులయ్యారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మంగళవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, వడ్డెకొత్తపల్లి గ్రామ సర్పంచ్ నెమరుగొమ్ముల ప్రవీణ్‌రావు మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి కృషి చేయాలని వేం నరేందర్ రెడ్డిని ప్రవీణ్ రావు కోరారు.

వేంనరేందర్ రెడ్డిని సన్మానించిన కురెల్లి సతీష్



ఇనుగుర్తి : వేం నరేందర్ రెడ్డిని ఇనుగుర్తి కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కురెళ్లి సతీష్ మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్‌తో వేంనరేందర్‌రెడ్డిని హైదరాబాదులోని స్వగృహంలో కలిసి శాలువాతో సన్మానించారు. సతీష్ మాట్లాడుతూ వేంనరేందర్ రెడ్డిని ప్రభుత్వ సలహాదారుడిగా నియమించినందుకుగాను సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో తమ సలహాలు ఖచ్చితంగా ఉండాలని ఇలాగే వేంనరేందర్ రెడ్డి పార్టీని ముందుండి నడిపించాలని సతీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ నాయకులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నెల్లికుదురు

యూటీఎఫ్ 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను నెల్లికుదురు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు జీవన్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు యూటీఎఫ్ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి.దర్గయ్య, రాజన్న, చైతన్య, ఎండి నాగు మీరా, శ్రావణి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు గ్రీన్ వుడ్ విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలోని గ్రీన్ వుడ్ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. మంగళవారం పాఠశాల విద్యార్థులను అభినందించి ఆయన మాట్లాడారు. జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో భాగంగా సీనియర్ విభాగంలో కమ్యూనికేషన్ ట్రాన్స్పోర్ట్ అంశంలో బి పూజిత, పి స్నేహమాధురి, జూనియర్ విభాగంలో కంప్యూటేషనల్ థింకింగ్ అంశంలో జి సిద్ధార్థ, జి అశ్వత్ ఉత్తమ ప్రదర్శన కనబర్చి రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికయ్యారని అన్నారు. ఇలాంటి ప్రదర్శనలతో విద్యార్థుల్లో సృజనాత్మకత పెరిగుతుందన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీ అభివృద్ధికి సమస్యల పరిష్కారానికి ఉపయోగపడే నూతన ఆవిష్కరణలు చేయడంతో పాటు భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగడానికి ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి సృజనాత్మకత పెంపొందించడానికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులు సముద్ర మొగిలి లను పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్ ఆకుతోట రాజ్ కుమార్ జ్ఞాపికలను అందించి అభినందించారు



ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు

- ములుగు జిల్లా ఎస్పీ శబరీష్

నవతెలంగాణ -తాడ్వాయి

వచ్చే నెల ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు జరుగు మేడారం మహా జాతరకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు ములుగు జిల్లా ఎస్పీ శబరిస్ అన్నారు. జిల్లా పోలీసు అధికారులతో కలిసి మేడారంలోని రద్దీగా ఉండే ప్రదేశాలు, రహదారులను క్షేత్రస్థాయిలో తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శబరీష్ మాట్లాడుతూ.. జాతర సమయంలో ట్రాఫిక్ మళ్లిం చేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ట్రాఫిక్ ని యంత్రణకు పోలిస్ అధికారులు, సిబ్బందిని నియమిం చామని అన్నారు. మరమ్మతులకు గురయ్యే పాత వాహ నాలను తొలగించి ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మహా జాతరలో వినూత్న పద్ధతిలో ట్రాఫిక్ నియంత్రణ చేయనట్లు తెలిపారు. ప్రతి రెండు కిలోమీటర్ల దూరం ఒక యూనిట్‌గా విభజించి 10మంది కానిస్టేబుల్స్ ని ఇద్దరు ఎస్ఐ స్థాయి అధికారులను నియమించినట్లు తె లిపారు. పార్కింగ్ స్థలాలను సులువుగా గుర్తించడం కోసం జాతరకు వచ్చే సందర్శకులకు ఇబ్బందులు తలెత్తకుండా స్థానిక గ్రామాల పేర్లతో పాటు పార్కింగ్ స్థలాలకు ప్రత్యేక గుర్తింపు ఉన్న సింబల్ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మేడారం జాతరకు వచ్చే దారులను బయటకు వెళ్లే దారు లను గుర్తించేందుకు రూట్ మ్యాప్‌లను వివిధ నిర్దేశిత ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానించి పర్యవేక్షణ చేయనున్నట్లు చెపారు. ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం, ఫింగర్ ప్రింట్ బ్యూరో వంటి అధునాతన టెక్నాలజీని ఉపయోగించి నేరాలను అరికట్టేం దుకు అన్ని చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. సందర్శకులు ప్రశాంతంగా వచ్చి వనదేవతలను దర్శించుకుని ఎవరి ఇండ్లకు వారు వెళ్ళవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆర్ సదానందం, డీఎస్పీ రవీందర్, ఎస్పీ సబ్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్, పస్రా సీఐ శంకర్ స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





అమ్మాయిలను రక్షిస్తే.. అమ్మను గౌరవించినట్లే

ట్రైబల్ వెల్ఫేర్ సెక్రెటరీ డాక్టర్ ఏ శరత్

నవతెలంగాణ- తాడ్వాయి

అమ్మాయిలను రక్షిస్తే, అమ్మను గౌరవించినట్లే అని ట్రైబల్ వెల్ఫేర్ సెక్రటరీ డాక్టర్ ఏ శరత్ అన్నారు. మంగళవారం మేడారంలో మహిళా అభివృద్ధి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ అధికారి పి ప్రేమలత ఆధ్వర్యంలో ట్రైబల్ వెల్ఫేర్ డైరెక్టర్ నరసింహారెడ్డి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐటీడీఏ పీవో అంకిత్ జిల్లా ఎస్పీ శబరీష్ అధికారులతో కలిసి జాతీయ బాలికల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంత బాలికలని రక్షిద్దాం, చదివిద్దాం- బేటి బచావో, బేటి పడావో పోస్టర్లను, స్టిక్కర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ట్రైబల్ వెల్ఫేర్ సెక్రటరీ శరత్ మాట్లాడుతూ బాలికలను సంరక్షించడం మన ప్రాథమిక బాధ్యత అన్నాడు. ప్రతి అధికారి బాలికల సంరక్షణకు కృషి చేయాలని అన్నారు. బాలికల సంరక్షణకు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలను చేపడుతున్న అధికారులను ప్రశంసించారు. జిల్లావ్యాప్తంగా ప్రజలకు బాలల హక్కుల సంరక్షణపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు రేఖ సిబ్బందితోపాటు జిల్లా సంక్షేమ అధికారి పి ప్రేమలత, జిల్లా బాలల పరిరక్షణ అధికారి జి ఓంకార్, సఖి సిబ్బంది కిరణ్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

'వీరాస్వామి కుటుంబాన్ని ఆదుకోవాలి'

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి

నవతెలంగాణ -తాడ్వాయి



మండలంలోని లింగాల గ్రామానికి చెందిన ఊకే వీరస్వామి ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడని, బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. మంగళ వారం మండలంలోని లింగాల బంధాల ఏజెన్సీలో పర్యటించి వీరస్వామి కు టుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా తుమ్మల వెంకటరెడ్డి మాట్లా డుతూ... గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన పోడు భూమికి పట్టా ఉన్నది కానీ, అతనికి రైతు బీమా లేదని పేర్కొన్నారు. ఇప్పుడు వచ్చిన నూతన ప్రభుత్వం వీరస్వామి కుటుంబానికి రైతు బీమా వర్తింపజేసి ఆర్థికంగా ఆదుకోవాలని అన్నారు. ఖరీఫ్ సీజన్‌లో పంట దిగుబడి సరిగా రాలేదని మనస్థాపం చెందాడని అన్నారు. వీరస్వామి పిల్లలకు ఉన్నత విద్య అందించి వారి కుటుం బంలో ప్రభుత్వ ఉద్యోగం కల్పించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొంది రాజేష్, దుగ్గి చిరంజీవి, ఊకె ప్రభాకర్, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-ఏటూరునాగారం

మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం ఆకులవారిఘణపురంలో చోటుచేసుకుంది. ఎస్సై గుర్రం కృష్ణప్రసాద్ కథనం ప్రకారం ఆకులవారి ఘణపురానికి చెందిన జగన్నాథం హరిబాబు(38) భార్య భాగ్యలక్ష్మితో కలిసి స్థానిక ఐటీఐ కళాశాల సమీపంలో నివాసం ఉంటున్నాడు. వీరికి ఇద్దరు పిల్లలు. బతుకు దెరువు కోసం ఆకులవారి ఘణపురం క్రాస్‌రోడ్డు ప్రధాన రోడ్డు వద్ద కూల్‌డ్రింక్ షాపు డబ్బా పెట్టి జీవనం సాగిస్తున్నాడు. వారికి చెందిన స్థలాన్ని విక్రయించగా వచ్చిన డబ్బులతో హరిబాబు నిత్యం మద్యం తాడేవాడు. దీంతో భార్య భాగ్యలక్ష్మి మద్యం తాగొద్దని వారించగా మనోవేదనకు గురై సోమవారం రాత్రి ఇంటి నుంచి వెళ్లిపోయాడు. మంగళవారం ఉదయం వరకు హరిబాబు రాకపోవడంతో చుట్టూ పక్కల ఆరా తీయగా ఆచూకి లభించలేదు. భాగ్యలక్ష్మి కుమారుడు భువన్‌కుమార్ పేపర్ వేస్తూ వారి షాపువద్దకు వెళ్లే సరికి తన తండ్రి హరిబాబు ఉరివేసుకొని విగత జీవిగా పడి ఉన్నాడు. తన తల్లికి సమాచారం ఇవ్వగా వచ్చి చూసే సరికి మృతిచెంది ఉన్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. భార్య భాగ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కృష్ణప్రసాద తెలిపారు.

యువ కవి ధారా శ్రీకాంత్‌కు సన్మానం

నవతెలంగాణ -తాడ్వాయి



ములుగు జిల్లా తాడ్వాయి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన యువ కవి ధారా శ్రీకాంత్‌ను హైదరాబాద్ నాచారంలో జరిగిన ప్రముఖ జాతీయ సోషల్ మీడియా గ్రూప్ కవి సాయంత్రం ఐదవ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం లో ప్రముఖ కవి జయరాజ్, మౌనశ్రీ, మాలిక్ గ్రూప్ అడ్మిన్ ముఖ్యర సంపత్ జ్ఞాపిక అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రముఖ కవి జయరాజ్ మాట్లాడుతూ.. ఏజెన్సీ మట్టి మాణిక్యం ధారా శ్రీకాంత్ అని ప్రశంసించారు. ఏజెన్సీలో ఎన్నో కవితలు రాసారని, సమాజాన్ని జాగృతి పరిచే విధంగా కృషి చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సినీ గేయ రచయిత మౌనశ్రీ, మాలిక్ గ్రూప్ అడ్మిన్ ముఖ్యర సంపత్ కుమార్, తమిళనాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కవులు, కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత గ్రామంగా పస్రా అభివృద్ధి

- గ్రామపంచాయతీ కార్యదర్శి శరత్‌బాబు

నవతెలంగాణ-గోవిందరావుపేట



ప్లాస్టిక్ రహిత గ్రామంగా పస్రాను అభివృద్ధి చేసుకుందామని పంచాయతీ కార్యదర్శి పూణేం శరత్ బాబు అన్నారు. మంగళవారం పంచాయితీ పరిధి అన్ని దుకాణ సముదాయాలను పరిశీలించారు. ప్లాస్టిక్ ను వినియోగిం చవద్దని యజమానులకు సూచించారు. ఈ సందర్భంగా కార్యదర్శి శరత్ బాబు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణ కాలుష్యం అవుతుందని అన్నారు. భవిష్యత్ తరాల అభివృద్ధి జీవన ప్రమాణం ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని అన్నారు. భవిష్యత్తు అంధకారం కాకుండా ఉండేందుకు ప్లాస్టిక్‌ను నివారించే కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలని సూచించారు. వ్యాపార సముదాయాలలో ప్లాస్టిక్‌ను వినియోగించవద్దని వ్యాపారులకు గ్రామపంచాయతీ తరపున నోటీసులు జారీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి పూనెం శరత్ బాబు, బిల్ కలెక్టర్ కుమార్, జూనియర్ అసిస్టెంట్లు అంజుమ్, శ్వేత, సంపత్ పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తను కాపాడుకుంటా : ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-చిట్యాల

పదేండ్లుగా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల పథకాలు అర్హత గల ప్రతి కార్యకర్తకు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యకర్తలు సమన్వయంతో పార్టీ అభివృద్ధి కోసం పని చేయాలన్నారు. ప్రజల సమస్యలను అధికారులు, తమ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించాలని అన్నారు. అవినీతి అక్రమాలకు పాల్పడకుండా పార్టీ కోసం పనిచేయాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యేను సన్మానించారు. పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ అలియాస్(ఐతు), రాష్ట్ర నాయకులు రామ్ నర్సింహారెడ్డి, జిల్లా నాయకులు అప్పం కిషన్, దెబ్బేట రమేష్, మూలశంకర్ గౌడ్, దొడ్డికిష్టయ్య, ఎంపీటీసీ దబ్బెట అనిల్ మధు వంశీకష్ణ బుర్ర శ్రీనివాస్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీలు ఓరం సమ్మయ్య, సాయిలు, కొమురయ్య, బి రవి తదితరులు పాల్గొన్నారు.







గ్రామాల అభివృద్దే లక్ష్యం

గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం మండలంలోని కొత్తపేట గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం కింద రూ.20 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ బిల్డింగును ప్రారంభించి ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానని అన్నారు సర్పంచ్ గజ్జి రవి, డీపీఓ ఆశాలత, పీఆర్ ఈఈ దిలీప్, జెడ్పీటీసీ గొర్రె సాగర్ మండల ప్రెసిడెంట్ గూట్ల తిరుపతి, సర్పంచ్ ల ఫోరం మండల ప్రెసిడెంట్ కామిడి రత్నాకర్ రెడ్డి, గ్రామ సెక్రటరీ అనిత తదితరులు పాల్గొన్నారు.

విజయమే లక్ష్యంగా పనిచేయాలి

టేకుమట్ల : రానున్న పార్లమెంటు ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కార్యకర్తలు అందరూ సైనికుల్లా పనిచేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం మండలంలోని ఆసి రెడ్డి పల్లి గ్రామ ఫంక్షన్ హాల్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నిటిని ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వ పథకాలు గ్రామాల్లోని ప్రతి పేదవాడికి అందేలా కార్యకర్తలు చూడాలన్నారు. భూపాలపల్లి నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా పని చేస్తున్నట్టు తెలిపారు. ప్రజా సమస్యలు పరిష్కారమయ్యేలా పనిచేయాలని సూచించారు. పార్టీ రాష్ట్ర నాయకులు గాజర్ల ఐతు, కట్టంగూరి రాంనరసింహారెడ్డి, జిల్లా కార్యదర్శి చైనాల రవీందర్, జిల్లా నాయకుడు అప్పం కిషన్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్, మండల అధ్యక్షుడు నూనేటి రమేష్, మాజీ జెడ్పీటీసీలు ఓరం సమ్మయ్య, కాట్రేవుల సాయిలు, మండల నాయకులు కృష్ణారెడ్డి, దాసరపు సదానందం, తోట గట్టయ్య మోతే రాజమౌళి, కుమార్, చింతలపల్లి స్వామి రావు, కత్తి సంపత్, నామని రాజేందర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



గుడి నిర్మాణంపై రాజకీయం సరికాదు

- భూపాలపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణిసిద్ధు

నవతెలంగాణ భూపాలపల్లి

జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పరిధి మంజూరునగర్‌లో నిర్మిస్తున్న శ్రీ కలియుగ వెంక టేశ్వర స్వామి గుడి నిర్మాణంపై భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు రాజకీయం చేయడం సరికాదని భూపాలపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సిగ్గం వెంకటరాణిసిద్ధు అన్నారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. శ్రీ కలియుగ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణాన్ని రూ. 14 కోట్ల అంచనాతో ప్రారంభించామని, ఇప్పటి వరకు ఖర్చు చేసింది రూ.7.80 కోట్లు మాత్రమే అన్నారు. వీటిలో స్వచ్ఛందంగా చందాల రూపంలో దాతల నుండి వచ్చినవి రూ.97లక్షలు, డీ డీఎంఎఫ్టి నుండి రూ.1.50 కోట్లు మాత్రమే అన్నారు. మిగతా రూ. 5.33 కోట్లు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సొంతంగా ఖర్చు చేశాడన్నారు. గుడి నిర్మాణం పూర్తి కావాలంటే మరో రూ.6 కోట్ల నుంచి రూ.7 కోట్లు ఖర్చు అవుతందని అన్నారు. కాగా జీఎంఆర్ఎం పేరు మీద ఆలయాన్ని రిజిస్ట్రేషన్ చేయించాడని ప్రస్తుత ఎమ్మెల్యే మాట్లాడడం బాధాకరమని అన్నారు. ఆలయ నిర్మాణం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ట్రస్ట్ పేరుతో రిజిస్ట్రేషన్ చేయించారని అన్నారు. గండ్ర వెంకటరమణ రెడ్డిపై నిరాధారమైన ఆరోపణ చేయడం సరైనది కాదన్నారు. జిల్లా కేంద్రంలోని 268 సర్వే నెంబర్లు 27 గుంటల భూమిని ఓ రౌడీ షీటర్ నాగవేల్లి రాజలింగమూర్తి కబ్జా చేస్తే సీజ్ చేశారని అన్నారు. నేడు రాజలింగమూర్తి ప్రభుత్వ అండదండలతో కబ్జా చేసిన భూమిలో యథేచ్ఛగా సొంత కార్యకలాపాలను కొనసాగిస్తున్నారని ఆరోపించారు. అధికారంలో ఉన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, సంబంధిత అధికారులు ఎందుకు సీజ్ చేయడం లేదో చెప్పాలన్నారు. ఇప్పటికైనా రాజలింగమూర్తిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్ధన్, ఎంపీపీ ముందల లావణ్య విద్యాసాగర్ రెడ్డి, భూపాలపల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, బీఆర్ఎస్ కౌన్సిలర్లు బద్ది సమ్మయ్య, ఎడ్ల మౌనిక శ్రీనివాస్, మంగళపల్లి తిరుపతి, ఆకుదారి మమతారాయమల్లు, ముంజంపల్లి మురళీధర్, నాయకులు కరాటే శ్రీనివాస్, దిలీప్, బాలరాజ్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అవగాహన

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవ్‌పూర్ లో మంగళవారం ప్రజలకు సైబర్ నేరాల పట్ల స్థానిక ఎస్ఐ కొట్టే ప్రసాద్ అవగాహన కల్పించారు. గుర్తుతెలియని ఫోన్ కాల్స్‌కి స్పందించవద్దని, ఓటీపీలు ఎవరితో చెప్పవద్దని అన్నారు. ఒకవేళ ఎవరైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930కు కాల్ చేయాలని తెలిపారు. ఆటో డ్రైవర్లకు కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు, ఆటో డ్రైవర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజా స్పందనను జీర్ణించుకోని బీజేపీ : కాంగ్రెస్

- యూత్ కాంగ్రెస్

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనసరి సూర్య

నవతెలంగాణ - ములుగు

రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ యాత్రకు ప్రజల నుండి వచ్చిన స్పందన చూసి బీజేపీ నేతలు తట్టుకోలేకపోతున్నారని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనసరి సూర్య అన్నారు. మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో సూర్య మాట్లాడారు. అస్సాంలోని సొనిత్‌పూర్ జిల్లాలో రాహుల్ గాంధీ పై బీజేపీ నాయకులు గుండాయిజం చేయడం అప్రజాస్వామికం అన్నారు. మతం మత్తు లో బీజేపీ నాయకులు విధ్వంసం సృష్టిస్తున్నట్టు ఆరోపించారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చి ప్రధాని అయిన మోడీ పదేండ్ల నుండి ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో తెలపాలన్నారు. పెట్రోలు, డీజిల్, నిత్యావసరాల ధరలు పెంచడంతోపాటు జీఎస్టీతో సామాన్యుడి నడ్డి విరిచిందని విమర్శించారు. బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే దాడికి కారకులైన వారిపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేదంటే దేశవ్యాప్తగా న్యాయ పోరాటాలు చేపడ తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు నియోజక వర్గ కో ఆర్డినేటర్ గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, మండల అధ్యక్షులు చాంద్ పాష, ఎంపీటీసీ మావూరపు తిరుపతి రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట నల్లెల భరత్, యూత్ జిల్లా జనరల్ సెక్రెటరీ రేవంత్ యాదవ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి మారం సుమన్ రెడ్డి, నియోజక వర్గ అధికార ప్రతినిధి అంగోత్ వంశీ కృష్ణ, పట్టణ అధికార ప్రతినిధి గుంటోజు నిరంజన చారి, యూత్ జిల్లా కోషాదికారి అన్వేష్, మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ రాజు, తదితరులు పాల్గొన్నారు.



రక్తహీనతకు చెక్...

- ఎనిమియా ముక్త్ తెలంగాణ'కు శ్రీకారం
- నేటి నుండి బడులు, కళాశాలల్లో స్క్రీనింగ్
- జిల్లాలో 38,392 మందికి రక్త పరీక్షలు
- సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్

నవతెలంగాణ-భూపాలపల్లి

రక్తహీనతతో విద్యార్థులు అనేక రుగ్మతలకు గురవుతున్నారు. దీంతో చదువుపై దృష్టి సారించడం లేదు. తరచూ అనారోగ్యం బారిన పడుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కౌమారదశలో ఉండే బాలబాలికలు భవిష్యత్తులో అనేక రోగాల బారిన పడుతున్నారు. రక్తహీనతకు చెక్‌పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం 'ఎనిమియా ముక్త్ భారత్' కార్యక్రమాన్ని ప్రారంభించనుండగా రాష్ట్ర ప్రభుత్వం 'ఎనిమియా ముక్త్ తెలంగాణ'కు శ్రీకారం చుట్టనుంది. నేడు ఈ కార్యక్రమాన్ని లాంఛ నంగా ప్రారంభించనున్నారు. ఇప్పటికే కార్యక్రమ నిర్వహణకు సంబంధించి అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. వైద్య పరీక్షల ద్వారా విద్యార్థుల్లో రక్తస్థాయి ఏ విధంగా ఉంద నేది తెలియడంతోపాటు రక్తహీనతతో బాధఎడుతున్న వారికి అవసరమైన చికిత్స అందించేందుకు దోహద పడుతుంది. తద్వారా వారికి వచ్చే వ్యాధులను ప్రారంభ దశలోనే కట్టడి చేసే అవకాశం ఉంది


జిల్లాలో 5 ప్రభుత్వ జూనియర్ కళాశాలలతో పాటు 102 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ, ఆదర్శ పాఠశాలలు, పాలిటెక్నిక్, పారామెడికల్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు రక్త నిర్ధారణ పరీక్షలు చేయనున్నారు. 8వ తరగతి నుంచి ఇంటర్మీడియెట్ స్థాయి విద్యార్థులు జిల్లాలో 10,800 ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీరందరికి ఆయా పాఠశాలలు, కళాశాలల్లోనే రక్త పరీక్షలు నిర్వహించనున్నారు. రోజుకు 100మంది చొప్పున పరీక్షలు నిర్వహించేలా కార్యాచరణ రూపొందించారు. విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించడం కోసం వైద్యారోగ్యశాఖ ఏర్పాట్లు పూర్తి చేసింది. ఇందుకు నాలుగు బృందాలను నియమించారు. ఒక్కో బృందంలో ఇద్దరు మెడికల్ ఆఫీసర్లు, ఫార్మాసిస్ట్, ఏఎన్ఎంతో పాటు డ్రైవర్ ను నియమించారు. వీరి కోసం ప్రత్యేక వాహనాలను సైతం ఏర్పాటు చేశారు. రోజుకు 100 చొప్పున వైద్య పరీక్షలు పాఠశాలల్లోనే నిర్వహిస్తారు. డిజిటల్ హిమోగ్లోబిన్ మిషన్ ద్వారా శరీరంలో హిమోగ్లోబిన్ శాతాన్ని నిర్ధారిస్తారు. 8 శాతం కంటే తక్కువగా ఉంటే రక్తహీనత ఉన్నట్లుగా నమోదు చేసు కుంటారు. వీరికి ఐరన్, పోలిక్ యాసిడ్ మాత్రల ను ఉచితంగా అందిస్తారు. 7శాతం కంటే తక్కువగా ఉంటే తక్కువ శాతం(మోడ్), ఆరు కంటే తక్కువగా ఉంటే తీవ్రంగా ఉన్నట్లుగా నిర్ధారిస్తారు. వీరిని ఆస్పత్రికి తరలించి రక్తం ఎక్కిస్తారు. వివిధ రకాల వైద్య పరీక్షలు చేసి రక్తం తక్కువగా ఉండటానికి గల కారణాలను తెలుసుకుంటారు. ఏవైనా వ్యాధులు ఉన్నాయా అని కూడా రక్తపరీక్షల ద్వారా నిర్ధారించనున్నారు. క్యాన్సర్, రక్తహీనత, తలసేమియా, బ్లడ్ క్యాన్సర్, సికిల్సెల్ వంటి తదితర వ్యాధులుంటే మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు చర్యలు చేపడుతారు. కాగా జిల్లాలో చాలామంది రక్తహీనతతో బాధపడుతున్నారు. గిరిజనుల్లో ఈ సమస్య అధికంగా ఉన్న ట్లు వైద్యాధికారులు చెబుతున్నారు. గర్భిణులు ప్రసవ సమయంలో రక్తం తక్కువగా ఉండటం తో కొంతమంది మత్యువాత పడుతున్న సంప టనలు కూడా చోటు చేసుకున్నాయి. ఈ సమస్యను ప్రారంభ దశలోనే తెలుసుకుని తగు చికిత్స అందిస్తే కౌమారవయస్సులో తలెత్తే ఇబ్బందులు. అధిగమించేందుకు దోహదపడుతుంది.



సద్వినియోగం చేసుకోవాలి

విద్యార్థులు రక్త పరీక్షలు చేసుకునేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలి. తల్లిదం డ్రులు ఎలాంటి అపోహలకు గురికాకుండా పరీక్షలు చేయించాలి. నేటి నుండి ఈ కార్యక్రమాన్ని పాఠశాలలు, కళాశాలల్లో ప్రారంభించడం జరుగుతుంది. రోజుకు వంది మంది చొప్పున వైద్య పరీక్షలు నిర్వ హిస్తాం. జిల్లా వ్యాప్తంగా 4 బం దాలను ఏర్పాటు చేశాం. రక్తహీనత ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి తగిన వైద్యం అందించేలా చర్యలు చేపడతాం. దీంతో వారు చదువుపై దష్టి సారించే అవకాశం ఉంటుంది. ఈ కార్యక్రమాన్ని సద్వినియో గం చేసుకోవాలి.

-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ మధుసూదన్



తెలంగాణకు పెట్టుబడులు తీసుకురావడం శుభసూచకం

నవతెలంగాణ -మహాముత్తారం

దావోస్ పర్యటన ముగించుకొని రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువచ్చిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమలు, వాణిజ్య, శాసన సభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకి ఎస్సి, ఎస్టి, బీసి సంఘాల తరుపున శుభాకాంక్షలు తెలిపారు. శ్రీధర్ బాబు ఐటీ మంత్రిగా రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తీసుక రావడం యావత్ తెలంగాణ ప్రజలకు శుభ సూచికం అని కొనియాడారు. దీనిలో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గా గోమాస సచిన్ ప్రేమ నందంని కాంగ్రెస్ పార్టీ తరుపున



బరిలో ఉంచాలని విజ్ఞప్తి చేసారు. సచిన్ ప్రేమ నందం నిస్వార్థంగా పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో అనేక సేవ కార్యక్రమాలు చేస్తూ అందరికి ఆదర్శంగా నిలిస్తున్నారు. నేతకాని ఓటు బ్యాంక్ అధికంగా ఉన్న ఈ పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో సచిన్ గోమాసే ప్రేమనందం ఎంపీ టికెట్ కేటాయిస్తే భారీ మెజారిటీ తో గెలిపించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంపుల రామయ్య,మాజీ సర్పంచ్ తాటి లచ్చయ్య ఆలోతు రూబిన్, రామ్ చందర్, రవీందర్, జవర్ లాల్, గంధం రాజు తదితరులు పాల్గొన్నారు.

గండ్ర జ్యోతి పాదయాత్రకు హాజరైన నాయకులు

నవతెలంగాణ-గణపురం



భూపాలపల్లి మంజూరు నగర్‌లో నిర్మించిన శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రతిష్ట అనం తరం శ్రీ తిరుమల తిరుపతి వెంకన్న సన్నిధికి కాలి నడకన వస్తానని మొక్కుకున్న వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ బీఆర్ఎస్ భూపాలపల్లి జిలా అధ్యక్షురాలు గండ్ర జ్యోతిరమణారెడ్డి చేస్తున్న పాదయాత్ర మంగళవారం నాల్గవ రోజు కొనసాగింది. ఈ నెల 20తేదీన భూపాలపల్లి నుంచి ప్రారంభమైన పాదయాత్ర 4వ రోజు వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చేరుకోగా గణపురం మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, గణపురం, చెల్పూర్ సర్పంచులు నారగాని దేవేందర్‌గౌడ్, నడిపల్లి మధుసూదన్‌రావు, సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, ఉప సర్పంచ్ పోతర్ల అశోక్ హాజరై ఘన స్వాగతం పలికారు. యూత్ అధ్యక్షుడు మోత్కూరి పవన్, మండల ఉపాధ్యక్షుడు బోయిని సాంబయ్య,సోషల్ మీడియా నియోజకవర్గ ఇంచార్జి వీసం భరత్ కుమార్ రెడ్డి, చీటీ కృష్ణ, సుధాకర్,గ్రామ శాఖ అధ్యక్షుడు వైనాల వెంకటేష్, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

'25 లోపు ఆన్లైన్‌లో అప్‌లోడ్ చేయాలి'

నవతెలంగాణ -మహాముత్తారం



2023లో అన్ని శాఖల ద్వారా గ్రామాల్లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు ఏ శాఖలో ఎన్ని నిధులు ఖర్చయ్యాయయి తదితర వివరాలు 25వ తేదీ లోపు ఆన్లైన్ లో అప్ లోడ్ చేయాలని ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు అన్నారు. మంగళ వారం మహాముత్తారం మండల పంచాయతీ కార్యదర్శులకు పంచాయత్ డెవల ప్మెంట్ ఇండెక్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ డి. శ్రీనివాస్, ఎంపీ ఓ యం శ్రీనివాస్ రావు, ఏవో కే సతీష్ కుమార్, మండల వైద్యాధికారి డాక్టర్ సందీప్ , మండల వెటర్నరీ డాక్టర్ అభిషేక్, ఐసిడియస్ సూపర్వైజర్లు మమత, భాగ్యలక్ష్మి, ఏపిఓ మోరె కుమారస్వామి మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆర్టీఐ కాటారం సబ్ డివిజన్ ఇన్‌చార్జిగా కుమార్‌యాదవ్

నవతెలంగాణ-మల్హర్‌రావు



సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక కాటారం సబ్ డివిజన్ మహాదేవపూర్, మల్హర్, కాటారం,మహాముత్తారం, పలిమెల ఐదు మండలాల ఇన్‌చార్జిగా మల్హర్ మండలంలోని తాడిచెర్ల గ్రామానికి చెందిన చింతల కుమార్ యాదవ్ ను నియమించినట్లు సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసి, నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడారు. సమాచార హక్కు చట్టం బలోపేతం చేయడంలో భాగంగా సమాచార హక్కు చట్ట ఉద్యమకారునిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అవినీతి నిర్మూలన, పాలన పారదర్శకత పెంచడానికి ఈ చట్టం దోహద పడుతుందన్నారు. తనను కాటారం సబ్ డివిజన్ ఇన్‌చార్జిగా నియమించిన జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు గౌడ్‌కు కుమార్ యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమాచార హక్కు చట్టాన్ని బలోపేతం చేస్తానని అన్నారు.

ఇప్పులపల్లి యాదవ సంఘం కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మల్హర్‌రావు



భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా అఖిల భారత యాదవ మహాసభ కమిటీలు ఇటీవల రద్దైన విషయం విదితమే. ఈ క్రమంలో సోమవారం మండలంలోని ఇప్పులపల్లి అఖిల బారత యాదవ మహాసభ గ్రామ కమిటీని నియమించినట్లు హడక్ కమిటీ సభ్యులు యాధండ్ల రామన్న యాదవ్, బోయిని రాజయ్య యాదవ్, కోడారి చిన మల్లయ్య యాదవ్,బొంతల రాజు యాదవ్ తెలిపారు.అధ్యక్షుడుగా కోడారి మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా పోచంపల్లి రవి యాదవ్, ఉపాధ్యక్షుడుగా దుండ్ర చిన ఓదెలు యాదవ్, సహాయ కార్యదర్శిగా కొడపర్తి రమేష్ యాదవ్, కోశాధికారిగా బండి మల్లేష్ యాదవ్, సలహారులుగా పోచంపల్లి కత్తెర సాల యాదవ్,కోడారి చిన మెల్లయ్య యాదవ్,పోచంపల్లి వెంకన్న యాదవ్, కోడారి బాపు యాదవ్,కార్యవర్గ సభ్యులుగా అక్కల బాపు యాదవ్,పోచంపల్లి మల్లయ్య, ఓదెలు యాదవ్, కట్టయ్య, గంట రాజయ్య యాదవ్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరి స్వామి యాదవ్,గడ్డం చంద్రయ్య యాదవ్,అబ్బనవెన ఐలయ్య యాదవ్, మొగిలి రాజ్ కుమార్ యాదవ్, సిద్ది లింగమూర్తి పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని ఇషిపేట పెద్దవాగు నుండి అధికారుల నుండి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను మంగళవారం పట్టుకున్నట్లు ఎస్సై మాధవ్‌గౌడ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివ రాల ప్రకారం వాగొడ్డు పల్లె గ్రామానికి చెందిన దివిటీల మహేష్ ట్రాక్టర్ లో ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్నాడు. పక్కా సమాచారం మేరకు అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



ఘనంగా ఉర్సు ఉత్సవాలు

పాల్గొన్న శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీను బాబు

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ ఉమ్మడి మండలం పంకెన గ్రామంలో సందల్ - ఉర్స్ ఉత్సవాలు సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా శ్రీపాద ట్రస్ట్ చైర్మెన్ దుద్దిళ్ల శ్రీనుబాబు పాల్గొని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది : శీనుబాబు

నవతెలంగాణ -మహాముత్తారం

మహాముత్తారం మండలం యామాన్‌పల్లి గ్రామానికి చెందిన కొండగోర్ల అంకమ్మ అనారోగ్యంతో బాధపడుతూ భూపాలపల్లిలోని సురక్ష హాస్పిటల్ చేరి చికిత్సపొందుతోంది. మంగళవారం శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీనుబాబు ఆమెను పరామర్శించారు. డాక్టర్లను అడిగి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. ఆపదలో కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, బాధి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

జిల్లా గ్రంథాలయంలో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు కృషి

అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి శ్రీజ

నవతెలంగాణ - ములుగు

జిల్లా గ్రంథాలయంలో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి శ్రీజ తెలిపారు. జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో అదనపు కలెక్టర్ పి శ్రీజ అధ్యక్షతన మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయంలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసే దిశగా ప్రణాళికలు జరుగుతున్నాయని అన్నారు. ముఖ్యంగా పాఠకులకు టాయిలెట్స్ మరుగుదొడ్లు, సౌకర్యం త్వరలోనే అందుబాటులోకి వస్తుందని అన్నారు. అదనంగా పాఠ్యపుస్తకాలను కొనుగోలు చేస్తామని, జిల్లా గ్రంథాలయం చుట్టూ ఇనుప ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని గ్రంథాలయ అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఎనిమిది గ్రంథాలయాలో మౌలిక సదుపాయాల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గ్రంథాలయాల సమస్యల పరిష్కారానికి వచ్చే ఆర్థిక సంవత్సరానికి రూ.కోటి9లక్షల బడ్జెట్ ప్రతిపాదించినట్టు గ్రంథాలయ ఇన్‌చార్జి అలివేలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య బద్దం సుదర్శన్ రెడ్డి, శంకర్ , ఇతర అధికారులు పాల్గొన్నారు.



బాలికలకు అవగాహనా సదస్సు

నవతెలంగాణ-గోవిందరావుపేట

బాలికలు 'రుతుచక్ర సమయంలో ఎదుర్కొంటున్న-సమస్యలు వాటి పరిష్కారం' అనే అంశంపై మంగళవారం మండలంలోని పసర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం ములుగు జిల్లా వారు మాట్లాడుతూ బాలికలు రుతుచక్ర సమయంలో ఎదుర్కొంటున్న



సమస్యలు వాటి పరిష్కారానికి బాలల పరిరక్షణ విభాగం వారు సూచనలు చేశారు. బాలికలు పండ్లు, చేపలు, ఆకుకూరలు, పల్లి పట్టీలు బీట్రూట్ వంటి పౌష్టిక ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి సంజీవ, చైల్డ్ హెల్ప్ లైన్ నుండి నాగమణి, కేస్ వర్కర్ కళావతి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యానికి అనుగుణంగా పని చేయాలి

సింగరేణి సీఎండి ఎన్ బలరాంనాయక్

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

సింగరేణి యాజమాన్యం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా ఉద్యోగు లందరూ సమిష్టిగా కృషి చేయాలని సంస్థ సిఎండి ఎన్ బలరాం నాయక్ అన్నారు. మంగళవారం భూపాలపల్లి పర్యటనకు విచ్చేసిన ఆయన ముందుగా సింగరేణి ఏరియా ఆసుపత్రిని డైరెక్టర్ ఎన్ వి కె శ్రీనివాస్(ఆపరేషన్స్), ఏరియా జిఎం బళ్లారి శ్రీనివాసరావుతో కలిసి సందర్శించి రోగులతో వైద్యం అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏరియా ఆస్పత్రి డివైసీఎంఓ డాక్టర్ పద్మజాతో మాట్లాడుతూ వైద్య నిమిత్తం వచ్చే ఉద్యోగులను క్షుణ్ణంగా పరిశీలించి వైద్యం అందించాలని, అవసరమైతే మెరుగైన వైద్య సేవల కోసం ఉన్నత వైద్య శాలకు పంపాలని సూచించారు. అనంతరం కేటికే ఓసీ-2, 3 ఉపరితల గను లను సందర్శించి ఉద్యోగులకు, అధికారులకు లక్ష్య చేధనకు దిశా నిర్దేశం చేశారు.



ఈ కార్యక్రమంలో ఆయన వెంట వి రాజశేఖర్ ఏజీఎం (ఈఅండ్ఎం), ఎస్ వి రావు(పిఓ కేటికే ఓసి-3), టి వెంకట్రాంరెడ్డి(పిఓ కేటికే ఓసీపీ-2) తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి

నవతెలంగాణ - ములుగు

భారతరత్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా మంగళవారం జిల్లా విద్యా శాఖ కార్యాలయంలో కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. సుభాష్ చంద్రబోస్ జీవితం నేటి యువతకు ఆదర్శనీయం అన్నారు. సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు అర్షం రాజు, గుల్లపల్లి సాంబయ్య, జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, డిసిఈబి సహాయ కార్యదర్శి విక్రమ్ రాజ్, కార్యాలయ సిబ్బంది కిరణ్, నరేష్, రమేష్ , తిరుపతి, శ్రీను, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

మహాదేవపూర్ : మహాదేవపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రమేష్ ఆధ్వర్యంలో నేతాజీ 127వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నేతాజీని ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ చంద్రపల్కల ప్రసాద్, అధ్యాపకులు సరిత, సమ్మయ్య, సదాశివ్, సంధ్య, శ్వేత, రమ, లైబ్రేరియన్ విజయ రామారావు, నాగలక్ష్మి, శైలజ పోచయ్య, పిన్నయ్య నాన్ టీచింగ్ స్టాఫ్ లక్ష్మణ్, రాజయ్య, పాల్గన్నారు.

సుభాస్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో...

నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని మహాదేవపూర్ మండల కేంద్రంలో స్థానిక సుభాష్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఆస్పత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి నెహ్రూ క్లబ్ అధ్యక్షులు అన్కారి ప్రభాకర్, వైద్యాధికారి డాక్టర్ సంతోష్ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కాళేశ్వరం దేవస్థానం మాజీ చైర్మన్ వామన్ రావు, నెహ్రూ యూత్ క్లబ్ ప్రధాన కార్యదర్శి జాడి గట్టయ్య, సుభాష్ యూత్ క్లబ్ కన్వీనర్ ఆన్కారి సుధాకర్, కలికోట వరప్రసాద్, తెలంగాణ ఉద్యమ కారుడు డాక్టర్ అయ్యాబొద్దీన్, ప్రియదర్శని యూత్ క్లబ్ అధ్యక్షుడు రఫీయోద్దీన్ జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. పన్నాల కిషన్ రావు, కలికోట దేవేందర్, షంషీర్ నివాళులర్పించారు. అనంతరం ఆసుపత్రిలోని రోగులకు పండ్లను పంపిణీ చేశారు. సుభాష్ యూత్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కేదారి ప్రవీణ్ కుమార్ మాట్లాడారు. చంద్రబోస్ జయంతి సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ చేయడం పట్ల డాక్టర్ సంతోష్ అభినందనలు తెలిపారు. వ్యక్తం చేశారు.

తాడ్వాయి : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వాతంత్ర దినోత్సవ సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ప్రిన్సిపాల్ రాంపాక అవిలయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదట ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లరిపంచారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నాటి స్వాతంత్ర పోరాటంలో సుభాష చంద్రబోస్ కీలకపాత్ర పోషించాడని అన్నారు. కిషన్, ఎం శ్వేత, బిక్షం, జి రాజకుమార్, రాజు, అశోకు, శ్రీలత, లైబ్రేరియన్ రాముల నాయక్ అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తతోనే ప్రమాదాల నివారణ

జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం

నవతెలంగాణ - ములుగు

వాహనదారులు అప్రమత్తంగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు అరికట్టవచ్చని, ప్రభుత్వ నిబంధనలు పాటించాలని జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ వాహన యజమానులు, వాహనదారులకు సూచించారు. మంగళవారం ములుగు జిల్లా లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వేములపల్లి రాజు అధ్యక్షతన



శ్రీనివాస్ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ జరుగుతున్న యాక్సిడెంట్లు దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ విధిగా పాటించాలని అన్నారు. ప్రమాదాల నివారణకు పూర్తిస్థాయిలో సహకరించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ లైసెన్స్ కలిగి ఉండాలని, ఎప్పటికప్పుడు పొల్యూషన్ చెక్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యదర్శి రామకృష్ణ, కోశాధికారి షేక్ గౌస్, సభ్యులు రవి, సంతోష్, శ్రీధర్ రెడ్డి, రాజు, భద్రయ్య లక్ష్మణ్, మహేందర్, తిరుపతి, నవీన్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో డ్రైవర్లు పాల్గొన్నారు.



క్రీడాకారులకు జెర్సీలు అందజేత

నవతెలంగాణ-మహాదేవపూర్

ఐటీ పరిశ్రమల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో మహాదేవపూర్ మండలం సూరారం కాంగ్రెస్ నాయకుడు మడక ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం సూరారం యువ క్రీడ కారులకు జెర్సీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఒడిటీ లక్ష్మారెడ్డి పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు తులసి మహేష్, గ్రామ నాయకులు, క్రీడాకారులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

బొడిగె శోభకు పలువురి పరామర్శ

నవతెలంగాణ-మహదేవపూర్

చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభ భర్త గాలన్న ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. మంగళవారం వారి స్వగ్రామం సైదాపూర్ మండలం వెంకటేశ్వర పల్లెలో వారి కుటుంబాన్ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పెద్దపల్లిమంథని నియోజకవర్గం టిఆర్ఎస్ ఇన్చార్జి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ , మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగు స్థాని స్థానిక నాయకులు పరామర్శించి, గాలన్న మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు.



నేడు ఎమ్మెల్యే జీఎస్ఆర్ రాక

నవతెలంగాణ-గణపవరం

నేడు గణపురం మండలం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలసమావేశం చెల్పూర్ లక్ష్యం జయచంద్ర గార్డెన్ లో జరగనుందని ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా గండ్ర సత్యనారాయణ రావు హాజరుకానున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రేపాక రాజేందర్ తెలిపారు. ఈ సమావేశం ఉదయం 10గంటలకు ఉంటుందని కాపురం మండలంలోని అన్ని గ్రామాల గ్రామ కమిటీ అధ్యక్షులు నాయకులు ప్రజాప్రతినిధులు హాజరు కావాలని అన్నారు.





పీఆర్టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శుల నియామకం

నవతెలంగాణ-మహదేవపూర్

పిఆర్‌టియు మహదేవపూర్ ఉమ్మడి పలిమెల మండల అధ్యక్ష కార్యదర్శులను మంగళవారం జిల్లా అధ్యక్షుడు వి బుచ్చి రాములు పెద్ది రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి నియమించారు. అధ్యక్షునిగా నల్ల శ్రీధర్, కార్యదర్శిగా దుస్స చిరంజీవిని నియమించినట్లు అధ్యక్షులు బుచ్చి రాములు పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 317 జీవో, సిపిఎస్ రద్దు చేయాలని, బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతనంగా నియామకమైన అధ్యక్షుడు మాట్లాడుతూ తనకు బాధ్యతలు అప్పగించిన పీఆర్టీయూ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షుడు గాలి రెడ్డి హర్షవర్ధన్ రెడ్డితోపాటు రాష్ట్ర అధ్యక్షుడు ఉమాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణలకు కృతజ్ఞతలు తెలిపారు. వారి నియామకం పట్ల రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రాకేష్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

ఏవైఎస్ మండల అధ్యక్షుడిగా సరిగొమ్ముల రాజేందర్

నవతెలంగాణ-చిట్యాల



ఏవైఎస్ మండల అధ్యక్షుడిగా మండల కేంద్రా రాంనగర్ కాలనీకి చెందిన సరిగోమ్ముల రాజేందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ప్రేమ్‌సాగర్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌లో మండల అంబేద్కర్ యువజన సంఘం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు, జిల్లా సాంస్కృతిక కార్యదర్శి జన్నే యుగంధర్, జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్లు పాల్గొన్నారు. వారి సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. మండల కమిటీ ఉపాధ్యక్షులుగా కట్కూరి శ్రీనివాస్, టేకు రవి, ప్రధాన కార్యదర్శిగా మ్యాదరి సునీల్, సహాయ కార్యదర్శిగా కనుకం తిరుపతి, సాంస్కృతిక కార్యదర్శిగా దాసారపు నరేష్ కోశాధికారిగా గుర్రపు రాజమౌళి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా గురుకుంట్ల కిరణ్ కమిటీ సభ్యులుగా పాముకుంట్ల చందర్, కట్కూరి రాజేందర్, గుర్రం తిరుపతి కుమ్మరి నరేష్, ముత్యాల మొగిలి, పుల్యాల సురేష్, బానోతు రాజునాయక్ తదితరులను ఎన్నుకున్నారు.

29 రోజులుగా మత్యువుతో పోరాడి...

మృతిచెందిన ట్రామర్ కార్తీక్

నవతెలంగాణ -కోల్‌బెల్ట్



భూపాలపల్లి ఏరియా కేటీకే-6 ఇంక్లైన్‌లో ట్రామర్‌గా విధులు నిర్వ హిస్తున్న కెక్కెర్ల కార్తీక్ గౌడ్ (32) 29 రోజులుగా మత్యువుతో పోరాడి మంగళవారం నారాయణ రెడ్డి మల్లారెడ్డి హాస్పిటల్ (హైదరాబాద్) లో తుది శ్వాస విడిచారు. చిన్నతనం నుండే చురుకుగా ఉండే కార్తిక్ సింగరేణిలో కారుణ్య నియామకం ద్వారా తండ్రి ఉద్యోగాన్ని పొందిన నాలుగేళ్ల సర్వీస్ లోనే సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) లో ఫిట్ సెక్రటరీగా పదవీబాధ్యతలు చేపట్టారు. డిసెంబర్ 27, 2023 న జరిగిన సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల ముందు రోజు సాయంత్రం ఒత్తిడికి గురై హైబీపీకి లోనై మెదడులో రక్తనాళాలు చిట్లి స్పహ కోల్పోగా సింగరేణి హాస్పిటల్‌కు తరలించారు. అక్కడనుంచి హైదరాబాద్ లోని నారాయణరెడ్డి మల్లారెడ్డి కార్పొరేట్ హాస్పిటల్‌కు తరలించారు. నాటి నుండి నేటి వరకు మృత్యువుతో పోరాడి తుదిశ్వాస విడిచాడు. కార్తీక్ అంతిమయాత్రలో కార్మిక సంఘాలు, కులమతాలకతీతంగా అందరూ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటర్ నమోదు చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎన్నికలకు జిల్లా లోని పట్టభద్రులు తమ ఓటహక్కును ఫిబ్రవరి 6 లోపు ఫారం 18 (ఆన్లైన్ / ఆఫ్ లైన్) ద్వారా గానీ మండల తహసీల్దార్ కార్యాలయంలోచ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 1నవంబర్ 2020 నాటికి డిగ్రి ఉత్తీర్ణత సాధించిన పట్టభద్రులు ఇందుకు అర్హులన్నారు. గతంలో పట్టభద్ర ఓటర్లు తమ ఓటు నమోదు చేసుకున్నప్పటికి తిరిగి మరల నమోదు చేసుకోవాలని తెలిపారు. పట్టపద్రుల ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకున్న వారి విద్యార్హత సర్టిఫికెట్ల కాపీలు గెజిటెడ్ అధికారిచే ధ్రువీకరించి సమర్పించాలని అన్నారు. జిల్లాలో ఉన్న సుమారు 15000 మంది పట్టభద్రులలో ఇప్పటి వరకు కేవలం 2500 మాత్రమే నమోదు చేసుకున్నారని అన్నారు. ఫిబ్రవరి 6వ తేదీ లోగా అర్హులు ఓటర్ నమోదు చేసుకోవాలని కోరారు. ఫిబ్రవరి 24న డ్రాఫ్ట్ ఓటరు జాబితా రూపకల్పన చేస్తామని, మార్చి 14 లోపు డ్రాఫ్ట్ ఓటరు జాబితా పై అభ్యంతరాల స్వీకరిస్తామని, మార్చి 29 లోపు సదరు అభ్యంతరాలను పరిష్కరించే ఏప్రిల్ 4న తుది ఓటరు జాబితా విడుదల చేస్తామని పేర్కొన్నారు. ఆన్లైన్ అప్లికేషన్స్ http://ceotserms2.telangana.gov.in/mlc/form18.as వెబ్సైట్ ద్వారా నమోదు చేసుకోవాలన్నారు.

టేకుమట్ల : వరంగల్ 'నల్గొండ,ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక కొరకు 01/11/2020 లోపు డిగ్రీ పాసైన మండలంలోని యువత వచ్చేనెల 6లోపు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని స్థానిక తహసిల్దార్ మంజుల మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాల బిఎల్ఓల వద్ద గాని, స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో గాని, ఆన్లైన్ సెంటర్లలో గాని ఫామ్ 18 తో దరఖాస్తు చేసి డిగ్రీ మెమో, ఆధార్ జిరాక్స్ పైన గెజిటెడ్ ఆఫీసర్ తో సంతకం చేయించి తాసిల్దార్ కార్యాలయంలో ఇవ్వాలన్నారు.

సదరం క్యాంపును వినియోగించుకోవాలి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వంద పడకల ప్రభుత్వాసుపత్రిలో నిర్వహించే సదరన్ క్యాంపును దివ్యాంగులు సద్వినియోగం చేసు కోవాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. మంగళవారం ఆయన విలేక రులతో మాట్లాడుతూనేడు జిల్లా కేంద్రంలోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో సదరం క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ క్యాంపులో (ఈఎన్ టి) చెవిటి, మూగా సమస్యలు ఉన్నవారితో పాటు (ఆర్థోపెడిక్)ఎముకలకు సంబంధించి సమస్యలు ఉన్న దివ్యాంగులకు వైద్య పరీక్షలు నిర్వహించి సదరం సర్టిఫికెట్ ను అందజేస్తారని తెలిపారు. మీసేవ కేంద్రాలలో స్లాట్ బుక్ చేసుకున్న దివ్యాంగులు సదరం క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్లాట్ రిజెక్ట్ అయిన వారికి అర్హత లేదన్నారు.

7

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

హనుమకొండ

బుధవారం | జనవరి 24, 2024 | www.navatelangana.com

టీఎన్జీవోస్ ఎంజీఎం యూనిట్ నూతన కార్యవర్గం



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి బ్రాంచ్ టీఎన్జీవోస్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకొన్నారు. టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గజ్జల రామ్ కిషన్ ఆధ్వర్యంలో జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం ఎన్నికల అధికారిగా నిర్వహించిన ఈ కార్యవర్గ సమావేశంలో టీఎన్జీవోస్ ఎంజీఎం యూనిట్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ప్రకటించారు.టీఎన్జీవోస్ ఎంజీఎం యూనిట్ అధ్యక్షులుగా బొమ్మగాని రవికుమార్, కార్యదర్శిగా కే.రవీందర్, కోశాధికారిగా నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా ఉపేందర్, సుధామణి, యాదగిరి, అశోక్ భాస్కర్, ఇజాజ్బేగం, సంయుక్త కార్యదర్శులుగా రాజయ్య, స్వరూప, లింగమూర్తి, రవీంద్రనాథ్, శ్రీనివాస్, కార్యనిర్వాహక కార్యదర్శిగా గోపి, కిషన్ నాయక్, అర్చన, సలీం, ప్రచార కార్యదర్శులుగా సుదర్శన్, ఉషారాణి, వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులుగా భరత్ ,భూషణ్, బిక్షపతి, పూర్ణచందర్ రెడ్డి, శ్రీనివాస్, రాంప్రసాద్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నేతాజీ పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తాం







నవతెలంగాణ-హన్మకొండ

నేతాజీ పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తామని, గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ హన్మకొండ జిల్లా కార్యాలయంలో నేతాజీ జయంతి వేడుకలను నిర్వహించారు. సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, పశ్చిమ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, సూరసి కష్ణ, మహేష్, పోలపల్లి రామ్ మూర్తి, చాగంటి రమేష్, మాడిశెట్టి వరుణ్, నెల్లుట్ల సారంగం తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి వేడుకలను మంగళవారం ఏఐఎస్బీ ఆధ్వర్యంలో గిర్మాజిపేట ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏఐఎస్బీ జిల్లా నాయకులు ఫర్కాన్, అఖిల్లు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించి బ్రిటిష్ పాలకులను తరిమి కొట్టిన మహానాయకుడు చంద్రబోస్ అన్నారు. కార్యక్రమంలో నాయకులు యాసిన్, రక్షిత్, నవీన్, సోహెల్, అవినాష్ పాల్గొన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకల సందర్భంగా మంగళవారం కరీమాబాద్‌లో కత్తెరపల్లి దామోదర్ చంద్రబోస్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎలగందుల సదానందం, సాయికిరణ్, కుసుమ ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : సుభాష్ చంద్రబోస్ 127వ జ యంతిని పురస్కరించుకుని న్యూ లయోలా హైస్కూల్ కరస్పాండెంట్ తాడిశెట్టి క్రాంతి కుమార్, సామాజిక కార్యకర్త తాడిశెట్టి రాజేశ్వర్‌రావు హనంకొండ చౌరస్తాలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూల దండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ తాడిశెట్టి కార్తీక్, తాడిశెట్టి వైష్ణవి , బుచ్చిబాబు, చంద్రశేఖర్, కష్ణరాకేష్, సాయితేజ, రవి, సౌజన్య, నాగలక్ష్మి, ప్రసన్న, శిరీష, మాధవి, అమ్రిన్, గౌసియా, స్వప్న, స్వప్న రాణి , టీవైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు తిరుపతి తదితరులు పాల్గొనడం జరిగింది.

ఆత్మకూరు : మండల కేంద్రంలో మంగళవారం అంబేద్కర్ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను బోస్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెరుమాండ్ల శ్రీనివాస్, మిరియాల కుమారస్వామి, తిరుమలగిరి, కొమ్ము ఆనందం, డాక్టర్‌బి.సునీల్‌కుమార్, శనిగరపు చరణ్, తంగేళ్లపల్లి మహేందర్, వీర్ల పైడిరాజు, రాజేందర్ పాల్గొన్నారు.

హసన్‌పర్తి : గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రంలో నేతాజి సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి ని నేతాజి శిశుమందిర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్, నేతాజీ కరస్పాండెంట్ వలుస జ్ఞానేశ్వర్‌రావు, నేతాజి విగ్రహ దాత గౌరిశెట్టి నరసింహరాములు, వారెపెల్లి రాంచంద్రా రెడ్డి, తాళ్లపెల్లి కుమారస్వామి, మేకలహరిశంకర్, దాసరి రాజు, తాళ్ల శ్యాంసుందర్, కుంబార్కర్ సాయికిరణ్, కందుకూరి శ్రీకాంత్, గంట నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మట్టెవాడ : నేతాజీ సుభాష్ చంద్రబోస్127వ జయంతిని వరంగల్ జిల్లా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ రెడ్డి అధ్యక్షతన జిల్లాలోని ధ్రువ కాలేజీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్.మూర్తి హాజరై సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు విద్యారంగాన్ని కాపాడుకోవడానికి కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అయోధ్య గుడి పేరుతో వేలకోట్ల రూపాయలు ఖర్చు పెట్టే పాలకులకు ప్రభుత్వ విద్యారంగానికి నిధులు ఇవ్వడం చేతకావడం లేదని దుయ్యబట్టారు. మోడీ ప్రభుత్వం తీసుకు వస్తున్న నూతన జాతీయ విద్యా విధానం విద్యారంగాన్ని పూర్తిగా కాషాయం చేస్తుందని అన్నారు. అందుకే నేతాజీ స్ఫూర్తితో ఈ దేశాన్ని ఈ రాజ్యాంగాన్ని ఈ విద్యారంగాన్ని పరిరక్షణ కోసం ఎస్ఎఫ్ఐ చేసే పోరాటంలో విద్యార్థులు కదిలి రావాలని ఈసందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఎస్ఎఫ్ఐ నాయకులు రేవంత్, రోహిత్, అజార్, జ్యోతి ,అన్వర్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకుల ఘనంగా నిర్వహిచారు. ఉర్సు సి ఆర్ సి భవన్ లో నేతాజీ విగ్రహానికి కార్పొరేటర్ మరుపల్ల రవి పూలదండ వేసి నివాలులర్పించారు.ఈ కార్యక్రమంలో నర్మెట కుమారస్వామి, వనం కుమార్, మరుపల్ల గౌతమ్, అశోక్, వంగరి సురేష్, కొలుపుల చంద్రకళ ,వహీదా అస్మా సమీనా, చీర రమేష్ ,సతీష్, ఆర్పిలు హిమబిందు, సంధ్య రాధిక, కవిత, స్రవంతి ,శ్రీలత, శ్రీ వెంకటేశ్వర ఉన్నత పాఠశాల విద్యార్థి విద్యార్థులు ఉన్నారు.







గణతంత్ర దినోత్సవానికి పక్కడ్బందీ ఏర్పాట్లు చేయాలి

నవతెలంగాణ-వరంగల్

గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చుటకు పక్కడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆర్డీఓ వాసు చంద్ర ఆదేశించారు.మంగళవారం ఆయన జి డబ్ల్యు ఎం సి అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్‌తో కలిసి ఈనెల 26వ తేదీన కుష్మహల్లో నిర్వహించే గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పరి శీలించి సమర్ధవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు.పారిశుద్ధ్యం, మంచినీటి సర ఫరా ఏర్పాట్లు చేయాలని, నిరంతర విద్యుత్, అగ్నిమాపక యంత్రాలు అందుబాటులో ఉంచాలని, పోలీసు బందోబస్తు చేయాలని సంబంధిత అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగేశ్వరరావు ఏసీపీ బోనాల కిషన్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆబిదలి తదితరులు పాల్గొన్నారు.

గొల్లకిష్టంపల్లి కాంగ్రెస్ పార్టీ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-వేలేరు

మండలంలోని గొల్లకిష్టంపల్లి- బంగ్లాపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి సంపత్ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా శీలం కుమార్, ఉపాధ్యక్షులుగా కన్నెబోయిన సంపత్, ప్రధాన కార్యదర్శిగా జుర్రు అనిల్ కుమార్, కోశాధికారిగా బత్తుల రాజయ్య, బీసీసెల్ అధ్యక్షులుగా ఆవుల శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షునిగా ఆకునూరి రాజయ్య, యూత్ కమిటీ అధ్యక్షులుగా నీలం శ్రీనివాస్, భూత్ అధ్యక్షులుగా శ్రీపతి రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్ నాయక్, కారం శ్రీనివాస్ రెడ్డి, సూత్ర కొమురయ్య, దండ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దంపతులకు గిడుగు రామ్మూర్తి పురస్కారం

హసన్‌పర్తి : జనవరి 22వ తేదీన హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఆచార్య గిడుగు రామమూర్తి పంతులు వర్ధంతి సందర్భంగా గిడుగు రామమూర్తి పంతులు ట్రస్ట్ ఆధ్వర్యంలో సంకేపల్లి శ్రీనివాసరెడ్డి రాసిన 'శంఖారావం' కవిత సంపుటికి, సంకెపల్లి కీర్తన రెడ్డి వ్రాసిన 'జీవనవీణ' కవితా సంపుటికి అవార్డ్ లభించింది. ఈ సందర్భంగా శ్రీనివాస రెడ్డి, కీర్తనరెడ్డికి హైకోర్టు జస్టిస్, హెచ్ఆర్‌సీ రిటైర్డ్ చైర్మన్ జి.చంద్రయ్య, కళారత్న డాక్టర్ బిక్కీ కృష్ణ, గిడుగు రామమూర్తి పంతులు ట్రస్ట్ అధ్యక్షురాలు గిడుగు కాంతిరేఖ చేతుల మీదుగా గిడుగు రామ్మూర్తి పురస్కారాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు.



పాలకుర్తి నియోజకవర్గం...

మరింత అభివృద్ధి చేస్తా

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-కొడకండ్ల

పాలకుర్తి నియోజకవర్గం ఐదు సంవత్సరాల కాలంలో ప్రభుత్వ సహకారంతో మా అత్త మామ సొంత ఖర్చులతో పాలకుర్తి నియోజకవర్గం మరింత ముందుకు తీసుకెళ్తానని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జ్యోతి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆమె మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలోని ఇంకా అభివృద్ధి జరగాల్సిన పనులపై అధికారులతో నాయకుల కార్యకర్తల తో పాటు వివిధ పార్టీల సహకారంతో సమీక్ష సమావేశం నిర్వహించి పాలకుర్తి నియోజకవర్గం మరింత ముందుకు తీసుకెళ్తానన్నారు. తన గెలుపుకు సహకరించిన పాలకుర్తి నియోజకవర్గ ప్రజలందరికీ ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీలకతీతంగా అధికారులు సహకరించాలని కోరారు. ఈజీఎస్ డైరెక్టర్ యాకయ్య ఎంపీడీవో ఎమ్మార్వో స్పెషల్ ఆఫీసర్ వివిధ శాఖలకు చెందిన అధికారులు వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు స్వాగతం పలికిన అధికారులు

పాలకుర్తి నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే రెడ్డి మొట్టమొదటిసారిగా మండల పరిషత్ కార్యాలయానికి హాజరు కావడంతో అధికారులు ఆమె ఘన స్వాగతం పలికి పుష్పగుచ్చంతో శాలువాతో సన్మానించారు.

జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

- బీఎల్‌వోలను ఆదేశించిన అదనపు కలెక్టర్ డేవిడ్

నవతెలంగాణ-మహబూబాబాద్

జాతీయ ఓటర్ల దినోత్సవం జిల్లాలోని అన్ని పోలింగ్ స్టేషన్లో పరిధిలో ఘనంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ డేవిడ్ బిఎల్ఓలను ఆదేశించారు.మంగళవారం ఐడిఓసిలోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా అధికారులు ఎన్నికల విభాగం అధికారులతో జాతీయ ఓటర్ల దినోత్సవం పైసమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 25వ తేదీ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని బిఎల్‌వోలు పోలింగ్ కేంద్రం వద్ద జాతీయ ఓటర్ల దినోత్సవం తప్పనిసరిగా నిర్వహించాలన్నారు.అధికారులు ప్రజాప్రతినిధులు ఓటర్లు తప్పనిసరిగా పాల్గొని ఓటు హక్కు విశిష్టతను తెలియజేయాలన్నారు. ఓటు హక్కు ప్రాధాన్యత పై విస్తృత ప్రచారం చేస్తూ యువతను పాల్గొనేలా చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల స్వీప్ నోడల్ అధికారి సన్యాసయ్య, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, ఎన్నికల విభాగం అధికారులు పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్‌గా అవకాశం కల్పించాలి

- టీపీసీసీ రాష్ట్ర ఎస్సీ సెల్ జాయింట్ కన్వీనర్ తూళ్ళ ప్రణయ్

నవతెలంగాణ-నెల్లికుదురు



హైదరాబాద్ గాంధీ భవన్‌లో శాసనమండలి సభ్యులు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్‌ని బల్మూర్ వెంకట్‌లను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి నాకు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా అవకాశం కల్పించి నా అభ్యర్థిత్వాన్ని పరిశీలించవలసిందని టీపీసీసీ రాష్ట్ర ఎస్సీ సెల్ జాయింట్ కన్వీనర్ తోళ్ళ ప్రణయ్ విన్నవించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ఎస్సీ సెల్ జాయింట్ కన్వీనర్ ప్రణయ్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు శ్రమించామన్నారు. పార్టీ పిలుపు నిచ్చిన ప్రతీ కార్యక్రమాన్ని స్వీకరించి ఎన్ని ఇబ్బందులు అవరోధాలు ఆటంకాలు ఎదురైన నిలబడ్డానని అప్పటి అధికారపక్షం ఎన్ని ఇబ్బందులు గురిచేసిన పార్టీ పిలుపు నిచ్చిన ప్రతీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడమే లక్ష్యంగా పనిచేశానని తెలిపారు. కొన్ని ఏళ్ల నుండి పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి ఎన్ని ఆటంకాలు ఎదుర్కొని నిలబడ్డామని తెలిపారు. కష్ట కాలంలో కూడా పార్టీని పట్టుకొని కార్యకర్తలు కాపాడుకున్నామన్నారు. అటువంటి తనకు కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పిస్తుందని నమ్మకం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే శాసనమండలి సభ్యులు స్పందించి తప్పకుండా నా అభిప్రాయాన్ని పరిగణంలోకి తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
బుధవారం | జనవరి 24, 2024 | www.navatelangana.com



గణితం టాలెంట్ టెస్ట్‌లో ఆలేరు పాఠశాల విద్యార్థుల ప్రతిభ

- జెడ్‌పిహెచ్‌ఎస్ ఆలేరు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాందాస్

నవతెలంగాణ-నెల్లికుదురు

గణితం జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌లో జెడ్‌పిహెచ్ఎస్ ఆలేరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాందాస్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ జిల్లా గణిత ఫోరం మహబూబాబాద్ వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి గణితం టాలెంట్ టెస్ట్‌ను తొర్రూర్‌లోని ఆర్యభట్ట కాన్సెప్ట్ స్కూల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ పోటీలో ఆలేరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కే.అనుష తెలుగు మీడియాలో తృతీయ స్థానం, ఉదయ్ కుమార్ ఇంగ్లీష్ మీడియం నందు తృతీయ స్థానం సాధించారన్నారు. జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ నందు విజయం సాధించిన విద్యార్థులను ఆ పాఠశాల బృందం ఈ సందర్భంగా అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానం సంపాదించాలన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర స్థాయిలో కూడా పాల్గొని ప్రతిభ కనబరిచే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బిక్షపతి, జబ్బర్, జయ ప్రకాష్, నరసయ్య, స్రవంతి, అనితా దేవి, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 25న జాబ్ మేళా : ఉపాధి అధికారి రామకృష్ణ

నవతెలంగాణ-మహబూబాబాద్

బజాజ్ అలియాంజ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలి నందు సేల్స్ మేనేజర్, ఏజెన్సీ సేల్స్ మేనేజర్, ఇన్సూరెన్స్ అడ్వైజర్ ఖాళీలు గల పోస్టులలో మహబూబాబాద్ జిల్లాలో అర్హత కలిగిన నిరుద్యోగ స్త్రీ/పురుష అభ్యర్థులకు ఉద్యోగ అవకాశం కల్పించుటకు 25న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఆర్‌డిఎన్‌వి రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఎస్ఎస్‌సి నుండి డిగ్రీ వరకు చదివి 25 నుండి 45 సంవత్సరాల లోపు వారికి వారి అర్హతను బట్టి పై పోస్టులకు ఎంపిక నిర్వహిస్తున్నట్లు ఎంపిక అయిన వారికి 15 వేల నుండి 20 వేల వేతనం ఉంటుందని తెలిపారు. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ నెల 25 న కలెక్టరేట్‌లోని రూం.నెం.25, రెండవ అంతస్తులో గల జిల్లా ఎంప్లాయ్మెంట్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జరుగు జాబ్ మేళాకు అన్ని విద్యార్హతల సర్టిఫికెట్‌లతో లేదా రెజ్యూమ్‌తో హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు జి.రాజ్ కుమార్ 9440551642 నెంబర్‌లో సంప్రదించగలరని తెలిపారు.

నాలెడ్జి అసెస్మెంట్ టెస్టులో శ్రీ చైతన్య విద్యార్థుల విజయ దుందుభి

నవతెలంగాణ-మహబూబాబాద్

శ్రీ చైతన్య విద్యార్థిని విద్యార్థులు నవంబర్ మాసంలో ఆల్ ఇండియా లెవెల్‌లో జరిగిన నాలెడ్జి అసెస్మెంట్ టెస్టులో 2023-24 సంవత్సరానికిగాను పాఠశాల సి బ్యాచ్ విద్యార్థులు 54 మంది సెలెక్ట్ అయ్యారని పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ దాసరి మధు తెలిపారు. ఆల్ ఇండియా లెవెల్‌లో ప్రతీ సంవత్సరంలో మాదిరిగా మ్యాథ్స్, ఫిజిక్స్ కెమిస్ట్రీ సబ్జెక్టులలో18 మంది, మ్యాథమెటిక్స్ విభాగంలో 22 మంది, ఫిజిక్స్ విభాగంలో 14 మంది మొత్తంగా 54 మంది విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. శ్రీ చైతన్య యాజమాన్యం పిల్లల భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకొని రాబోయే కాలంలో జరగబోయే కాంపిటీటివ్ ఎగ్జామ్స్‌లో ఉత్తమ ప్రతిభా ప్రదర్శించుటకు గాను కావలసిన సిలబసును, కార్యాచరణను అనుసరించడం ద్వారా ఇలాంటి ఉత్తమ ఫలితాలను సాధించడంలో ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ ఫలితాలే నిదర్శనమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీ మల్లంపాటి శ్రీధర్, డైరెక్ట్ శ్రీవిద్య, చేతన్, కోఆర్డినేటర్ కృష్ణారావు, డీన్ లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



బిజినెస్

అమెరికాలో ఉద్యోగాల తెగ్గోత..

- ఐటీ వర్గాల్లో తీవ్ర ఆందోళన
- గతేడాది తొలగింపుల్లో 98 శాతం పెరుగదల
- 2024లోనూ ఉద్వాసనలే..!
- బోనస్‌లకు ఎగనామం



వాషింగ్టన్ : పెట్టుబడిదారి అగ్రదేశం అమెరికాలో ఉద్యోగులకు కనీస భద్రత లేకుండా పోతోంది. గడిచిన రెండేళ్లలో లక్షలాది ఉద్యోగులు రోడ్డున పడగా.. ఈ ఏడాది మరిన్ని ఉద్వాసనాలు కొనసాగనున్నాయని తాజా ఓ రిపోర్ట్ పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. 'ఛాలెంజర్ గ్రే అండ్ క్రిస్మస్' నివేదిక ప్రకారం.. అమెరికా కంపెనీలు గతేడాది దాదాపు 7,21,677 మంది ఉద్యోగులపై వేటు వేశాయి. 2022లో నమోదయిన 3,63,832 తొలగింపులతో పోలిస్తే ఇది 98 శాతం అధికమని ఛాలెంజర్ గ్రే అండ్ క్రిస్మస్ వెల్లడించింది. ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా, అమెజాన్ సహా టెక్ రంగంలోని కంపెనీలే దాదాపు 1,68,032 మందిని ఇంటికి పంపించాయని తెలిపింది. ఈ సంఖ్య ఏడాదికేడాదితో పోల్చితే 73 శాతం ఎక్కువ. మరోవైపు 2023లో 34 శాతం యాజమాన్యాలు తమ ఉద్యోగులకు బోనస్‌లను ఎగ్గొట్టాయి. 'ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల పెంపు, ద్రవ్యోల్బణం వంటి అంశాలు ఉద్యోగ మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఫలితంగా చిన్న చిన్న స్టార్టప్స్ నుంచి పెద్ద టెక్ కంపెనీల వరకూ ఉద్యోగుల్ని తొలగిస్తున్నాయి. దీంతో 2024 ఉద్యోగ మార్కెట్ మరింత దారుణంగా తయారయ్యే అవకాశం ఉంది.' అని ఛాలెంజర్ గ్రే అండ్ క్రిస్మస్' పేర్కొంది. 'కార్మికుల వ్యయం ఎక్కువ. కాబట్టే ఈ ఏడాది సైతం సంస్థలు పొదుపు చర్యలకు దిగనున్నాయి. 2024 జనవరి నుంచి మార్చితో ముగియనున్న త్రైమాసికంలో భారీగా నియామకాలు తగ్గించి.. మరోవైపు ఉన్న సిబ్బందికి ఎసరు పెట్టే యోచనలో ఉన్నాయి. కోవిడ్-19 వంటి సమయాల్లో ఓ వెలుగు వెలిగిన ఐటి రంగం ప్రస్తుతం కృత్రిమ మేధ టెక్నాలజీతో నేల చూపులు చూస్తోంది. ఆర్థిక మాంద్యం, ప్రాజెక్టుల లేమి వంటి సమస్యల్ని ఎదుర్కొంటున్న ఆయా టెక్ కంపెనీలు తమ వ్యయాలను తగ్గించుకునే యోచనలో పడ్డాయి. ఈ నేపథ్యంలోనే ఉద్యోగులను ఇంటికి పంపిస్తున్నాయి.' అని' ఛాలెంజర్ గ్రే అండ్ క్రిస్మస్ సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆండీ ఛాలెంజర్ అన్నారు.

మహీంద్రా నుంచి సుప్రో ప్రాఫిట్ ట్రక్ ఎక్సల్

న్యూఢిల్లీ : ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ మహీంద్రా అండ్ మహీంద్రా కొత్తగా సుప్రో ప్రాఫిట్ ట్రక్ ఎక్సల్‌ను విడుదల చేసింది. దీని ప్రారంభ ధరను రూ.6.61 లక్షలుగా నిర్ణయించింది. దీన్ని 900 కిలోలు, 750 కిలోల పెలోడ్ సామర్థ్యంతో ఆవిష్కరించింది. ఇది డీజిల్, సీఎన్‌జీ డ్యుయో వేరియంట్‌లో లభ్యమవుతందని తెలిపింది. కొత్త మహీంద్రా సుప్రో ప్రాఫిట్ ట్రక్ ఎక్సెల్ బహుళ ఇంజిన్, ఇంధన ఎంపికలు, ఆధునిక శైలి, అధునాతన భద్రత, సాంకేతికత ఫీచర్లతో డిజైన్ చేశామని ఎంఅండ్ ఎం ఆటోమోటివ్ డివిజన్ సీఈఓ నళినీ కాంత్ గొల్లగుంట తెలిపారు. సుప్రో ఎక్సల్ డీజిల్ లీటర్‌కు 23.6 కిలోమీటర్ల మైలేజీ ఇస్తుందన్నారు.

స్నేహతో కలిసి 'నేను కంప్లాన్ బాయ్-గర్ల్స ప్రచారం ప్రారంభం

నవతెలంగాణ-హైదరాబాద్

జైడస్ వెల్నెస్ లిమిటెడ్ నుండి ప్రముఖ ఆరోగ్య ఆహార పానీయమైన కాంప్లాన్, అత్యంత ప్రశంసలు పొందిన దక్షిణ భారత నటి స్నేహను కలిగి ఉన్న కొత్త "ఐయామ్ కంప్లాన్ బాయ్-గర్ల్" ప్రచారాన్ని ప్రకటించింది. కొత్త కమ్యూనికేషన్‌లో స్నేహ ఎదుగుతున్న పిల్లల కోసం ప్రోటీన్ యొక్క విమర్శనాత్మకతను హైలైట్ చేస్తుంది మరియు ఇతర ప్రముఖ పిల్లల ఆరోగ్య ఆహార పానీయాల కంటే 63% ఎక్కువ ప్రొటీన్‌లను కలిగి ఉన్న కాంప్లాన్‌ను ఉత్తమ పరిష్కారంగా సిఫార్సు చేస్తోంది. స్నేహ దక్షిణాది ప్రాంతాల్లో బ్రాండ్ యొక్క కొత్త కథనాన్ని హెల్మ్ చేస్తుంది. కొత్త కమ్యూనికేషన్‌లో, స్నేహ పాఠశాల వార్షిక రోజు ఫంక్షన్‌లో తల్లులు మరియు వారి పిల్లలతో మాట్లాడుతున్నట్లు చూపబడింది. వారి పిల్లల పెరుగుతున్న సంవత్సరాలలో డాక్టర్ క్లిష్టమైన ప్రోటీన్‌ను నొక్కిచెప్పారని, పిల్లల రోజువారీ ప్రోటీన్ అవసరాలను తీర్చడానికి రోజువారీ ఆహారం ఎల్లప్పుడూ సరిపోదని వారు ప్రేక్షకులతో పంచుకున్నారు. వారు కాంప్లాన్‌ను సిఫార్సు చేస్తారు ఎందుకంటే ఇది శాస్త్రీయంగా అభివృద్ధి చేయబడిన కూర్పులో 34 ముఖ్యమైన పోషకాలతో పాటు ప్రముఖ పిల్లల ఆరోగ్య ఆహార పానీయం కంటే 63% ఎక్కువ ప్రోటీన్ ఉంది. అందువల్ల కాంప్లాన్ 2ఎక్స్ వేగవంతమైన వృద్ధిని అందిస్తుంది మరియు మెమరీ ఏకాగ్రతకు మద్దతు ఇస్తుంది. బ్రాండ్ యొక్క అత్యంత గుర్తుచేసుకున్న ఐకానిక్ ట్యాగ్‌లైన్ "ఐయామ్ కంప్లాన్ బాయ్-గర్ల్"తో ప్రకటన ముగుస్తుంది.

2024లో థిని కిచెన్‌దే ఆధిపత్యం

నవతెలంగాణ-హైదరాబాద్

2024లోకి అడుగుపెడుతున్నప్పుడు, భారతదేశం అంతటా వంటశాలలు మరియు గృహాలు నూతనత్వం, కార్యాచరణ మరియు సౌందర్యాలను అప్రయత్నంగా మిళితం చేస్తూ, పరివర్తన దశకు చేరువలో ఉన్నాయి. ఈ



ఖాళీలు వ్యక్తిగత అభిరుచులు మరియు సాంస్కృతిక ప్రభావాలను ప్రతిబింబించే శక్తివంతమైన కేంద్రాలుగా రూపాంతరం చెందుతాయి, రాబోయే సంవత్సరంలో వంటల దృశ్యాన్ని మరియు గృహ డైనమిక్లను మార్చే ధోరణుల యొక్క విపరీతమైన పెరుగుదలకు దారితీస్తుంది. థిన్కిచెన్ సిఈఓ ఆనంద్ - 2024లో ఆధిపత్యం చెలాయించే టాప్ 6 కిచెన్ ట్రెండ్లను కనుగొన్నారు.

ఐఐఎస్సీతో విప్రో జీఈ హెల్త్‌కేర్‌తో అవగాహన ఒప్పందం

నవతెలంగాణ-హైదరాబాద్

ప్రముఖ గ్లోబల్ మెడికల్ టెక్నాలజీ, డయాగ్నోస్టిక్స్, డిజిటల్ సొల్యూషన్స్ ఇన్నోవేటర్ విప్రో జీఈ హెల్త్‌కేర్ భారతదేశంలో హెల్త్‌కేర్ ఇన్నోవేషన్, రీసెర్చ్, టెక్నాలజీ అభివృద్ధిని అభివృద్ధి చేయడానికి మార్గదర్శక కూటమి కోసం భారతదేశంలోని ప్రధాన పరిశోధనా సంస్థ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ (ఐఐఎస్సీ)తో అవగాహన ఒప్పందాన్ని (ఎంఓయు) కుదుర్చుకుంది. పరిష్కారాలను సహ-అభివృద్ధి చేయడం, సాంకేతికతలను ధృవీకరించడం, వాటిని మార్కెట్లోకి తీసుకురావడానికి స్థానికంగా తయారు చేయడం వంటి పూర్తి లైఫ్‌సైకిల్‌ను పరిష్కరించడం ద్వారా సంరక్షణ అంతరాన్ని పరిష్కరించడంలో సమగ్ర విధానాన్ని తీసుకోవడం ఈ సహకారం లక్ష్యంగా పెట్టుకుంది. బాగ్చి-పార్థసారథి హాస్పిటల్ అండ్ ఐఐఎస్సీ మెడికల్ స్కూల్ ప్రారంభం కానుండటంతో, ఈ వ్యూహాత్మక సహకారం సాంకేతిక పరిజ్ఞానాన్ని బెంచ్ నుండి పడకకు అనువదించడానికి వీలు కల్పిస్తుంది.

డిస్నీ+ హాట్ స్టార్లో మార్వెల్ స్టూడియో వారి ఎకో

నవతెలంగాణ-హైదరాబాద్

డిస్నీ+ హాట్ స్టార్ మార్వెల్ స్టూడియో సమర్పిస్తున్న ఉత్కంఠ రేకెత్తించే ఒరిజినల్ లైవ్-యాక్షన్ సిరీస్ ఎకో వీక్షించేందుకు ఉండండి. మార్వెల్ స్టూడియో 2021 హిట్, హాక్ ఐలో ఆమె నాటకీయ పరిచయం అనంతరం ఓక్లహోమాలోని చోక్టావ్ నేషన్లోని తన మూలస్థానానికి మాయా లోపెజ్ తప్పించుకున్నట్లు ఈ సిరీస్లో తెలుస్తుంది. ఇది ఆమె కుటుంబం, వారసత్వాన్ని కూడా అన్వేషిస్తుంది. విల్సన్ ఫిస్క్ నేర సామ్రాజ్యంలో ప్రమాదకరమైన ప్రపంచాన్ని ఎదుర్కొన్నప్పుడు ఆమె శక్తి మరియు ప్రతీకారానికి సంబంధించిన కఠినమైన, స్వీయ-నియంత్రణ కథను సృష్టిస్తుంది. సిడ్నీ ఫ్రీలాండ్, కాట్రియోనా మెకెంజీ దర్శకత్వం వహించిన ఈ సిరిస్ లో అలక్వా కాక్స్, విన్సెంట్ డిఒనోఫ్రియో వరుసగా మాయాలోపెజ్ మరియు కింగ్ పిన్ వారి పాత్రలను తిరిగి పోషిస్తున్నారు. మొట్టమొదటిసారిగా, మార్వెల్ స్టూడియోస్ ఎకో అన్ని ఎపిసోడ్లు హిందీ, ఇంగ్లీష్, తమిళం మరియు తెలుగులో డిస్నీ+ హాట్ స్టార్లో అవుతున్నాయి.

నేతాజీ స్ఫూర్తితో మతతత్వ రాజకీయాలపై పోరాటం

లౌకిక భారతాన్ని నిర్మించాలి

- కేవీపీఎస్, డీవైఎఫ్ఐ నేతలు
- హైదరాబాద్‌లో సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సుభాష్ చంద్రబోస్ (నేతాజీ) స్ఫూర్తితో మతతత్వ రాజకీయాలపై పోరాటాలను ఉధృతం చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్‌బాబు, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ పిలుపు నిచ్చారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోతూ దేశభక్తియుత భావాలతో లౌకిక భారతదేశ నిర్మాణం కోసం కృషి చేయాలని చెప్పారు. మతతత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా పౌరులంతా పోరాడాల్సిన అవసరముందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతతత్వ మనస్తత్వం పోయినప్పుడే మతతత్వం పోతుందని చెప్పారు. మతతత్వాన్ని మట్టుపెట్టే పని భారతీయులందరిదని అన్నారు. దీనికోసం అందరూ మతతత్వ దృక్పథంతో కాకుండా నిజమైన జాతీయవాద మనస్తత్వాన్ని అలవరచుకోవాలని కోరారు. దేశంలో మత రాజకీయాలను బీజేపీ నిస్సిగ్గుగా అమలు చేస్తున్నదని విమర్శించారు. మతాన్ని, రామున్ని రాజకీయంలోకి లాగుతూ పబ్బం గడుపుకుంటున్నదని చెప్పారు. అయోధ్యలో రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో బీజేపీ మార్కు రాజకీయం స్పష్టంగా కనిపించిందని ఎద్దేవా చేశారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో సుభాష్ చంద్రబోస్ గొప్ప పాత్ర పోషించారని అన్నారు. బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి చరిత్రలో గొప్ప వ్యక్తిగా నిలిచిపోయారని గుర్తు చేశారు. గొప్ప విద్యావంతుడుగా, దేశభక్తి భావాలు కలిగిన నాయకునిగా, ధైర్యం త్యాగనిరతి, సాహసం ఎంతో ఉత్తేజమిస్తాయని చెప్పారు. 'మీరు రక్తాన్ని ఇవ్వండి నేను మీకు స్వాతంత్ర్యాన్ని తెచ్చి పెడతాను'అంటూ నేతాజీ ఇచ్చిన నినాదం దేశ ప్రజలు, యువతకు ఆదర్శంగా నిలిచాయని వివరించారు. ఇండియన్ నేషనల్ ఆర్మీ (ఐఎన్ఏ)ని స్థాపించడంతోపాటు, ఆజాద్ హింద్ ఫౌజు అనే బలమైన సంస్థ ద్వారా స్వాతంత్ర్య పోరాటాన్ని నడిపారని చెప్పారు. స్వాతంత్ర పోరాటంలో గాంధీజీతో సైద్ధాంతికంగా విభేదించి సాయుధ పోరాట మార్గాన్ని ఎంచుకున్నాడని అన్నారు. మతతత్వం, మతోన్మాదం విషయంలో నిక్కచ్చిగా వ్యవహరించారని వివరించారు. అనేకమార్లు జైలు జీవితం, నిర్బంధాలకు గురయ్యారని అన్నారు. బ్రిటీష్ సామ్రాజ్యవాదంపై రాజీలేని పోరాటం చేశారన్నారు. జాతీయోద్యమంలో ఏమాత్రం పాల్గొనని వారు, బ్రిటీష్ సామ్రాజ్యవాదంతో రాజీపడ్డవారు హిందూత్వవాదులు నేడు సుభాష్ చంద్రబోస్ గురించి మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. హిందూత్వ సిద్ధాంతం, ఆరెస్సెస్ విధానాలపైన నేతాజీ తీవ్రమైన విమర్శలు చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎండీ జావిద్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి మమత, హైదరాబాద్ నగర కార్యదర్శి అధ్యక్షులు లెనిన్ గువేరా, కె అశోక్ రెడ్డి, నాయకులు స్టాలిన్, రమేశ్, కేవీపీఎస్ నాయకులు బాలపీరు, శ్రీలత, డీవైఎఫ్ఐ నాయకులు హస్మి, క్రాంతి, రఘు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

సర్కారు బడుల్లో స్వచ్ఛకార్మికులను నియమించండి

- విద్యావాలంటీర్లను తీసుకోవాలి
- ఉచిత విద్యుత్, ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలి
- సీఎం రేవంత్‌రెడ్డికి టీఎస్‌జీహెచ్ఎంఏ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో స్వచ్ఛకార్మికులను నియమించాలనీ, దీంతో 26,065 మందికి ఉపాధి అవకాశాలు కల్పించొచ్చని తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం (టీఎస్‌జీహెచ్ఎంఏ) సూచించింది. విద్యావాలంటీర్లను నియమిస్తే 18 వేల మందికి ఉద్యోగాలను కల్పించొచ్చని వివరించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డికి మంగళవారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి రాజభాను చంద్రప్రకాశ్, ప్రధాన కార్యదర్శి ఆర్ రాజుగంగారెడ్డి, కోశాధికారి బి తుకారాం వినతిపత్రం సమర్పించారు. మొదటి ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న ప్రభుత్వ దృఢ నిశ్చయాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. మూసేసిన పాఠశాలలను పునఃప్రారంభించాలన్న ప్రభుత్వ ఆలోచన అభినందనీయమని పేర్కొన్నారు. మూసేసిన పాఠశాలలన్నీ విద్యార్థులు లేకపోవడం లేదా ఆయా వాటిలో చేరకపోవడమే కారణమని వివరించారు. పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్లను (పీటీఐ) నియమించడం ద్వారా మరో ఐదు వేల మందికి ఉద్యోగాలొస్తాయని తెలిపారు. 1,817 స్కూల్ కాంప్లెక్స్‌లకు ఒక కంప్యూటర్ ఆపరేటర్ కం క్లర్క్ నియామకాలు చేపట్టాలనీ, సీఆర్పీలు లేని స్కూల్ కాంప్లెక్స్‌లలో వారిని నియమించాలని సూచించారు. గత ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన 148 మండలాల్లో ఎంఐఎస్, సీసీవో, మెస్సెంజర్, ఐఈఆర్పీలను నియమించాలని కోరారు. వంట, గుడ్డు ధరలను సవరించి మధ్యాహ్న భోజన నిర్వాహకుల బిల్లులను వెంటనే గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్, ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలనీ, కంప్యూటర్లు, అవసరమైన ఫర్నీచర్‌ను ఇవ్వాలనీ, బోధనేతర సిబ్బందిని నియమించాలని తెలిపారు. రాష్ట్రపతి ఉత్తర్వులు నూతన జిల్లా, జోన్లు, మల్టీ జోన్ల వర్గీకరణకు అనుగుణంగా నూతన సర్వీసు నిబంధనలను రూపొందించాలని పేర్కొన్నారు. నూతన పోస్టులు, క్యాడర్లను సృష్టించాలని సూచించారు.

మానవతావాది డాక్టర్ జ్యోతి కన్నుమూత

- పలువురు నేతల నివాళి





(ఫైల్)

విజయవాడ : ఐద్వా వ్యవస్థాపకురాలు నాగెళ్ల రాజేశ్వరమ్మ కుమార్తె, సీపీఐ(ఎం) అభిమాని డాక్టర్ సిరివరపు జ్యోతి (83) మంగళవారం తుదిశ్వాస విడిచారు. గత కొన్ని రోజులుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న ఆమె ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణాజిల్లా ఉయ్యూరు మండలం కాటూరులోని స్వగృహంలో మృతి చెందారు. ఆమెకు భర్త ప్రసాద్ ఉన్నారు. తల్లిదండ్రులు రాజేశ్వరమ్మ, జానకిరామయ్య ఆశయ సాధన కోసం తుదిశ్వాస వరకూ కృషి చేశారు. జ్యోతి భౌతికకాయాన్ని సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, మాజీ మంత్రి, రైతు సంఘాల సమన్వయ సమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, సిహెచ్.బాబూరావు, వి.ఉమామహేశ్వరరావు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి కె.రమాదేవి, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పి.మధు, రాష్ట్ర నాయకులు కాట్రగడ్డ స్వరూపరాణి తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

కన్నీటి వీడ్కోలు

జ్యోతి అంత్యక్రియలు సాయంత్రం ఆమె స్వగ్రామం కాటూరులో జరిగాయి. ముందుగా ఆమె స్వగృహం నుంచి శ్మశానవాటిక వరకు అంతిమయాత్ర సాగింది. మహిళా నేతలు డి.రమాదేవి, కాట్రగడ్డ స్వరూపరాణి, పిన్నమనేని విజయ, వీరమాచినేని జ్యోతి, చేబ్రోలు బసవమ్మ మల్లంపల్లి జయమ్మ, బి.కీర్తి, నిమ్మాది నాగమణి, ఎస్.ప్రశాంతి తదితరులు ఆమె పాడేమోశారు.

ఎస్‌సీఈఆర్టీలో డిప్యూటేషన్ల రద్దు

- విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం ఆదేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎస్‌సీఈఆర్టీ)లో డిప్యూటేషన్లను ప్రభుత్వం రద్దు చేసింది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. ఎస్‌సీఈఆర్టీలో ఫారిన్ సర్వీసులో ఉన్న వారు, రెండేండ్లకు పైగా డిప్యూటేషన్‌లో పనిచేస్తున్న వారు, ఓడీలో ఉన్న వారికి సంబంధించి వాటిని రద్దు చేస్తున్నట్టు తెలిపారు. డిప్యూటేషన్ లేదా ఓడీలో ఉన్న వారు రెండేండ్ల కంటే తక్కువుంటే వారు మినహాయించబడతారని స్పష్టం చేశారు. డిప్యూటేషన్‌ను రద్దు చేసిన ఉద్యోగులు వెంటనే వారి సొంత స్థానానికి వెళ్లాలని ఆదేశించారు. తదుపరి ఉద్యోగుల నియామకాల కోసం నోటిఫికేషన్‌ను జారీ చేస్తామని తెలిపారు. పారదర్శకంగా అర్హులైన వారిని నియమిస్తామని పేర్కొన్నారు. వారి డిప్యూటేషన్ కాలం మూడేండ్లకు మించకుండా నియమిస్తామని వివరించారు. శిక్షణ, కార్యక్రమాలు, మూల్యాంకనం, పరిశోధన వంటి అంశాలకు సంబంధించి వాటిని క్షేత్రస్థాయిలో అమలుకు ముందు ప్రభుత్వ అనుమతిని తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్‌సీఈఆర్టీ డైరెక్టర్‌ను ఆదేశించారు. కార్యక్రమాలు, ప్రాజెక్టులకు సంబంధించి నేరుగా పర్యవేక్షణ చేయొద్దని కోరారు. ఆ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ఉండే ఎంఈవో, డిప్యూటీఈవో, డీఈవోలు పర్యవేక్షిస్తారని స్పష్టం చేశారు. ఎస్‌సీఈఆర్టీ పరిశోధన, వనరులకు సంబంధించిన అంశాలనే చూసుకోవాలనీ, పర్యవేక్షణ దాని బాధ్యత కాదని వివరించారు. వచ్చేనెల ఒకటో తేదీలోగా నివేదికను సమర్పించాలని పాఠశాల విద్యాశాఖ కమిషనర్, ఎస్‌సీఈఆర్టీ డైరెక్టర్‌ను ఆయన ఆదేశించారు. అయితే ఎస్‌సీఈఆర్టీలో డిప్యూటేషన్‌పై రెండేండ్లకుపైగా పనిచేస్తున్న వారు సుమారు 50 మంది వరకు ఉండొచ్చని తెలుస్తున్నది.

ఏసీబీతో సింగరేణి ఒప్పందం

- మెడికల్ బోర్డు ప్రక్రియలో మోసగాళ్లకు చెక్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో



సింగరేణి మెడికల్ బోర్డులో అక్రమాలను నిరోధించేందుకు రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)తో ఒప్పందం చేసుకున్నామని సింగరేణి సీఎమ్‌డీ ఎన్ బలరాం తెలిపారు. కొందరు వ్యక్తులు మెడికల్ బోర్డు పేరుతో ఉద్యోగులను మోసం చేస్తున్నారనీ, వాటి ఆటలు కటిస్తామని హెచ్చరించారు. ఎవరూ అలాంటి మోసగాళ్ల బారిన పడొద్దని కోరారు. మంగళవారంనాడాయన ఏసీబీ డీజీపీ సీవీ ఆనంద్‌ను కలిశారు. ఈ సందర్భంగా సింగరేణి మెడికల్ బోర్డు పేరుతో కొందరు వ్యక్తులు ఉద్యోగులను మోసం చేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. తమ మెడికల్ బోర్డుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. అక్రమాలకు ఉద్యోగులే పాల్పడితే వారిని సర్వీస్ నుంచే తొలగిస్తామని హెచ్చ రించారు. సంస్థ విజిలెన్స్ విభాగం కూడా మెడికల్ బోర్డుపై నిఘా ఉంచుతుందన్నారు. సంస్థలోని కార్మికులను అన్‌ఫిట్ చేయిస్తామని ఎవరైనా డబ్బులు అడిగితే, వారి సమాచారాన్ని ఏసీబీ దృష్టికి తీసుకురావాలని కోరారు. పారదర్శకంగా సింగరేణి మెడికల్ బోర్డు ప్రక్రియ నిర్వహిస్తామన్నారు.

రాముడు అందరివాడు : వీహెచ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

శ్రీరాముడు అందరివాడనీ, అయితే బీజేపీ ఆ రామున్ని కేవలం రాజకీయాల కోసం వాడుకుంటున్నదని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు విమర్శించారు. మంగళవారం గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ, రాహుల్ గాంధీని రావణుడంటూ వ్యాఖ్యానించడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ మాటలు ముఖ్యమంత్రి స్థాయికి తగవని హితవు పలికారు. మణిపూర్‌లో వందల మంది మహిళలు చనిపోతే వెళ్లని మోడీ రాముడా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉన్న భద్రాద్రి ఆలయానికి ఎందుకు ఆహ్వానం ఇవ్వలేదని వీహెచ్ ప్రశ్నించారు.

జార్ఖండ్ సీఎంకు మళ్లీ సమన్లు

రాంచీ : మనీ లాండరింగ్ కేసులో జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సొరేన్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మరోసారి సమన్లు జారీ చేసింది. స్టేట్‌మెంటును రికార్డు చేసేందుకు వీలుగా ఈ నెల 27-31 తేదీల మధ్య హాజరు కావాలని సూచించింది. రాంచీలోని 7.16 ఎకరాల భూమిపై యాజమాన్యానికి సంబంధించి ఈ కేసు నమోదైంది. సైన్యానికి చెందిన భూమిని చట్టవిరుద్ధంగా విక్రయించారని ఈడీ ఆరోపించింది. ఈ కేసులో ఇప్పటికే 13 మందిని అరెస్ట్ చేశారు. సొరేన్‌ను ఈడీ అధికారులు శనివారం ఆయన నివాసంలో ఏడు గంటల పాటు ప్రశ్నించారు. అంతకుముందు ఈడీ ఏడుసార్లు సమన్లు జారీ చేసినప్పటికీ సొరేన్ స్పందించలేదు. ఎనిమిదో సారి సమన్లు జారీ చేసినప్పుడు మాత్రం విచారణకు హాజరయ్యేందుకు అంగీకరించారు. తన ప్రభుత్వాన్ని కూలదోసేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని సొరేన్ ఆరోపించారు. 'మీ మద్దతుతో, గిరిజనుల ఆశీర్వాదంతో ఓ ఆదివాసీ వ్యక్తి ముఖ్యమంత్రి అయ్యారు. బీజేపీ నాయకులు రాజకీయంగా నన్ను ఏమీ చేయలేరు. అందువల్ల తెరచాటున ఇలాంటివన్నీ చేస్తున్నారు. ఈ ప్రభుత్వాన్ని కూలదోసేందుకు ఎవరు ప్రయత్నించినా వారికి భంగపాటు తప్పదు' అని ఆయన విలేకరులతో అన్నారు.

వైద్యారోగ్యశాఖ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజావాణిలో సీఐటీయూ నేతల వినతిపత్రాల సమర్పణ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వైద్యారోగ్యశాఖలో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) కోరింది. ఈ మేరకు ఆ యూనియన్ గౌరవాధ్యక్షులు భూపాల్ నేతృత్వంలో నాయకులు మంగళవారం హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రాలు సమర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్టు ఎంపిహెచ్ఏ ఫిమేల్ (ఏఎన్ఎం) సర్వీసులను క్రమబద్ధీకరించాలనీ, గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేసి కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని కోరారు.అలాగే గతంలో పెరిగిన జీతభత్యాల బకాయిలను కూడా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్తు అటానమస్ హోదాను రద్దుచేసి ప్రభుత్వంలో కలపాలని, 010 హెడ్ కింద వేతనాలు, హెల్త్ కార్డులివ్వాలని పేర్కొన్నారు. కాలయాపన చేయకుండా మొత్తం నర్సింగ్ క్యాడర్‌కు వెంటనే పదోన్నతులు కల్పించాలనీ, 317 జీవో అమలు విషయంలో ఉద్యోగుల ప్రయోజనాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఎఫ్‌డీహెచ్ఎస్ సర్వీస్‌లో పని చేస్తున్న ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలనీ, వారి సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వాస్పత్రుల్లో పని చేస్తున్న పేషెంట్ కేర్, శానిటేషన్, స్వీపర్ , సెక్యూరిటీ సర్వీస్‌లలో ఉన్న కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం రూ.15,600 అమలు చేయాలని ప్రత్యేకంగా కోరారు. కాంట్రాక్టర్లు రూ.10 వేల నుంచి రూ.11 వేల వరకు మాత్రమే ఇచ్చి దోపిడీ చేస్తున్నారని వివరించారు. కార్మిక చట్టాల ప్రకారం పీఎఫ్, ఈఎస్ఐ ఇతర సౌకర్యాలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

నేషనల్ హెల్త్ మిషన్‌లో పనిచేస్తున్న 17 వేల మంది కాంట్రాక్టు సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, వేతనాలు పెంచాలని వినతిపత్రం అందజేశారు. ఇందులో గత పీఆర్సీలో అన్యాయం జరిగిన కమ్యూనిటీ ఆర్గనైజర్లు, మెడికల్ ఆఫీసర్ అసిస్టెంట్లు, నాలుగో తరగతి సిబ్బందికి వెంటనే పీఆర్సీ అమలు చేయాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనీ, పర్మినెంట్ ఉద్యోగుల కనీస బేసిక్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పర్మినెంట్ ఉద్యోగులైన ఎంపీహెచ్ఏ ఫిమేల్ ఏఎన్ఎంలకు గత 20 ఏండ్లుగా పదోన్నతులు కల్పించకుండా అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి తక్షణమే ప్రమోషన్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. 108లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయాలని, ఆరోగ్యశ్రీ సిబ్బందికి క్యాడర్ చేంజ్ చేసి పీఆర్సీ ప్రకారం సమాన పనికి సమాన వేతనం, జీతబత్యాలు ఇవ్వాలని పేర్కొన్నారు. వినతిపత్రాలు సమర్పించిన వారిలో రాష్ట్రవ్యాప్తంగా అనేక జిల్లాల నుంచి నర్సింగ్ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఇతర పారామెడికల్ సిబ్బంది హాజరయ్యారు. యూనియన్ హైదరాబాద్ అధ్యక్షులు కుమారస్వామి, రాష్ట్ర నాయకులు భూలక్ష్మి, మరియమ్మ సువర్ణ లత, సునీత తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు భద్రత కల్పించండి

అవినీతిపై విచారణ జరిపించండి

ప్రజావాణిలో ఆస్పత్రి స్వీపర్ ఫిర్యాదు

సుల్తాన్ బజార్ ప్రసూతి ఆస్పత్రిలో పని చేస్తున్న ఉద్యోగులకు భద్రత కల్పించడంతో పాటు ఆ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజ్యలక్ష్మి అవినీతిపై విచారణ జరిపించాలని ఆ ఆస్పత్రిలో పని చేస్తున్న స్వీపర్ ఎస్.ఏ.అన్వర్ పాషా డిమాండ్ చేశారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని సీఎం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. 1992 నుంచి స్వీపర్‌గా విధులు నిర్వహిస్తున్న తాను అందరి మన్ననలు అందుకున్నానని తెలిపారు. అయితే 2018లో సూపరింటెండెంట్‌గా రాజ్యలక్ష్మి బాధ్యతలు స్వీకరించాక తన ప్రాథమిక హక్కులైన జీతం, ఇంక్రిమెంట్, సరెండర్ లీవులు జీపీఎఫ్ వంటివి ఉద్దేశపూర్వకంగా ఆపేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈఎల్, సీఎల్‌లను తగ్గించి వేధించిందని ఫిర్యాదు చేశారు.

2018 జూలైలో ఆమె బాధ్యతలు తీసుకున్న తర్వాత ఆస్పత్రిలో అవినీతి తారాస్థాయికి చేరిందనీ, పారిశుధ్య, సెక్యూరిటీ సిబ్బంది ద్వారా పేద రోగుల నుంచి డబ్బుల వసూళ్లకు పాల్పడుతున్నదన్న ఆరోపణలతో విజిలెన్స్ విచారణ జరిపిందని గుర్తుచేశారు. ఆపరేషన్ థియేటర్ నుంచి రెగ్యులర్ ఉద్యోగులను పూర్తిగా తొలగించిన ఆమె వైద్యనిబంధనల మేరకు కనీసం ఫస్ట్ ఎయిడ్ ట్రైనింగ్ సర్టిఫికెట్ లేని పారిశుధ్య కార్మికులను అక్కడ పని చేయిస్తున్నదని తెలిపారు. పేద రోగుల నుంచి డబ్బులు వసూలు చేసేందుకు రెగ్యులర్ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుని ప్రయివేటు ఉద్యోగులను ఆమె ప్రోత్సహిస్తున్నదని ఆరోపించారు. మెమోలు, ఛార్జ్ మెమోలు రెగ్యులర్‌గా ఇస్తూ ఉద్యోగులకు కనీస గౌరవం లేకుండా చేస్తున్నదని తెలిపారు. ఇదే విషయంపై గతంలో వైద్యారోగ్యశాఖ మాజీ కార్యదర్శి రిజ్వీతో పాటు మాజీ డీఎంఈ డాక్టర్ కె.రమేశ్ రెడ్డికి ఫిర్యాదు చేసినప్పటికీ ప్రయోజనం లేకపోయిందని తెలిపారు.

పరిష్కరించకుంటే... కుటుంబమంతా ఆకలిచావులే

ఇప్పటికే తాను ఆర్థికంగా, మానసికంగా చితికిపోయాననీ, తనపై ఆరుగురు ఆధారపడి ఉన్నారనీ, ఈ సమస్యను పరిష్కరించకుంటే కుటుంబమంతా ఆకలిచావులకు గురవుతామని ఆందోళన వ్యక్తం చేశారు. హాజరు పట్టికలో నుంచి తన పేరును తొలగించారనీ, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ సూర్యప్రకాశ్, ఇన్‌వార్డ్ సెక్షన్ క్లర్క్ ఎ.ఎస్.కిరణ్ కుమార్ తన దరఖాస్తును తీసుకునేందుకు నిరాకరిస్తున్నారనీ, ఇది తనకు చాలా ఇబ్బందికరంగా మారిందని తెలిపారు.